ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 354, పేజీలు : 12 వెల : 6.50

కేరళ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి
రాహుల్ గాంధీతో కాశ్మీరీ పండిట్ల భేటీ 9లో

# సాగులో మనం బాగుబాగు!

## జాతీయ గుర్తింపు ప్రభుత్వ లక్ష్యం

## వ్యవసాయంలో విప్లవాత్మక సంస్కరణలు

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు : సిఎం జగన్



**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు, ఇ-క్రాపింగ్,బహుళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50 శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాలకోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటు వంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం ≫2

## రెండు ప్రతిష్టాత్మక ప్రపంచ సదస్సులకు

# త్వరలో విశాఖ వేదిక

### మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్

### అదే నెల 28 నుంచి 3 రోజులు జి-20

### భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్‌నాథ్



సోమవారం భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త :** ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతం చేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు అనకాపల్లి, విశాఖ జిల్లాలోని భారీ పరిశ్రమల ప్రతినిధులతో సోమవారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన కన్సల్టెంట్ కం ఇంట్రాక్షన్ మీటింగ్లో మంత్రి అమర్నాథ్ మాట్లాడారు మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు విశాఖలో నిర్వహించనున్నామని, అదేనెల 28, 29, 30వ తేదీల్లో భారతదేశం నాయకత్వం వహిస్తున్న జీ 20 సదస్సు విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిచబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి 45 దేశాలకు చెందిన సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని అని చెప్పారు. ఇటువంటి జి 20 సదస్సులు దేశంలోని 50 ప్రాంతాలలో నిర్వహించనున్నారని మౌలిక సదుపాయాల అంశంపై విశాఖ నగరంలో జి20 సదస్సు జరగబోతుందని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అతిధ్యమివ్వడం మనమంతా గర్వంగా భావించాలని ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 75 శాతం ఆదాయాన్ని సమకూర్చుతున్న దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావడం గమనార్హమని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

గతంలో విశాఖ నగరంలో అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు జరిగాయిని ఆయా సదస్సులను దృష్టిలో పెట్టుకుని నగరంలో తాత్కాలిక సుందరీ కారణ పనులు చేపట్టారని ఈసారి ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపాదికన పనులు జరగాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. పనుల నాణ్యత కూడా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. నగర సుందరీకరణకు సంబంధించి ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధాం చేశామని వీటిలో ఏ పనులనైనా పరిశ్రమల యాజమాన్యాలు తీసుకుని పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డును అభివృద్ధి చేయడం నగరంలో ఉన్న పర్యాటక కేంద్రాలను విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం వంటి పనులు శరవేగంగా చేపట్టాలని ఆయన సూచించారు. అరకు కాఫీ మ్యూజియం వంటి అనేక పర్యాటక ప్రదేశా ≫2

## సిఐడి అదనపు డిజిగా ఐపిఎస్ అధికారి సంజయ్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సిఐడి అదనపు డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్ ఉన్న సునీల్‌కుమార్ ప్రభుత్వం బదిలీ చేసింది. సునీల్ కుమార్ సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. సీఐడీ అదనపు డీజీగా నియమితులైన ఎన్.సంజయ్ ప్రస్తుతం విపత్తు నిర్వహణ డీజీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్గత బదిలీ భాగంగానే ఈ బదిలీ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.




# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

### కొలువులకు భారీగా కోత పెట్టిన బడా సంస్థలు

### అమెజాన్ నుంచి 18వేలు, గూగుల్ ఆల్ఫాబెట్ నుంచి 12 వేల మంది తొలగింపు

### అదే బాటలో మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, మెటా

**హైదరాబాద్, జనవరి 23:** ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలన్నీ కూడబలుక్కున్నట్లుగా తమ ఉద్యోగులకు షాకిస్తున్నాయి. ఇ కామర్స్ దిగ్గజం అమెజాన్ మొదలుకొని గూగుల్, మైక్రోసాఫ్ట్‌లాంటి టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగుల తొలగింపును ప్రకటిస్తున్నాయి. దాంతో, ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తమ సంస్థ నుంచి 18,000మందిని తొలగిస్తున్నట్లు అమెజాన్ ఇటీవలే ప్రకటించింది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ నుంచి 12,000 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటిం ≫2

## జిఒ-1 ప్రజా ప్రయోజనకరమే: సిజె

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** జిఒ-1 విషయంలో హైకోర్టులో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైకోర్టు సిజెఐ ఈ కేసు విషయంలో తీవ్ర వ్యాఖ్యలు చేసారు. గత పది రోజుల కాలంలో పిటిషనరు ధర్నా చేసారా అని హైకోర్టు ప్రశ్నించింది. అసలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయాల్సినంత అత్యవసరం ఏముందని హైకోర్టు సిజెఐ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రశ్నించారు. జిఒ నెంబరు1 విషయంలో ఏం జరుగుతుందో తమకు అంతా తెలుసన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబరు1 పూర్తిగా ప్రజాప్రయోజనమైందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ సంద ≫2

### చికాగోలో కాల్పులు:

## విజయవాడ విద్యార్థి మృతి

### తెలంగాణ యువకునికి గాయాలు

**చికాగో, జనవరి 23:** అమెరికాలోజరిగిన కాల్పుల్లో తెలుగు విద్యార్థుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. చికాగోలోని గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో విజయవాడకు చెందిన దేవాన్ష్ అనే విద్యార్థి చనిపోగా, తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన కొప్పాల సాయిచరణ్ గాయపడ్డాడు. సోమవారం మధ్యాహ్నం ఈ కాల్పుల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన సాయిచరణ్‌ని చికాగో యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు ≫2

## వివేకా హత్యకేసు విచారణ ముమ్మరం

### వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆచూకీ కోసం గాలింపు

**కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తు మళ్లీ వేగవంతమైంది. గత ఆరు నెలలకు పైగా ఎలాంటి విచారణ చేపట్టని సిబిఐ ఎట్టకేలకు సోమవారం మళ్లీ తమ విచారణను వేగవంతం చేసింది. ఆరు మందితో కూడిన సిబిఐ బృందం కడప నుంచి నేరుగా పులివెందులకు చేరుకొని అక్కడ వైఎస్.భాస్కర్‌రెడ్డి కోసం ఆరా తీయడంతో పాటు ఆయన పార్టీ కార్యాలయం, ఇళ్లలో సోదాలు ≫2

### 'శ్రీవాణి' విరాళాలతో

# ఆలయాల నిర్మాణం

### ట్రస్టు నిధులు రూ. 650 కోట్లు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి)కు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఉందని, అందులోనే దాతలైన భక్తులు ఇచ్చే విరాళాలు జమ అవుతాయని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమన్నారు. ఆదాయం కోసమే శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిధులు ప్రభుత్వానికి అందే ప్రసక్తేలేదని ఇఒ స్పష్టం చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిధులపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవాల ప్రచారంపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. 2019లో శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించడం జరిగిందని, టిటిడిలోని మిగిలిన ట్రస్ట్‌ల్లాగే ఈ ట్రస్ట్‌నిర్వహణ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల అభివృద్ధి, దూపదీపనైవేద్యాలు, ఆలయాల అధునీకరణ తదితర వాటికి ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 650కోట్లు రూపాయలు ట్రస్ట్‌ద్వారా విరాళాలు అందినట్లు ఇఒ వెల్లడించారు. ఈ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలతోబాటు తెలంగాణా, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో మొత్తం 2,068 ఆలయాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈపనులన్నీ వివిధదశల్లో ఉన్నాయన్నారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా లక్ష రూపాయలు లోపు 99వేలు రూపాయలు కూడా విరాళాలందించే దాతలకు ప్రయోజనాలు వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో శ్రీవాణి ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. 10వేల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఒకబ్రేక్ దర్శనం టిక్కెట్ జారీచేస్తున్నామని, లక్ష రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఒకరోజు వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ప్రభుత్వానికి అందజేస్తున్నారనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. శ్రీవారి భక్తులు ఈ దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో దూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలాలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో 5వేల రూపాయలు జమచేస్తున్నామన్నారు. ఇందుకోసం 12.50కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు నెలకు 2వేల రూపాయలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నట్లు వివరించారు.

**శ్రీవాణి నిధులతో అభివృద్ధి పనులు ఇలా!:**

2019వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 650కోట్ల రూపాయలు నిధులు విరాళాల రూపంలో సమకూరాయని ఇఒ ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇందులో సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019కి ముందు 502 ఆలయాలు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి 32కోట్లరూపాయలు శ్రీవాణి నిధులు విడుదలచేశామన్నారు. వీటిలో 110 ఆలయాలు ఒకనెలలో, 210 ఆలయాలు ఆరునెలల్లో పూర్తవుతున్నాయని ఇఒ ప్రకటించారు. రాష్ట్ర దేవాదాయశాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల ≫2






రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొననున్న కర్ణాటక శకటం

# అండమాన్ దీవులకు వీరుల పేర్లు

## నామకరణం చేసిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అండమాన్ నికోబార్‌లోని 21 దీవులకు పేర్లు పెట్టారు. 21 మంది పరమ్‌వీర్ చక్ర గ్రహీతల పేర్లు వీటికి పెట్టారు. పరాక్రమ్ దివస్‌ను పురస్కరించుకొని పేర్లు లేని వాటికి తాజాగా పేర్లు పెట్టారు. అలాగే నేతాజీ గౌరవార్థం ఒక జాతీయ స్మారక నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు. 'ఈ అండమాన్ గడ్డ మీదే మొదటిసారి మన త్రివర్ణపతాకం రెపరెపలాడింది. స్వతంత్ర భారత్‌కు చెందిన ప్రభుత్వం మొదట ఇక్కడే ఏర్పాటైంది. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. ఈ రోజును దేశం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తోంది. ఈ 21 మందికి దేశమే అన్నింటికంటే ముఖ్యం. ఈ పేర్లు పెట్టడం ద్వారా వారి తీర్మానం ఎప్పటికీ నిలిచిపోయింది. అలాగే అండమాన్ అభివృద్ధి దిశగా ఎనిమిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అండమాన్ దీవుల్లో పేరులేని పెద్ద దీవికి మొదటి పరమ్ వీర్ చక్ర గ్రహీత మేజర్ సోమ్‌నాథ్ శర్మ పేరుతో నామకరణం చేశారు. ఆయన నవంబర్ 3, 1947లో శ్రీనగర్ విమానాశ్రయం వద్ద పాక్ చొరబాటుదారులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇలా మొత్తం 21 దీవులకు పేర్లు పెట్టారు. రియల్ లైఫ్ హీరోలకు సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. దానికి అనుగుణంగానే పేర్లు లేని 21 దీవులకు పరమ్ వీర్ చక్ర గ్రహీతల పేర్లు పెట్టాలని నిర్ణయించారు అని ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది. 2018లో మోదీ, రోజ్ ఐలాండ్స్‌కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్‌గా పేరుపెట్టిన సంగతి విదితమే. ఇక్కడే ఇప్పుడు జాతీయ స్మారకాన్ని నిర్మించేంది. అలాగే నీల్ ఐలాండ్, హేవ్‌లాక్ ఐలాండ్‌కు షాహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్‌గా పేరు మార్చిన విషయం విదితమే.

# సాగులో మనం బాగుబాగు!

≫చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు.రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు.అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక,ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు..క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు, మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు.ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.

నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు.రాష్ట్రంలో బలమైన ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు అనుగుణంగా వ్యవసాయరంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు.రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ జయంతి ఉత్సవాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

# యువత నేతాజీ స్ఫూర్తితో సాహసవంతులు కావాలి

## స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ పాత్ర ప్రశంసనీయం: గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు.దేశ దాస్య విముక్తి కోసం నేతాజీ అత్యంత సాహసోపేతమైన రీతిలో ఉద్యమించారన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సాయుధంతోనే ఎదుర్కోవాలని భావించారన్నారు.రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ 126వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేమన్నారు.ఇప్పటికీ దేశంలోని అనేక మంది ప్రజల హృదయాల్లో నేతాజీ జీవించే ఉన్నారన్నారు.ముఖ్యంగా నేటి యువతకు నేతాజీ చరిత్ర ఆయన పడిన కష్టనష్టాలను ఎదుర్కొనేందుకు అవసరమైన ధైర్యాన్నిస్తోందన్నారు.ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించారన్నారు. జర్మనీ, జపాను దేశాల సహకారంతో బ్రిటన్ ప్రతిఘటించారన్నారు.యువతలో నేతాజీ కొత్త ఉత్తేజాన్ని నింపారన్నారు. మహాత్మా గాంధీ పట్ల ఆయన అపార అభిమానం కలిగివున్నప్పటికీ.జాతిపిత అనుసరిస్తున్న శాంతి మార్గం ద్వారా స్వాతంత్ర్యం రాదని అభిప్రాయపడ్డారన్నారు. నేతాజీ దేశ విముక్తంకోసం ప్రాణ త్యాగం చేసారన్నారు. మీరు నెత్తురు చిందించండి. నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానంటూ నేతాజీ యువతలో స్ఫూర్తిని నిలిపారన్నారు.మహాత్మాగాంధీని జాతి పితామహుడు అని పిలిచిన మొదటి నేత నేతాజీనేనని గుర్తు చేసారు.వేలగట్టలేని ఆయన సేవలకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నేతాజీ విగ్రహాన్ని కట్టడం అపూర్వమన్నారు.యువత నేతాజీ మాదిరిగా దేశం కోసం సాహసవంతులు కావాలన్నారు.గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి ఆర్పీసిసోడియా, సహకార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపకార్యదర్శి నారాయణ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణం

≫ నిర్మాణానికి సుమారు 100కోట్ల రూపాయలు కేటాయించామని, దశల వారీగా ఇప్పటివరకు 25కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 ఆలయాల జీర్ణోద్ధారణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకు 130కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఇందులో 71కోట్ల రూపాయలు విడుదల చేశామని ఇఓ ధర్మారెడ్డి వివరించారు. 1,402 ఆలయాలు ఆరునెలల్లో పూర్తవుతాయన్నారు. మరో 667 ఆలయాలకు విజ్ఞప్తులు పరిశీలనలో ఉన్నాయని, వీటిని త్వరలో ఖరారుచేసి నిర్మాణాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. సామాన్యభక్తులకు ఎక్కువమందికి స్వామివారి దర్శనం కల్పించేవిధంగా సులభదర్శనం కోసం శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 750, ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలోని కౌంటర్‌లో 250 టిక్కెట్లు జారీ చేస్తున్నట్లు ఇఓ తెలిపారు.

# త్వరలో విశాఖ వేదిక

≫లను సుందరీకరించాలని కోరారు. కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ కలిసి సుమారు 200 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేయబోతున్నాయని అన్నారు. నగరం మొత్తం మీద సుమారు 148 కిలోమీటర్ల రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని విద్యుదీకరణ, సుందరీకరణకు సంబంధించి సుమారు 150 పనులు చేపట్టనున్నామని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా విశాఖ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలు నగరాభివృద్ధి పనులలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు.

# విచారణ ముమ్మరం

≫ నిర్వహించినట్లు సమాచారం. అంతేకాకుండా ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో సిబిఐ వెనుతిరిగినట్లు తెలుస్తోంది. వివేకా కుమార్తె డా.సునీతారెడ్డి ఈ హత్యకేసులో విచారణ వేగంగా జరగకపోవడంతో పాటు ఏపీ పోలీసులు దర్యాప్తునకు సహకరించకుండా అడ్డుపడుతున్నారని అధికార పార్టీకి చెందిన కొందరి నేతల హస్తం ఉండడంతో కేసు దర్యాప్తు, విచారణను తెలంగాణ లేక ఇతర ఏ రాష్ట్రానికైనా బదలాయించాలని ఆమె గత ఏడాది సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్ విచారించిన అత్యున్నత న్యాయ స్థానం కేసు విచారణలో తెలంగాణకు బదిలీ చేయడంతో పాటు విచారణ ముమ్మరం చేయాలని సిబిఐని ఆదేశించడంతో సిబిఐ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎట్టకేలకు సోమవారం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 2019మార్చి 15న వైఎస్. వివేకా పులివెందులలోని తన స్వగృహంలో దారుణంగా హత్య కాబడిన విషయం తెలిసిందే.

అప్పటి నుంచి ఆ కేసు దాదాపు 3 సంవత్సరాలకు పైగా విచారణ పూర్తి కాకపోవడంతో అసలు నిందితులెవరో గుర్తించే ప్రయత్నంలోనే సిబిఐ నిమగ్నమైంది. విచారణలో భాగంగా ఇప్పటికీ వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డి, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, యాదాటి సునీల్‌కుమార్ యాదవ్ లతో పాటు కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. అయితే విచారణలో భాగంగా సిబిఐ మరికొంత మందిని విచారించాల్సి ఉండగా సిబిఐ అధికారులపై అధికారపార్టీవారు ప్రత్యక్ష దాడులకు పాల్పడడంతో పాటు వారిపై కేసులు కూడా పెట్టడంతో సిబిఐ అధికారులు ఒక దశలో విచారణను ఉన్న ఫలంగా నిలిపివేశారు. దీంతో పాటు ఈ కేసులో అత్యంత కీలకంగా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారడంతో కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చినట్లే వచ్చి ముందుకు సాగలేదు. దీంతో వివేకా కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు తాజాగా సిబిఐ అధికారులు రంగంలోకి దిగి విచారణ మొదలు పెట్టారు.

# విద్యార్థి మృతి

≫ తరలించి చికిత్స అందిస్తున్నారు. సాయిచరణ్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. సాయి చరణ్ సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం బిహెచ్ఇఎల్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు, లక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు. ఈ నెల 11న సాయి చరణ్ మాస్టర్ డిగ్రీ చదవడం కోసం అమెరికాకు వెళ్లాడని, ఇంతలోనే ఈ కాల్పుల ఘటన జరిగిందని కుటుంబసభ్యులు వాపోతున్నారు.

# కడప ఎంపి అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి23:** సిఎం జగన్ సొంత బాబాయ్, మాజీ మంత్రి వైఎస్సార్సీ కీలక నేత వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ సోమవారం సాయంత్రం కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. విచారణ నిమిత్తం 24న(మంగళవారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి రావాలని నోటీసు ఇచ్చింది.

# ప్రజా ప్రయోజనకరమే: సిజె

≫ ర్ఘంగా వాద, ప్రతివాదనలు తరువాత హైకోర్టు ఛీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలను అనుసరించి ప్రభుత్వం తెచ్చిన జిఓ-1 ప్రజల ప్రాథమికహక్కులకు సంబంధించినది.పూర్తిగా ప్రజా ప్రయోజనమైందని న్యాయస్థానం భావిస్తోంది. అదే విధంగా నడి రోడ్డుపై మిటింగ్ పెట్టడానికి ఎవరికి హక్కులేదు.నిజానికి ప్రభుత్వం ఏ బహిరంగ సభను అడ్డుకోలేదు. నడి రోడ్డు మీద కాదు, సౌకర్యమున్న చోట సభ పెట్టుకోమని చెప్పింది అని చీఫ్ జస్టిస్ గుర్తు చేసారు. రోడ్ షోల మీద,ర్యాలీలు మీద సర్కార్ ఎలాంటి నిషేదం విధించలేదన్నారు.

# వచ్చేఎన్నికల్లో పోటీచేయను

## ● బరిలోకి నా కుమారుడు ● రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ● 'జనసేన'తో పొత్తు మంచిదే ● జగన్ నాకు మంచి మిత్రుడు: మాజీ ఎంపి రాయపాటి

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లోతాను పోటీ చేయటం లేదని సీనియర్‌నేత, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు అన్నారు. సోమవారం ఇక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు.. తన కుమారుడికి టిక్కెట్ అడుగుతున్నామని, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడ సీటు ఇస్తే అక్కడ తన కుమారుడు పోటీ చేస్తాడని అన్నారు.తాడికొండ నియోజకవర్గం టిక్కెట్ తోకల రాజవర్ధన్‌రావుకే నని, తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో పొత్తు ఉంటే మంచిదేనని రాయపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కాగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు మంచిమిత్రుడని అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించటం మంచిది కాదని అన్నారు.నాడు చంద్రబాబు అనుమతి ఇస్తేనే కదా జగన్ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అలాగే లోకేష్ పాదయాత్రకుకూడ అనుమతి ఇవ్వాలని రాయపాటి వ్యాఖ్యానించారు.

# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

≫చారు. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇప్పటికే 11,000మందిని తొలగించింది. ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఇది 13 శాతానికి సమానం. ఈ తొలగింపులు అమెరికాలో వెంటనే అమల్లోకి వచ్చాయి. మిగతా దేశాల్లో మాత్రం స్థానిక చట్టాల ప్రకారం తీసివేతలుంటాయని చెబుతున్నారు.

ఐటి దిగ్గజం మైక్రోసాఫ్ట్ 10,000మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. అయితే, వారందరినీ ఒక్కసారే తొలగించకుండా దశలవారీగా తొలగించనున్నట్టు ఆ సంస్థ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి వరకల్లా ఆ తొలగింపులుంటాయని తెలిపింది. లేఆఫ్ పద్ధతిలో తొలగింపుల ప్రక్రియను చేపట్టింది. అయితే, మైక్రోసాఫ్ట్‌లో తొలగిస్తున్న ఉద్యోగుల సంఖ్య 5 శాతానికి తక్కువేనన్నది గమనార్హం. తొలగింపునకు గురయ్యే ఉద్యోగులను ఊరడించేందుకు ఆ సంస్థ భారీ ప్యాకేజీలను ప్రతిపాదిస్తోంది. అమెరికాలో తొలగించే ఉద్యోగులకు 60 రోజులముందే నోటీస్ ఇస్తుంది. అంతేగాక పలు సౌకర్యాలను ఆరు నెలలపాటు వారికి కల్పిస్తుంది. ఇతర దేశాల్లో తొలగించే ఉద్యోగుల విషయంలో ఆయా దేశాల కార్మిక చట్టాలను అనుసరిస్తామని ఆ సంస్థ పేర్కొంది.

అమెజాన్ సంస్థ తొలగిస్తున్న ఉద్యోగులకు ఐదు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. కాగా, ఇటీవల రిక్రూట్ చేసుకున్నవారికి ఇచ్చిన ఫుల్‌టైం ఉద్యోగ ఆఫర్లను ఆ సంస్థ ఉపసంహరించుకుంది. మెటా సంస్థ కూడా ఉద్యోగ ఆఫర్లను రద్దు చేసింది. దీంతో, ఈ ఏడాదిలోనూ ఈ సంస్థల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నెమ్మదిగా సాగేలా కనిపిస్తోంది. ఇక ఎలాన్‌మస్క్ సారథ్యంలోని ట్విట్టర్ మాత్రం తొలగించే ఉద్యోగుల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిహారాన్నీ ప్రకటించలేదు. ప్రస్తుత ఉద్యోగులకు కూడా జీతాల్లో కోత విధిస్తోంది. కాగా, ట్విట్టర్ ఇండియా మాత్రం తొలగించిన ఉద్యోగులకు రెండు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది.

కరోనా మహమ్మారి కథ దాదాపు ముగిసినప్పటికీ..ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టం నుంచి చాలా దేశాలు ఇంకా తేరుకోలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి దేశాలది కొంత స్వయంకృతం కూడా ఉంది. ఇదే సమయంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపింది. దాంతో, త్వరలోనే ప్రపంచం మరో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కూడా ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలు తమ ఉనికికి ప్రమాదం రాకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించాయా..? అన్నది కూడా మరికొన్ని రోజుల్లో స్పష్టం కానున్నది.

## వారం - వర్జ్యం

**24-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
తదియ రా.08-18; శతభిషం తె.03-08
వర్జ్యం ఉ.11-20 ల 12-50
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.చర్చలు వాయిదా.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** తీర్థయాత్రలు చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృథా ఖర్చులుంటాయి.

**కన్య:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకంగా వుంటాయి.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. ఆదాయానికి మించిన ఖర్చులు. సహనం అవసరం.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:23/01/23 | | ROSA DEAR ROYAL MONDAY DrawDate on:23/01/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 | DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
| 1st Prize Rs.100000/- 435841 | 1st Prize Rs.100000/- 362326 | 1st Prize Rs.100000/- 145872 | 1st Prize Rs.100000/- 939568 |
| 2nd Prize Rs.7000/- 99443 | 2nd Prize Rs.7000/- 96042 | 2nd Prize Rs.7000/- 71446 | 2nd Prize Rs.7000/- 93720 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06360 07866 20642 31620 35387 | 32747 34026 36937 44583 49757 | 10536 45465 45918 49918 52473 | 07451 11656 18631 19298 23247 |
| 37299 50651 56326 82762 90447 | 55417 60322 69283 72034 92672 | 58745 63730 73443 73823 85062 | 39816 52731 53027 75737 94674 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1795 3690 4379 5303 5684 6639 7151 | 2492 2704 4646 4782 5139 5475 6348 | 0961 1618 1802 2233 2571 2763 4287 | 1209 1651 1687 5861 6188 6516 6944 |
| 7792 8813 9970 | 7635 7848 9230 | 6024 7270 8363 | 7462 9297 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0907 2087 2423 3992 4482 5070 5239 | 0325 1350 4124 6374 6949 7717 7834 | 2239 3903 4097 4100 5740 7326 8043 | 0948 1814 2025 3740 4471 4500 4845 |
| 5625 7521 8618 | 7930 8460 9819 | 8273 9470 9481 | 5307 8561 9654 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1822 3076 4018 5435 7240 8584 | 0017 1990 3765 5206 6592 7823 9315 | 0078 1954 3327 4964 6482 7480 9203 | 0032 0910 1991 3598 5144 6161 8145 |
| 0080 1922 3085 4039 5485 7300 8675 | 0113 2135 3903 5223 6707 7826 9341 | 0095 1981 3378 5123 6515 7489 9338 | 0083 0947 2014 3677 5211 6243 8652 |
| 0110 2046 3209 4082 5542 7445 8687 | 0121 2139 4096 5721 6940 8008 9343 | 0576 2068 3647 5251 6746 7576 9379 | 0119 0955 2107 3693 5329 6244 9443 |
| 0132 2097 3216 4132 5606 7489 8806 | 0447 2675 4101 5817 6988 8020 9634 | 0760 2130 3676 5325 6850 7745 9485 | 0122 1094 2135 3775 5425 6250 9504 |
| 0168 2119 3244 4182 5750 7490 8886 | 0494 2925 4257 5871 7136 8088 9681 | 0790 2187 3783 5499 6891 8235 9635 | 0161 1111 2555 3804 5456 6348 9522 |
| 0408 2122 3277 4658 6064 7574 8962 | 0526 2960 4400 5924 7141 8161 9768 | 0849 2218 3856 5572 6953 8272 9789 | 0403 1197 2751 3869 5500 6373 9583 |
| 0546 2126 3295 4771 6213 7626 9040 | 0536 3032 4411 5926 7181 8296 9791 | 1010 2312 3868 5856 6965 8344 9820 | 0455 1227 2866 3907 5586 6395 9624 |
| 0554 2175 3352 4844 6249 7697 9388 | 0821 3056 4466 5967 7186 8398 9879 | 1061 2465 3907 5888 6967 8642 9886 | 0566 1238 2908 4061 5623 6645 9642 |
| 0567 2180 3404 4921 6268 7834 9613 | 1029 3072 4577 6010 7234 8611 9886 | 1141 2484 3956 5997 6983 8675 9937 | 0646 1370 2919 4224 5710 6909 9678 |
| 0646 2340 3528 5036 6399 8072 9754 | 1121 3171 4630 6077 7341 8616 9937 | 1175 2595 3986 6095 7029 8850 9952 | 0666 1490 2960 4236 5869 6980 9783 |
| 0703 2387 3548 5108 6402 8204 | 1183 3386 4773 6225 7401 8739 | 1215 2627 4268 6099 7113 8867 | 0796 1601 2966 4300 5877 7086 |
| 1036 2523 3603 5143 6467 8268 | 1214 3387 4833 6270 7536 8937 | 1357 3249 4286 6208 7174 8993 | 0809 1619 3132 4368 5934 7317 |
| 1473 2686 3694 5145 6936 8319 | 1241 3418 4970 6285 7548 9022 | 1370 3297 4369 6244 7202 9127 | 0839 1678 3242 4641 6036 7671 |
| 1488 2693 3855 5191 7025 8416 | 1417 3464 5020 6450 7652 9118 | 1611 3305 4763 6304 7379 9159 | 0855 1754 3295 4832 6104 7795 |
| 1796 3068 3899 5364 7208 8505 | 1862 3488 5175 6475 7802 9224 | 1941 3308 4913 6347 7465 9167 | 0863 1983 3435 5042 6153 7955 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:23/01/23 | | NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:23/01/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 | DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
| 1st Prize Rs.100000/- 575493 | 1st Prize Rs.50000/- 214685 | 1st Prize Rs.50000/- 329343 | 1st Prize Rs.50000/- 546821 |
| 2nd Prize Rs.7000/- 55454 | 2nd Prize Rs.7000/- 43476 | 2nd Prize Rs.7000/- 49212 | 2nd Prize Rs.7000/- 48692 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14981 24955 33667 36248 50905 | 00656 07601 20678 22862 39582 | 08756 34577 40686 55729 59168 | 02263 15827 33192 47519 57441 |
| 66613 66729 82901 87294 96676 | 40185 58216 75620 80687 96214 | 69183 79208 83627 86711 98381 | 70612 77385 80432 99297 99786 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0196 0728 2710 2820 3002 4183 4817 | 1926 4036 4895 4915 5222 6068 7094 | 0906 1003 3529 5207 6495 8024 8094 | 0829 1065 1201 2673 3863 4347 7599 |
| 5269 8303 8980 | 8705 9366 9626 | 8288 8905 9926 | 8680 9191 9975 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2401 2475 2742 2838 3369 3561 7538 | 0174 1136 1263 2142 3245 4170 4730 | 0266 1424 1961 2945 3814 4132 5734 | 0276 1788 2350 4175 5410 5776 6957 |
| 8220 9787 9806 | 5740 9139 9536 | 7353 7755 7993 | 7299 8051 8457 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 2312 3869 4965 6544 7780 8933 | 0074 1667 3375 5432 6530 7439 8910 | 0009 2024 3068 4704 6092 7686 8853 | 0077 2587 3925 5435 6878 8083 9055 |
| 0195 2436 3918 5214 6565 7913 8937 | 0086 1801 3522 5470 6541 7440 8976 | 0413 2446 3172 4827 6129 7707 8959 | 0141 2658 3971 5470 6939 8098 9060 |
| 0429 2542 4010 5251 6617 7925 9132 | 0219 1806 3535 5591 6674 7532 9025 | 0781 2451 3295 4837 6329 7772 9128 | 0465 2675 4100 5508 6940 8154 9412 |
| 0606 2555 4132 5284 6661 8124 9300 | 0270 1828 3564 5669 6696 7636 9159 | 0796 2519 3332 4850 6369 7813 9409 | 0723 2848 4145 5599 6955 8283 9417 |
| 0695 2591 4172 5295 6751 8184 9326 | 0375 1850 3567 5766 6701 7739 9208 | 0881 2568 3353 5024 6504 7952 9614 | 0740 2863 4229 5791 6998 8331 9426 |
| 0822 2624 4208 5358 6774 8194 9330 | 0702 2171 3612 5815 6714 8052 9261 | 1022 2613 3514 5083 6721 8090 9681 | 1116 2865 4307 5798 7006 8443 9557 |
| 0898 2641 4237 5426 6806 8239 9333 | 0748 2244 3672 5919 6752 8066 9493 | 1174 2624 3691 5204 6743 8239 9710 | 1348 3067 4329 6090 7082 8464 9612 |
| 0924 2686 4329 5462 6973 8267 9651 | 0795 2306 3771 6087 6905 8143 9733 | 1334 2633 3860 5267 6764 8312 9740 | 1506 3082 4395 6108 7220 8493 9634 |
| 1245 2844 4459 5600 7027 8334 9923 | 0854 2394 4071 6100 6946 8318 9749 | 1359 2637 3964 5339 6979 8335 9748 | 1620 3163 4398 6219 7295 8551 9711 |
| 1396 2864 4586 5616 7124 8407 9950 | 1168 2512 4271 6149 6986 8333 9857 | 1526 2703 3971 5578 7016 8342 9805 | 1811 3212 4576 6352 7430 8605 9957 |
| 1646 2905 4593 6133 7178 8528 | 1234 2649 4293 6158 7100 8467 | 1563 2831 4389 5582 7230 8425 | 1851 3390 4604 6394 7684 8611 |
| 1817 2954 4598 6149 7353 8585 | 1452 2948 4434 6166 7101 8760 | 1803 2871 4461 5759 7282 8479 | 1959 3540 4973 6605 7692 8632 |
| 1972 3477 4740 6167 7481 8620 | 1588 2971 4585 6168 7124 8806 | 1914 2891 4511 5979 7304 8538 | 1998 3557 5065 6619 7773 8731 |
| 2069 3653 4847 6309 7612 8726 | 1591 3019 5080 6512 7148 8850 | 1934 2979 4646 5985 7365 8771 | 2070 3775 5088 6843 7835 8815 |
| 2231 3775 4895 6520 7655 8782 | 1627 3056 5190 6526 7149 8852 | 1995 3020 4696 6056 7370 8812 | 2293 3783 5418 6867 7941 9050 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:23/01/23 | | SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:23/01/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 | DAY - SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
| 1st Prize Rs.50000/- 627745 | 1st Prize Rs.50000/- 134541 | 1st Prize Rs.50000/- 952828 | 1st Prize Rs.50000/- 638557 |
| 2nd Prize Rs.7000/- 33172 | 2nd Prize Rs.7000/- 52342 | 2nd Prize Rs.7000/- 74530 | 2nd Prize Rs.7000/- 95742 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02160 03407 07329 33885 34755 | 05002 22604 38685 42564 43086 | 17638 28710 39903 41528 52311 | 16951 27679 38206 38859 49279 |
| 54048 62477 78921 86755 99963 | 59393 67598 77286 84080 98157 | 63334 74138 74715 85421 96534 | 49731 51597 62886 73973 84417 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1339 1455 1616 1849 3873 5242 7838 | 0558 1990 2364 4147 4492 4796 4955 | 0124 1533 1672 3620 4457 4885 5222 | 1073 1771 2848 3502 3619 4907 6184 |
| 9059 9467 9889 | 5301 7080 9886 | 7393 7781 9990 | 6634 8387 8478 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1604 1919 2076 2581 3727 6626 7412 | 1547 2138 2876 3934 4042 4978 5151 | 0130 0546 0654 0830 2143 2724 3732 | 1179 1181 1626 3602 3833 4709 4758 |
| 7573 9213 9785 | 5968 9479 9973 | 4257 9605 9920 | 4770 6877 7373 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1400 2901 4942 6431 7738 9245 | 0200 2304 3964 5210 6640 7875 9545 | 0200 1357 2493 4522 6508 7712 9097 | 0089 1864 3320 4509 6191 7315 8736 |
| 0235 1461 2988 4956 6622 7847 9276 | 0234 2440 3993 5286 6645 8304 9608 | 0401 1690 2605 4613 6630 7835 9123 | 0256 1936 3445 4658 6210 7449 8759 |
| 0506 1510 3226 4962 6669 7863 9326 | 0442 2470 4007 5441 6710 8395 9619 | 0488 1699 2829 4706 6653 7968 9249 | 0523 1946 3530 4823 6541 7497 8882 |
| 0509 1552 3468 5133 6687 7887 9393 | 0606 2485 4039 5495 6717 8502 9684 | 0555 1783 3034 4711 6787 8177 9308 | 0593 2222 3673 4824 6567 7518 9302 |
| 0559 1682 3475 5235 6716 8099 9454 | 0741 2494 4077 5544 6793 8575 9694 | 0589 1784 3052 4768 6808 8351 9366 | 0635 2315 3717 4856 6622 7702 9305 |
| 0583 1819 3499 5305 6800 8117 9469 | 0812 3039 4190 5557 6795 8584 9733 | 0634 1796 3174 4901 6926 8365 9375 | 0639 2409 3734 4878 6785 7817 9375 |
| 0683 1854 3500 5344 6805 8372 9558 | 1011 3324 4259 5586 6940 8608 9743 | 0693 1894 3296 5005 7001 8393 9395 | 0699 2473 3754 5018 6788 7891 9573 |
| 0729 1880 3594 5464 6861 8453 9633 | 1415 3392 4357 5618 7060 8655 9850 | 0869 1911 3397 5434 7068 8555 9399 | 0801 2532 3760 5168 6809 7965 9630 |
| 0788 1959 3611 5550 6917 8692 9892 | 1479 3432 4411 5632 7149 8891 9887 | 0882 2011 3731 5487 7097 8557 9705 | 1026 2660 3974 5335 6892 8183 9650 |
| 0846 2280 3856 5796 7053 8763 9908 | 1680 3448 4697 5666 7281 9032 9986 | 0973 2090 3751 5710 7112 8687 9773 | 1339 2673 4028 5377 6935 8204 9961 |
| 0890 2444 4013 6247 7318 8791 | 1708 3489 4705 6225 7449 9059 | 1011 2107 3780 5810 7214 8722 | 1341 2690 4135 5408 7155 8268 |
| 1186 2528 4348 6276 7459 8846 | 1860 3718 4815 6365 7455 9102 | 1154 2216 4157 5899 7379 8856 | 1516 2896 4184 5643 7174 8461 |
| 1296 2599 4529 6281 7615 8884 | 1996 3883 4871 6366 7667 9117 | 1155 2328 4244 6251 7466 8870 | 1534 2971 4271 5895 7179 8484 |
| 1302 2733 4577 6371 7644 8888 | 2071 3894 4940 6397 7759 9320 | 1285 2349 4346 6384 7482 8925 | 1633 3042 4353 6055 7218 8575 |
| 1328 2852 4893 6427 7718 9217 | 2163 3910 5113 6573 7857 9437 | 1332 2477 4514 6423 7545 9030 | 1742 3168 4412 6186 7226 8667 |

# భక్తుల లగేజీలకు స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ!



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండల వాడా గోవిందా....వేంకటరమణా గోవింద"అంటూ నిత్యం దేశవిదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకునే భక్తుల్లో కాలిన డకన కొండకు వచ్చే భక్తుల లగేజీలను డిపాజిట్ చేసుకుని, సురక్షితంగా భద్రపరచి తిరిగి అప్పగించేందుకు విమానాశ్రయాల తరహాలో "స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ"ను టిటిడిలో అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ఇందుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌లు వినియోగిస్తామని, ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నామని తెలి పారు. ఈ విధానం వల్ల భక్తుల లగేజీ వాహనాలు ఎక్కడ వస్తున్నాయి, ఎంత సమయంలో భక్తులకు చేరవేసే అవకాశం ఉంటుందనేది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.

భక్తుల లగేజీలకు మరింత భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ మాసం చివరివారానికి ఈ వ్యవస్థఅమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు తిరుపతి అలిపిరి మార్గం, శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు మార్గంతోబాటు వైకుంఠం 1,వైకుంఠం2 క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోకూడా లగేజీలను డిపా జిట్ చేసుకుంటూన్నట్లు తెలిపారు. వీటన్నిటీనీ సురక్షితంగా చేర్చడానికి విమానాశ్రయాల తరహాలో వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఓ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, సేవా,ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం వంటి వాటిపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై వివరించారు. తిరుమలలో భక్తుల సందర్శనార్థం ఎస్వీ మ్యూజియంను టాటా సంస్థ సహకారంతో 150కోట్లతో అత్యాధునికంగా ఆధునీకరిస్తున్నామని, ఈ ఏడాది డిసెంబర్‌నాటికి తిరుమలలోని ఎస్వీ మ్యూజియం స్టేట్‌ఆఫ్‌ఆర్ట్‌మ్యూజియంగా సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడ ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగించేలా 3డి వ్యవస్థ, పురాతన ఆభరణాలు, స్వామివారి బంగారు ఆభరణాలు వంటివాటిని ప్రదర్శనలో ఉంచడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 396 కల్యాణమండపాలు ఉన్నాయని, భక్తుల కోరిక మేరకు వీటిలో 12 కల్యాణమండపాలను 2.8కోట్ల రూపాయలతో పూర్తిగా పునరుద్దరించి, ఏసి, ఫర్నీ చర్ వసతులు మెరుగ్గా కల్పించామన్నారు. తదను గుణంగా మాత్రమే అద్దె పెంచామన్నారు. మిగిలిన 384 కల్యాణమండపాల అద్దె పెంచలేదన్నారు. టిటిడి చరిత్రలో మొదటిసారిగా 7,126 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మొత్తం 960 ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు.

అదేవిధంగా 2019లో 13,025కోట్లుగా ఉన్న టిటిడి బ్యాంకు డిపాజిట్లు ఇప్పుడు 15,938కోట్ల రూపాయలు ఉందన్నారు. బంగారం డిపాజిట్లు 7,339కిలోల నుంచి 10,258కిలోలకు పెరిగాయ న్నారు. ఇంకా విద్యాసంస్థల్లో పలుసంక్షేమ చర్యలు చేపట్టి, టిటిడి పాఠశాలలతోబాటు కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, సకల సౌకర్యాలు కల్పించామని ఇఓ ధర్మారెడ్డి వెల్లడించారు. ఇంకా స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో పేదలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తున్నామని,డిసెంబర్ నాటికి ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకానుందని తెలిపారు. వసతి కల్పన ద్వారా అదనపు ఆదాయం 109కోట్ల రూపాయలు గడించామన్నారు. తిరు మలలో 3కేటగిరిలలో అద్దెగదులు విభజించి సామాన్యభక్తులకు 132కోట్లతో కాటేజీలు ఆధునీకరించడం జరిగిందన్నారు. 50,100 రూపాయలు అద్దెగదుల ధరలను పెంచలేదని, ఈగదుల నిర్వహణకు 220రూపాయల వరకు భారం పడినా టిటిడి సామాన్యభక్తులకు భారం మోపలేదన్నారు. మరో 100 కోట్ల రూపాయలతో త్వరలో పిఎసి 5 నిర్మాణం చేపట్టనున్నామని ఇఓ తెలిపారు.

# ఓ యువతిపై బుసకొట్టిన ఖాకీ క్రౌర్యం

### దిశ చట్టానికి తూటా పేల్చిన పోలీసు తుపాకి

**కాపాడాల్సిన పోలీసులే కాటేయడానికి ప్రయత్నించిన వైనం**

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త** :కదిరి పట్టణంలో ఓ యువతిపై కాకీ క్రౌర్యం కట్టలు తెంచుకుని కాల నాగులా బుసకొట్టింది. దిశ చట్టానికి పోలీసే తూటాపేల్చింది. కాపాడాల్సిన పోలీసే కాటేయడానికి ప్రయత్నించడం పట్ల ఔరా అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వారిని భక్షించడానికి ప్రయత్నించిన ఘనత కదిరి పట్టణంలో చోటు చేసుకుంది.

ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆదివారం అర్థరాత్రి కదిరి పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ ఉన్నత వర్గానికి చెందిన యువతి పోలీసు కాటు నుంచి తృటిలో తప్పించుకుంది. అనారోగ్యంతో మంచాన పడ్డ తల్లికి అర్థరాత్రి మెడిసిన్ తీసుకుని రావడానికి 12 గంటల సమయంలో బయటికి రావాల్సి వచ్చింది. తన తండ్రి ఇతర పనుల నిమిత్తం ఇంటిలో లేని సమయంలో విధి లేని పరిస్థితిలో తన తల్లికి మెడిసిన్ తీసుకురావడానికి స్టేట్ బ్యాంకు సమీపంలోని అపోలో మెడికల్ షాపు వద్దకు వచ్చి మందులు కొను గోలు చేసుకుంది. అనంతరం ఇంటికి బయల్దేరి వెళ్తున్న సమయంలో బస్టాండ్ ప్రాంతంలో నైట్ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్, ఓ హోంగార్డు ఉన్నారు. అయితే సదరు హోంగార్డు ఆ యువతిని నిలదీసి అర్థరాత్రి సమయంలో ఎక్కడికి వెళ్లి వస్తున్నావు అని అడిగి, ఈ సమయంలో మీకు ఏం పని అంటూ ఆమెను బెదిరించి, నీ కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ ఆమెను ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని తొలుత నిజాంవలి కాలనీ శివారు ప్రాంతా లకు తీసుకెళ్లారు. అక్కడ అతనికి అదను కుదరక తిరిగి మళ్లీ కుమ్మరవాండ్ల పల్లి సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్ద ఇండేన్ గ్యాస్ కంప చెట్ల గుబురులోకి తీసుకెళ్లి ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించారు.

అప్పటి వరకు ఆ వయుతి జరుగుతున్నదేమిటో తెలియక ఒకింత భయానికి గురైంది. అనంతరం తెప్పరిల్లుకుని గట్టిగా కేకలు వేయడంతో సదరు హోంగార్డు ఆమెను వదిలి పెట్టి పారిపోయాడు. ఆ యువతి బ్రతుకు జీవుడా అంటూ అక్కడి నుంచి ఒక కిలోమీటరు నడుచుకుంటూ జీ మాన్ సర్కిల్‌కి వచ్చింది. అనంతరం హుటా హుటిన బంధువులకు, తన మేనమామకు సమా చారం అందించింది. అనంతరం వారు పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా ఓ బాధ్యత కలిగిన ఎస్ఐ హుటాహుటిన అక్కడికి చేరుకుని యువ తిని ఇంటికి చేర్చారు. అయితే ఈ సంఘటన జరిగి 24 గంటలు కావస్తున్నా సదరు హోం గార్డుపై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండి పోయారు. ఇందుకు ప్రధాన కారణం ఆ హోంగార్డును రక్షించడానికి రాజకీయ ఒత్తిళ్లేనని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. మరీ ముఖ్యంగా ఈ సంఘటన జరిగిన అనంతరం హోం గార్డు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తప్పించుకునేందుకు విశ్వప్రయత్నం చేసినట్లు తెలిసింది. చివరకు పట్టణ సిఐ స్పందించి యువతిని స్టేషన్‌కు పిలిపించి విచారించి ఎట్టకేలకు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# జనం మెచ్చేరీతిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**● రూ.4కోట్ల బడ్జెట్‌తో నిర్వహణ ● ప్రభాతవార్తతో ఇఓ ప్రత్యేక ఇంటర్వ్యూ**

**శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భారీ ఎత్తున గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు సోమవారం ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.వచ్చే నెల 13నుంచి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేప ధ్యంలో ఆయన ఏర్పాట్లకు సంబంధించి వివరిం చారు. గతంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కన్నా భిన్నంగా నిర్వహించాలన్నది తన లక్ష్యం అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల నిర్వహణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. జనం మెచ్చే రీతిలో వచ్చిన ప్రతి భక్తుడు సత్వర, సుద ర్శనం కోసం ప్రణాళికలను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనల మేరకు రూపొందించుకున్నామన్నారు. ఈ ఏడాది ఆలయా ధికారు లను నడిపించుటకు ధర్మకర్తల మండలి ఉందన్నారు.గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది రూ.4కోట్లు బడ్జెట్‌తో ఏర్పాట్లు చేపట్టామన్నారు.

**ప్ర : సుదర్శం, సత్వర దర్శనానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు?**

**జ :** ఆలయానికి వచ్చే స్థానిక,స్థానికేతర భక్తులకు సుదర్శనం కల్గించేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేస్తున్నాము. ప్రజాప్రతినిధులు, దేవాదా యశాఖ ఉన్నతాధికారుల సూచ నలు స్థానికులు కొన్ని మార్పులు సూచించారని వాటిని అమలుచేసినాము.. రాబోయే రోజుల్లో భక్తుల సంఖ్య గణనీ యంగా పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తే ఎలా ఉంటుందో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాము..

**ప్ర : ప్రతి ఏడాది శివరాత్రి పర్వదినాన లింగోద్భవ అభిషేకం మాటేమిటి?**

**జ :** మహాశివరాత్రి సందర్భంగా 11వ కాలాభిషేకం లింగోద్భవ దర్శనంలో మొదట అమ్మవారిని దర్శించుకునేటట్లు ఏర్పాటు చేసామన్నారు. ఈ మేరకు ఆలయంలో గతానుభవాలు కల్గిన ఉద్యో గులు, స్థానిక నాయకులతో చర్చించినట్లు తెలి పారు. గత ఏడాదిలాగే భక్తులకు ఎంతో ప్రయోజనకర విధానాల్ని అమలు చేస్తాము.

**ప్ర : వృద్ధులు, గర్భిణులు చిన్నపిల్లలకు ఏర్పాట్లు ఏమిటి?**

**జ :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు ఎవరూ దర్శనం బాగా లేదని చెప్పకుండా చర్యలు తీసు కుంటున్నాము. వృద్ధులు, వికలాంగులు, బిడ్డల తల్లులకుమాత్రం బయటకు వెళ్లటానికి కూడా మహా ద్వారం గుండా అనుమతిస్తామన్నారు. లక్షలాది మంది వస్తారని అంచనా వేస్తున్నాము..క్యూలైన్ల ఏర్పాటు ఇతర ఏర్పాట్లను ఎంతో అనుభవం ఉన్న ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి,ఎఇఇలు వారి సిబ్బందియుద్ధప్రాతిపదికపై చేపడుతున్నాము.

**ప్ర : వచ్చిన భక్తులకు ప్రసాదాల మాటేమిటి?**

**జ :** ఉచిత, విక్రయ ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాము. దేవాలయానికి వచ్చే భక్తులకు స్వామి అమ్మవార్ల ప్రసాదంగా ఉచిత ప్రసాదాలతో పాటు దేవస్థానం విక్రయించే ప్రసాదాలు విరివిగా లభించు టకు ఏర్పాట్లు చేసామన్నారు. ఏ భక్తుడూ ప్రసాదాలు దొరకలేదనే అసంతృప్తికి గురికాకుండా రెండు లక్షల మంది భక్తులకు సరిపడా లడ్డూ, వడ, పులిహోర ప్రసాదాల తయారికి నిర్ణయించా మన్నారు. అంతేకాక ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది క్యూలైన్లలో పసిబిడ్డలకు పాలను సరఫరా చేయా లని పరిశీలిస్తున్నాము. ఎక్కడా భక్తులు మంచినీటికి ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రసాదాల విక్రయాలకు అదనంగా నాలుగు గోపురాల వద్ద నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసామన్నారు.వచ్చే భక్తులకు పట్టణంలో గదులు దొరకకుండా, మొక్కులు మొక్కుకున్న వారికి దక్షిణ గోపురం వద్ద గల సుపధ మండపం ఎంతో ఉపయోగపడుతోందన్నారు.నిత్యాన్నదాన పథకం మండపంలో ఏర్పాట్లు చేశామన్నారు. శివరాత్రిలో టూరిస్టు బస్టాండు వద్ద ఉన్న డార్మెంటరీలను లోబావిలో ఉన్న టిటిడి ధర్మశాలలను ఉపయోగి స్తామన్నారు.ఇక వచ్చే వాహనాలను పార్కింగ్‌కు సువర్ణముఖి నదితో పాటు సన్నిధివీధి, దిగువ సన్నిధివీది ఏర్పాటు చేసామన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

సుమారు రూ.6.50 లక్షల విలువ గల ఒక పనికి నిట్ నెం.98/TO/Tenders/2022-23, తేది: 19.01.2023 ద్వారా టెండర్లు కోరడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. బిడ్లు దాఖలు చేయుటకు చివరి తేది: 03.02.2023 వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, బాపట్ల

DIPR.No.7590/CL/Advt/1/2022-23, తేది: 23.01.2023



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

సుమారు రూ.6.50 లక్షల విలువ గల ఒక పనికి నిట్ నెం.99/TO/Tenders/2022-23, తేది: 19.01.2023 ద్వారా టెండర్లు కోరడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. బిడ్లు దాఖలు చేయుటకు చివరి తేది: 27.01.2023 వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, బాపట్ల

DIPR.No.7591/CL/Advt/1/2022-23, తేది: 23.01.2023


Ref.C1/277/2022, dt. -01-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

## ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25,సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, తాటుకూరుగొమ్ము గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: తాటుకూరుగొమ్ము మండలం: వేలేరుపాడు

| వరుస సంఖ్య | R.సర్వే నెం. | రైతు పేరు తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | డోర్ నెం | విస్తీర్ణం (Sq.ft) | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | ఆర్లా దూషణం తండ్రి పుల్లయ్య (లేట్) | మెరక | 1/53 | 123.463 | తాటాకు ఇల్లు , అటక | చింత చెట్లు -5, వేప చెట్లు -1 వేప చింత-1 |
| 2 | గ్రామ కంఠం | శిరామల అచ్చమ్మ భర్త ఇంధిరసేన | మెరక | 1/54 | 391.364 | తాటాకు , తాటాకు పెనక , గేదలు , సిసి | జామ చెట్లు -2 |
| 3 | గ్రామ కంఠం | కేమరాజు నాగమణి భర్త పుల్లయ్య | మెరక | 1/49 | 128.092 | తాటాకు ఇల్లు , అటక , మట్టి గేదలు | — |
| 4 | గ్రామ కంఠం | కుకునూరు పిచ్చయ్య తండ్రి లక్ష్మయ్య | మెరక | 1/47 | 579.534 | ACC , ఓల్డ్ షెడ్ , గేదలు , పందిరి , ACC , ఓల్డ్ షెడ్ | చింత చెట్లు ,జామ చెట్లు-2 సీతాఫలం -2 |
| 5 | గ్రామ కంఠం | నరిశింకంటి శ్రీను తండ్రి పిచ్చయ్య | మెరక | 1/56 | 421.949 | తాటాకు ఇల్లు , అటక , సిసి ఫ్లోర్ , మట్టి గేదలు , పందిరి | చింత చెట్లు ,జామ చెట్లు-1 సీతాఫలం చెట్లు -1 , నిమ్మ-1 |
| 6 | గ్రామ కంఠం | కేమరాజు సత్యనారాయణ తండ్రి పుల్లయ్య<br>కేమరాజు శ్రీను | మెరక | 1/45 | 534.433 | ACC, తాటాకు పెనక , సిసి ఫ్లోరింగ్ | జామ-1, నిమ్మ-1, బత్తాయి-1, సీతాఫలం-1, చింత-1, వేప-1 |
| 7 | గ్రామ కంఠం | తాడువాయి కృష్ణవేణి తండ్రి బ్రహ్మయ్య<br>తడువై సాయి | మెరక | 1/44 | 355.642 | ఆర్‌సిసి, టిన్ షీట్ | — |
| 8 | గ్రామ కంఠం | కేమరాజు రమేశ్ తండ్రి సత్యనారాయణ | మెరక | 1/43 | 709.885 | ACC , పెనక , గేదలు , రేకుల షెడ్ , పెనక , | నిమ్మ చెట్లు-1, సీతాఫలం -2, జామ చెట్లు-1 , వెలగ-2 |
| 9 | గ్రామ కంఠం | తమ్మల సత్యనారాయణ తండ్రి కృష్ణ మూర్తి<br>తమ్మళ్ల శివ రాం ప్రసాద్ | మెరక | 1/42 | 693.955 | ఆర్‌సిసి డాబా , పెనక , పశువుల పాక , పశువుల పాక , పెనక | మామిడి -1, జామ చెట్లు-2, తాటి చెట్టు -1, టేకు చెట్లు -1, ఈత చెట్లు-2<br>మామిడి-1, జామ 2 |
| 10 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు రమణమ్మ భర్త సీతయ్య | మెరక | 1/40 | 305.159 | ఆర్‌సిసి డాబా , రేకుల షెడ్ పెనక , గేదలు | జామ-1, మామిడి-2, సీతా ఫలం-1, రాడి-5 |
| 11 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు లక్ష్మన్న రావు తండ్రి వెంకయ్య | మెరక | 1/41 | 305.159 | ఆర్‌సిసి డాబా , రేకుల షెడ్ పెనక , గేదలు | — |
| 12 | గ్రామ కంఠం | చిచ్చడి నాగు తండ్రి నారయ్య | మెరక | 1/39 | 101.612 | ఆర్‌సిసి డాబా | జీన్న చెట్లు, జామ చెట్లు -2, చింత చెట్లు , మామిడి చెట్లు, వేప చెట్లు |
| 13 | గ్రామ కంఠం | చిచ్చడి పేరమ్మ భర్త చరయ్య(లేట్)<br>చదాడి పుల్లారావు | మెరక | 1/39 | 101.612 | ఆర్‌సిసి డాబా | జామ-1, మామిడి-1, పనస-1, వెలగ-1 |
| 14 | గ్రామ కంఠం | బావి వీర భద్రాచారి తండ్రి రాఘవ చారి<br>బావి వెంకన్న బాబు | మెరక | 1/35 | 194.613 | రేకుల షెడ్ , తాటాకు ఇల్లు , గేదలు | — |
| 15 | గ్రామ కంఠం | చల్ల నాగ మణి భార్య లక్ష్మయ్య<br>చల్ల సరిత | మెరక | 1/13 | 355.212 | రేకుల షెడ్ , గేదలు | రావి చెట్లు |
| 16 | గ్రామ కంఠం | కుకునూరి వెంకటేశ్వరులు తండ్రి నరసయ్య | మెరక | 1/11 | 335.837 | తాటాకు ఇల్లు , గేదలు , సిసి | తాటి చెట్లు-2, సీతా ఫలం -1 |
| 17 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు పాపయ్య తండ్రి వెంకటేశ్వరులు | మెరక | 1/4 | 253.600 | ఎ.సి.సి | — |
| 18 | గ్రామ కంఠం | తమ్మల నాగేంద్ర తండ్రి కృష్ణ మూర్తి<br>తమ్మళ్ల ఉదయ శ్రీ<br>తమ్మళ్ల సుచిత | మెరక | 1/10 | 896.534 | తాటాకు ఇల్లు , ఇటుకల గేదలు , సిసి ఫ్లోరింగ్ , పశువుల పాక | జామ-2, బత్తాయి-1 |
| 19 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు పేర రామయ్య తండ్రి వెంకట రామయ్య<br>కమ్మ చిచ్చు శిరిత | మెరక | 1/14 | 351.768 | తాటాకు ఇల్లు , అటక, గేదలు, తాటాకు పెనక, ఓడర్షిప్ గేదలు | సీతా ఫలం-7, బత్తాయి-4, జామ-1, మునగ-1, టేకు-1, వేప-1 |
| 20 | గ్రామ కంఠం | కుకునూరు సత్యనారాయణ తండ్రి పిచ్చయ్య<br>కుకునూరు ప్రమీల | మెరక | 1/17 | 620.544 | ఆర్‌సిసి, కప్ బోర్డ్స్ , ఎ.సి.సి పెనక , ఓడర్షిప్ గేదలు, పందిరి | జామ-1, నేరెడు-1, ఆయిల్ పామ్ 6, ఈన్న చెట్లు |
| 21 | గ్రామ కంఠం | సానిపల్లి సుబ్బమ్మ భర్త భాస్కర్ రావు<br>అనపల్లి సాంబ | మెరక | 1-18 | 468.019 | రేకుల షెడ్ , గేదలు , సిసి ఫ్లోరింగ్ | సీతా ఫలం-1, వేప చెట్లు |
| 22 | గ్రామ కంఠం | కుకునూరి ఆది నారాయణ తండ్రి సీతయ్య | మెరక | 1/24 | 714.191 | రేకుల షెడ్ , ఇటుకల గేద, తాటాకు షెడ్ , గేదలు | బత్తాయి చెట్లు-2, సీతాఫలం -1 ఆయిల్ పామ్ -2, జామ -1 నిమ్మ-1 |
| 23 | గ్రామ కంఠం | శేషి ముత్తయ్య తండ్రి తమ్మయ్య | మెరక | 1/21 | 635.937 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు , అటక , తాటాకు పెనక , తాటాకు ఇల్లు , అటక , పందిరి | జామ-2, మునగ-1, సీతా ఫలం-1 మామిడి-1, వెలగ-1 |
| 24 | గ్రామ కంఠం | సవలం ముత్తమ్మ భర్త వీరయ్య<br>సవలం తమ్మయ్య<br>సవలం నాగమణి | మెరక | 1/29 | 573.291 | తాటాకు ఇల్లు , అటక , గేదలు , పందిరి | మామిడి-4, నిమ్మ-1, జామ-1, సీతా ఫలం-1 |
| 25 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు వెంకయ్య తండ్రి వెంకట రామయ్య<br>కమ్మ చిచ్చు శ్రీ లక్ష్మి<br>కమ్మ చిచ్చు రవి శేఖర్ | మెరక | 1/74 | 478.244 | రేకుల షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిసి ఫ్లోరింగ్ | నారింజ చెట్లు-1 |
| 26 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు సత్యనారాయణ తండ్రి వెంకట రామయ్య | మెరక | 1/75 | 373.08 | రేకుల షెడ్ , సిసి ఫ్లోరింగ్ | నిమ్మ-1, జామ-1, సీతా ఫలం-2, మామిడి-2, వేప-1 |
| 27 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు వెంకటేశ్వరులు తండ్రి నరసయ్య<br>కమ్మ చిచ్చు సత్యం | మెరక | 1/71 | 590.943 | ఆర్‌సిసి, కప్ బోర్డ్స్ , ACC పెనక , ACC పెనక , గేదలు , సిసి ఫ్లోరింగ్ | మామిడి, నిమ్మ, జామ చెట్లు-2 సీతాఫలం -2 |
| 28 | గ్రామ కంఠం | కుర్సు శ్రీను తండ్రి సోమయ్య<br>కుర్సు రామకృష్ణ | మెరక | 1/70 | 1068.326 | ఆర్‌సిసి , కప్ బోర్డ్స్ , సిసి ఫ్లోరింగ్ , తాటాకు పెనక , గేదలు , తాటాకు పెనక , గేదలు | వేప-2, జామ -1, గనుగా -1 సీతాఫలం-2 |
| 29 | గ్రామ కంఠం | అపుల సత్యనారాయణ తండ్రి బుచ్చయ్య | మెరక | 1-67 | 471.842 | ఆర్‌సిసి బిల్డింగ్ , కప్ బోర్డ్స్ , ACC పెనక , తాటాకు పశువుల పాక , రేకుల షెడ్ మరుగు దొడ్డు , సెప్టిక్ గేద | సీతాఫలం -2 టేకు-1 జామ-1 |
| 30 | గ్రామ కంఠం | అపుల పుల్లమ్మ భర్త బుచ్చయ్య | మెరక | 1-67 | 196.874 | ఆర్ సిసి బిల్డింగ్ , కప్ బోర్డ్స్ | కరివేపాకు-2 |
| 31 | గ్రామ కంఠం | యడా భాగ్య లక్ష్మి భర్త సత్యనారాయణ | మెరక | 1/65 | 238.745 | ఆర్‌సిసి డాబా , కప్ బోర్డ్స్ , ఎక్ట్రర్నల్ ఫ్లోరింగ్ , రేకుల షెడ్ మరుగు దొడ్డు , సెప్టిక్ గేద | వేప-1, సీతాఫలం-1,మామిడి-1 |
| 32 | గ్రామ కంఠం | కందుస్వంతం ఉమా దేవి భర్త నాగేశ్వర రావు | మెరక | 1/64 | 203.224 | ఆర్‌సిసి బిల్డింగ్, కప్ బోర్డ్స్ , ఎక్ట్రర్నల్ ఫ్లోరింగ్ | వేప-1, మామిడి-2 |
| 33 | గ్రామ కంఠం | పోలిన పార చంద్ర తండ్రి సత్యం | మెరక | 1/63 | 235.085 | తాటాకు రూఫ్ హౌస్ , పెదురు మాట గేదలు , సిసిన మరుగు దొడ్డు , సెప్టిక్ వెల్ | సపోటా -1, చింత-1, సీతాఫలం-6 జామ-1, మామిడి-2, వేప-1 |
| 34 | గ్రామ కంఠం | గారపాటి మల్లికార్జున రావు తండ్రి నారాయణ ముత్యాలయ్య<br>గారపాటి హరిత | మెరక | 1/57 | 820.006 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , టార్ బెడ్ షెడ్ / టిన్ షీట్ | మునగ-1 |
| 35 | గ్రామ కంఠం | గారపాటి వెంకట నారాయణ తండ్రి మల్లికార్జున రావు | మెరక | 1/58 | 784.265 | తాటాకు ఇల్లు , గేదలు , సిసి ఫ్లోర్ , అటక , సిసి ఫ్లోరింగ్ | సీతా ఫలం-13, జామ-1, నిమ్మ-1, పనస-2, మామిడి-5, బత్తాయి-1 వేప చెట్లు |
| 36 | గ్రామ కంఠం | పోలిన తులసి భర్త సత్యనారాయణ<br>పోలిన రాము | మెరక | 1/56 | 419.796 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు , అటక | మామిడి-3, సీతా ఫలం-2, నిమ్మ-2, బత్తాయి-1, జామ-2, ఉసిరి-1, టేకు-2, వేప చెట్లు |
| 37 | గ్రామ కంఠం | విలపలపూడి రాంబాబు తండ్రి బ్రహ్మయ్య | మెరక | 1/52 | 361.671 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , ACC పెనక , గేదలు | — |
| 38 | గ్రామ కంఠం | గడ్డి సుబ్బ రావు తండ్రి అరవలు<br>గడ్డి రాయలక్ష్మి<br>గడ్డి ప్రసన్న | మెరక | 1/50 | 716.129 | తాటాకు ఇల్లు , అటక , సిసి ఫ్లోరింగ్ , మట్టి గేదలు , వంట గది , గేదలు , సిసి ఫ్లోర్, సిసి ఫ్లోరింగ్ , | సీతా ఫలం-6, జామ-1, మామిడి-1, వేప-3 |
| 39 | గ్రామ కంఠం | కేమరాజు వెంకటేశ్వరులు తండ్రి ముత్తయ్య | మెరక | 1/49 | 423.456 | తాటాకు ఇల్లు , అటక , మట్టి గేదలు , వంట గది, మట్టి గేదలు | జామ-2, మామిడి-2, బత్తాయి-1, సీతా ఫలం-1, చింత-1, వేప-2 |
| 40 | గ్రామ కంఠం | సవలం నారాయణమ్మ భర్త లక్ష్మణ రావు | మెరక | 1/36 | 285.677 | తాటాకు ఇల్లు , తాటాకు పెనక , గేదలు | — |
| 41 | గ్రామ కంఠం | బావి రాఘవ చారి తండ్రి నరసింహ చారి | మెరక | 1/33 | 189.877 | తాటాకు షెడ్ , మట్టి గేదలు , అటక | జామ-1 |
| 42 | గ్రామ కంఠం | చిక్క లక్ష్మి భర్త శ్రీ రాములు | మెరక | 1/32 | 237.777 | తాటాకు ఇల్లు , గేదలు | సీత ఫలం-1, జామ-1 |
| 43 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు రామనాయుడు తండ్రి నరసయ్య | మెరక | 1/78 | 392.67 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , పందిరి | జామ-1, రాడి-5, చిత-3, టేకు-1, కుంకుడు-1 |
| 44 | గ్రామ కంఠం | తమ్మల యూన్ని రాణి భర్త నరసింహ రావు<br>తుమ్మల కీర్తి | మెరక | 6/65 | 482.497 | తాటాకు ఇల్లు , గేదలు ,అటక , పందిరి | మామిడి-1, జామ-1, నిమ్మ-1, బత్తాయి-1 |
| 45 | గ్రామ కంఠం | కుకునూరు వెంకన్న బాబు తండ్రి సీతయ్య | మెరక | 1/2 | 440.14 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , పందిరి | — |
| 46 | గ్రామ కంఠం | ఆకిన పుష్పవతి భర్త వీరన్న | మెరక | 1/5 | 156.939 | తాటాకు ఇల్లు , అటక , పందిరి | — |
| 47 | గ్రామ కంఠం | కోట్ల హరి బాబు తండ్రి నరసయ్య | మెరక | 1/4 | 180.835 | తాటాకు ఇల్లు , గేదలు | జామ-1 |
| 48 | గ్రామ కంఠం | తమ్మల మహా లక్ష్మి భర్త కృష్ణ మూర్తి | మెరక | 1/9 | 131.859 | రేకుల షెడ్ | జామ-1 |
| 49 | గ్రామ కంఠం | కుకునూరు సాయిరాం తండ్రి నరసయ్య | మెరక | 1/16 | 648.854 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , సిసి , తాటాకు పెనక , ఫ్లోరింగ్ , పందిరి | జామ-1 |
| 50 | గ్రామ కంఠం | కుకునూరు నరసయ్య తండ్రి సాయన్న | మెరక | 1/15 | 358.226 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు ,అటక , పశువుల పాక | జామ-1 |
| 51 | గ్రామ కంఠం | శేరి గంగా రాజు తండ్రి ముత్తయ్య | మెరక | 1/20 | 394.608 | తాటాకు ఇల్లు , గేదలు , అటక , పందిరి | మామిడి-1, కజ్జు 0-1, నేరెడు-1 |
| 52 | గ్రామ కంఠం | సవలం ఆదెమ్మ భర్త ముత్తయ్య | మెరక | 1/24 | 103.442 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు , అటక | సీతా ఫలం-1, బత్తాయి-1, నిమ్మ-1 |
| 53 | గ్రామ కంఠం | సవలం నాగేశ్వర రావు తండ్రి ముత్తయ్య | మెరక | 1/30 | 268.67 | తాటాకు ఇల్లు , బిఎం విత్ సిఎం , తాటాకు వరండా , మట్టి గేదలు , తాటాకు వరండా , మట్టి గేదలు | జామ-2, బత్తాయి-1, నిమ్మ-1, సీతా ఫలం-1 |
| 54 | గ్రామ కంఠం | సవలం లక్ష్మణుడు తండ్రి ముత్తయ్య | మెరక | 1/30 | 258.336 | తాటాకు ఇల్లు , బిఎం విత్ సిఎం , తాటాకు వరండా , మట్టి గేదలు , తాటాకు వరండా , మట్టి గేదలు | జామ-1 |
| 55 | గ్రామ కంఠం | చిక్క రామ కృష్ణ తండ్రి వెంకటేశ్వరులు | మెరక | 2-26 | 397.837 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు , అటక | జామ-2, బత్తాయి-1, నిమ్మ-1, సీతా ఫలం-1 |
| 56 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు నాగేంద్ర తండ్రి నరసయ్య<br>కమ్మచిచ్చు భవానీ | మెరక | 1-76 | 497.296 | తాటాకు షెడ్ , మట్టి గేదలు , అటక , ఇటుకల గేదలు , పందిరి | జామ-1, కొబ్బరి, సీతా ఫలం-2 |
| 57 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు మహా లక్ష్మి భర్త వెంకట రామయ్య (లేట్ ) | మెరక | 1-73 | 150.696 | తాటాకు ఇల్లు , గేదలు , అటక | — |
| 58 | గ్రామ కంఠం | గడ్డి నాగేశ్వర రావు తండ్రి వెంకట రావు | మెరక | 1/51 | 176.530 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు | — |
| 59 | గ్రామ కంఠం | గడ్డి వెంకట రత్నం భర్త వెంకట రావు | మెరక | 1/62 | 242.190 | ACC షీట్ రూఫ్ హౌస్ , కప్ బోర్డ్స్ ,టేకు చెక్క | — |
| 60 | గ్రామ కంఠం | గడ్డి అరవులు తండ్రి వెంకట రావు | మెరక | 1/60 | 503.755 | తాటాకు వంట షెడ్ , మట్టి గేద | — |
| 61 | గ్రామ కంఠం | కోళ్ల కృష్ణార్జున రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి | మెరక | 1-13 | 176.530 | ACC షెడ్ , గేదలు | — |
| 62 | గ్రామ కంఠం | గడ్డి దుర్గా ప్రసాద్ భార్య వెంకట రత్నం | మెరక | 1/60 | 205.377 | తాటాకు వంట షెడ్ , వెదురు దాపు గేదలు , ఎక్ట్రర్నల్ ఫ్లోరింగ్ | — |
| 63 | గ్రామ కంఠం | గుజ్జరావు మోహన రాజు తండ్రి పొట్టియా రమ్మయ్య<br>గడ్డి రవు సర్వ ప్రకంతి | మెరక | 1-59 | 1913.5704 | రేకుల షెడ్, గ్రానైట్ ఫ్లోర్, ACC పెనక, గేదలు, గ్రానైట్ ఫ్లోర్, తాటాకు ఇల్లు, అటక, పశువుల పాక, సిసి ఫ్లోరింగ్, సిసి ఫ్లోరింగ్, సిసి ఫ్లోరింగ్ | , జామ-1, మామిడి-1, సపోటా-1, ఆరంజ్-1, టేకు-6 |
| 64 | గ్రామ కంఠం | పలివెల వెంకట కృష్ణ రావు తండ్రి సీతారామయ్య (లేట్) | మెరక | 2-53 | 196.335 | తాటాకు ఇల్లు , బిఎం విత్ సిఎం , సిసి ఫ్లోరింగ్ | — |
| 65 | గ్రామ కంఠం | చిక్క వెంకట రమణ తండ్రి వెంకటేశ్వర్లు | మెరక | 1-180 | 96.876 | తాటాకు ఇల్లు , మట్టి గేదలు , అటక | — |
| 66 | గ్రామ కంఠం | కమ్మచిచ్చు వెంకటేశ్వర్లు తండ్రి సీతయ్య | మెరక | 1-17 | 675.871 | తాటాకు హౌస్ , మట్టి గేదలు , అటక , సిసి , తాటాకు పెనక , కిచెన్ షెడ్ | మామిడి -2, జామ, సీతా ఫలం |
| 67 | గ్రామ కంఠం | బావి వెంకన్న బాబు తండ్రి రాఘవ చారి | మెరక | 1-100 | 187.724 | ఏసిసి , ఏసిసి పెనక , గేదలు | — |

బొగ్గు గనులు , ఇనుప రాయి , పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విష ఫలితాలను లక్షలు, కోట్ల మంది ప్రజలు అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# పోలవరానికి మోక్షమెప్పుడు?


ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలపంట లక్షలాది ఎకరాల సాగునీరుతోపాటు మరెన్నో ప్రాంతాలకు తాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు ఏ ముహూర్తాన శ్రీకారం చుట్టారోకానీ అన్నీ అడ్డంకులే. ప్రారంభించినప్పటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉంది. దాన్ని అధిగమించేసరికి మరొక అడ్డంకి. ఇలా అడ్డంకుల మీద అడ్డంకులు దాటుకుంటూముందుకు వెళ్తున్నా అడ్డంకులు ఆగడం లేదు. ఇలా దశాబ్దాల తరబడి ఆటంకాలతో నత్తనడక నడుస్తున్నది. ఈ అడ్డంకులు దాటుకొని ఎప్పటికి పూర్తవుతుందో ఇతిమిథంగా తెలియని పరిస్థితి. కేంద్రానికి కూడా ఈ విషయంలో పూర్తి స్పష్టత లేదని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. కానీ ఆనాటి నుండి ఏదోఒక అడ్డంకి వస్తూనేఉన్నది. ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్లరూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కరం, ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదని అనుకున్నారు. పోలవరం ఆయకట్టులోని దాదాపు ఏడులక్షల ఇరవైవేల ఎకరాల్లో పుష్కరం, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరుఅందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టి ఆగమేఘాలపై పూర్తి చేశారు. పోలవరం నిర్మాణం పరిశీలనలో ఉన్నప్పుడు ఆ రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ఏమాత్రం సమంజసం కాదని ఇంజినీరింగ్ అధికారులు అప్పట్లో స్పష్టంగానే చెప్పారు. పోలవరం నిర్మాణం జరిగి ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించే పరిస్థితులు ఈ రెండుఎత్తిపోతల పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని అప్పట్లో ఇంజినీర్లు వాదించారు. కానీ కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరి అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పోలవరం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఆనాటి పాలకులు ఆ రెండు ఎత్తిపోతల పథకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇందుకు రాజకీయాలు కూడా పెద్ద కారణంగా చెప్పొచ్చు. తెలంగాణలో దేవాదుల ఎత్తిపోతల పథకం చేపడుతున్నాం కనుక అక్కడ ఆంధ్రప్రాంతాల్లో ఈ రెండు ఎత్తిపోతల పథకాలు చేపట్టకపోతే ప్రాంతీయ విబేధాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని, పాలకులను భయపెట్టి భంగపడి వీటిని మంజూరు చేయించారు. ఇందులో కొందరు కాంట్రాక్టర్ల హస్తం కూడా ఉందని చెప్పొచ్చు. అంతటితో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. కానీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరానికి మళ్లీ ప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు దాటించారు. ఢిల్లీలో తనశక్తియుక్తులు అన్నీ ఉపయోగించి అనుమతులు తెచ్చారు. అప్పుడూ, ఇప్పుడు ప్రధానంగా ఉన్నది ముంపు సమస్యే. ఆ ముంపులో నష్టపోతున్నది ఎక్కువగా గిరిజనులే. మామూలు పౌరుల జీవనానికి, గిరిజనులజీవనానికి చాలా తేడాఉన్నది. తొంభైశాతంపైగా నిరక్షరాస్యులు. అమాయకత్వం మూర్తీభవించిన అడవి బిడ్డలు. అడవితోనే వారి జీవనం పెనవేసుకుపోయింది. తరతరాలుగా ఆ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆ ప్రదేశాలను వదిలి ఎక్కడికో వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోవడం అంటే ఒడ్డుకు విసిరివేసిన చేపపిల్లల వలే విలవిల్లాడిపోతారు. మన రాష్ట్రాలకు సంబంధించేకాదు ఈ సమస్య. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉంది. దేశంలో అత్యధికభూమి ముంపునకు గురయ్యేది, నిరాశ్రయులయ్యేది ఇక్కడే. దాదాపు మూడువందల డెబ్బైమూడు గ్రామాలకుపైగా లక్షాఐదువేల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటి వరకు పదిహేను, ఇరవై వేల కుటుంబాలకంటే పునరావాసం పూర్తికాలేదనే చెప్పొచ్చు. వీరు కోల్పోయిన భూమికి పరిహారంగా గిరిజనులకు ప్రత్యామ్నాయభూమి ఇవ్వడంతోపాటు పునరావాసకాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. పునరావాస కాలనీలకు దాదాపు తొమ్మిదివేల ఎకరాలకుపైగా భూమిని సేకరించాల్సి ఉండగా సగం కూడా పూర్తయినట్లు లేదు. ఇక భూసేకరణ పునరావాసానికి దాదాపు ముప్పైఐదువేలకోట్ల రూపాయలు అంచనా వేస్తే ఇప్పటివరకు పదివేల కోట్లకు కూడా మించలేదనే చెప్పొచ్చు. 2022లోగా అన్ని పూర్తి చేసి ప్రాజెక్టునుండి నీటి విడుదల చేస్తామనేమాటలు కాగితాలకే పరిమితమైపోయాయి. మరొకపక్క ప్రాజెక్టునిర్మాణ వ్యయం కూడా పెరిగిపోతున్నది. కేంద్రవనరుల మంత్రిత్వ శాఖ 2017-18 ధరలప్రకారం ఆమోదం తెలిపిన యాభైఐదువేల ఆరువందలయాభైఆరు కోట్లతోపాటు 2013-14 ధరలప్రకారం ముప్పైవేల ఏడువందల పెద్దనిమిది కోట్లకు సంబంధించిన వివరాలను కూడా కేంద్రం పంపింది. ఈ అంచనాలను పరిశీలించడానికి కేంద్ర ఆర్థికశాఖ మరొక కమిటీని నియమించింది. ఈ కమిటీ 2017-18 ధరలను నలభైఏడువేల కోట్లకుతగ్గించింది. తాగునీటి సరఫరా, విద్యుత్ బ్లాక్ నిర్మాణానికి అయ్యేఖర్చును వేరు చేశారు. మొత్తానికి ఇలా వ్యయ అంచనాలను తగ్గిస్తూ కేంద్రం చర్యలు తీసుకుంటుండడంతో ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకలో పడింది. దీనికితోడు మొన్నటి వర్షాలుకూడా ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకాలేకాదు నష్టాలు కూడా కలిగించాయి. ఇదే పరిస్థితికొనసాగితే పోలవరం నిర్మాణం మరోదశాబ్దం పట్టే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విభజన చట్టంప్రకారం కేంద్రం చొరవ తీసుకొని ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులుకేటాయించడమే కాదు ముంపునీటి సమస్యను మూడురాష్ట్రాల ప్రతినిధులతో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయంతీసుకొనిప్రాజెక్టును పూర్తిచేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

# ప్రజావాక్కు



### గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానికసంస్థల బకాయినిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు, సాగునీరు, ఉపాధిసక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణరైతులు, రైతు కూలీలు పట్టణబాట పట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి. ఇక పట్టణాలు, నగరాలు వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల, వాయు, కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు కొత్తగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో పౌర సేవలను సక్రమంగా అందించలేక స్థానిక యంత్రాంగాలు సతమతమవుతున్నాయి. ఇకనైనాఅసంపూర్తిగా మిగిలిపోయినహంద్రినీవా, నగరి కాలేరు, వెలుగొండ, అన్నమయ్యవంటి చిన్న తరహా నీటి ప్రాజెక్టులనైనా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-తిరుమలశెట్టి, సాంబశివరావు, నరసరావుపేట

### కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి మోక్షమెప్పుడు?

కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనకు ఇప్పటికి 43 సంవత్సరాలు గడిచినా దానికి మోక్షం లభించకపోవడం బాధాకం. కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని1980లోనే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ వాగ్దానం చేశారు. తర్వాత 14 ఏపి పునర్విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచినా ఇప్పటికీఏఒక్క బడ్జెట్‌లోఆమోదం లభించలేదు. విభజన చట్టంలోని హామీలను ఆరునెలల్లోపు అమలుచేయాల్సి ఉండగా రాజకీయ కారణాలవలన కేంద్రం పక్కన పడేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచిత్రంగా 2021 జూన్ నెలలో ఇప్పుడున్న కోచ్ ఫ్యాక్టరీలతోనే దేశ అవసరాలు తీరుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసాలేకుండాపోయింది. ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలు కూడా డబ్బులున్నవారి కోసమే అన్నట్టుగా ఉంది. తమది పేదలపార్టీ అంటారు. చేస్తున్న పనులేమో ధనవంతుల కోసమే అన్నట్టుగా ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### కరోనా మింగిన విద్యాప్రమాణాలు

మనదేశంలో ప్రాథమిక విద్యాప్రమాణాలపై ఎప్పటికప్పుడు సర్వే చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ప్రథమ్ తాజాగా విడుదల చేసిన తాజా గణాంకాలు విద్యపై కరోనా దెబ్బ ఎంతబలంగా ఉందో తెలియచేస్తున్నాయి. రెండేళ్ల తర్వాత ఆరు వందల జిల్లాల్లో ఏడు లక్షల మంది విద్యార్థుల్ని పరిశీలించి తయారు చేసిన ఆ నివేదిక ప్రకారం విద్యార్థుల్లో అభ్యసనం, గణితంలో ప్రతిభా సామర్థ్యాలు దశాబ్దకాలం నాటి స్థితికి దిగజారి వెనుకబడ్డాయి. రెండేళ్లు కరోనా కారణంగా మూతపడిన బడులు, అటకెక్కిన చదువులుఈదుస్థితికి కారణం. అయితే విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పెరగడం శుభసూచకం. ఇప్పుడు అన్ని రాష్ట్రప్రభుత్వాలూ విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి. కోల్పోయిన విద్యాప్రమాణాలు త్వరగా సాధించేందుకు ప్రమాణాలు పెరిగేటందుకు కృషి చేయాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### డిగ్రీ తర్వాత నేరుగా పిహెచ్‌డి!

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఇక నుండి పిహెచ్‌డిలో ప్రవేశం పొందవచ్చని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రకటించింది. అయితే సంప్రదాయ కోర్సులైన బి.ఎ. బి.కామ్, బియస్సీ లాంటి డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వారికి ఈ అవకాశం ఉందా? లేదా? యూజీసీ ప్రకటించిన దాంట్లో దీని ప్రస్తావన లేదు. పిహెచ్‌డి కార్యక్రమాన్ని లోపరహితంగా తయారు చేయాల్సిన బాధ్యత యూజీసీ అధికారులపై ఉంది. యూజీసీ ప్రకటించిన దానిప్రకారం బిఈ, బిటెక్, ఆనర్స్ గ్రీ, బీ ఫార్మసీ, ఫార్మా-డీ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థులు పీజీతో నిమిత్తం లేకుండానే పిహెచ్‌డికోర్సుల్లో చేరేందుకుఅర్హులని ప్రకటించింది. అయితే పీజి లేకుండా పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు లెక్చరర్ పోస్టుకుఅర్హులేనా? అన్న విషయం కూడాయూజీసీ అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

### అన్నారంలో బస్టాండ్ నిర్మించాలి

వరంగల్ జిల్లా పార్వతీగిరి మండలంలో అన్నారం గ్రామంలో ఉన్న దర్గా దర్శనంకోసం ప్రతిరోజు ప్రయాణికులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వస్తుంటారు. ప్రయాణికుల, యాత్రికుల, భక్తుల, సౌకర్యార్థం అన్నారంలో తప్పనిసరిగా బస్టాండ్ నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడి నుండి బస్సులు వరంగల్, వర్ధన్నపేట, తొర్రూర్, నర్సంపేట, బస్సుడిపోలకు వివిధమండలాలు వివిధ గ్రామాలనుండినడుస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోర్టులు ప్రాంతీయ భాషల్లోనే నడవాలి..

**జిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్ తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం, రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహన ఉండాలి.**



తడకమళ్ల మురళీధర్

ప్రామిసరీ నోటు విలువ మూడేళ్లు మాత్రమే ఉంటుంది. అంటే అప్పు పత్రం మీద రాసిన డబ్బు వడ్డీతో సహా తిరిగి చెల్లించకపోతే డబ్బు రాబట్టుకోవడానికి మూడేళ్లలోపుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. ఒక్క రోజు ఆలస్యమైనా దావా వేసే హక్కు కోల్పోతారు. ఒకవేళ గడువు చివరి రోజు న్యాయస్థానానికి అధికారిక సెలవు లేదా వేసవి కాలం సెలవులు లాంటివి ఉన్నట్లయితే తదుపరి పనిదినం రోజు దావా వేసుకునే అవకాశం ఉంది. ప్రామిసరీ నోటు రాసి ఇచ్చిన మూడేళ్లలోపు కొంత డబ్బు చెల్లించినట్లయితే మిగతా డబ్బు రాబట్టుకోవడానికి ఆ తేదీ నుండి మరో మూడేళ్ల గడువు లోపుగా దావా వేసుకోవచ్చు. డబ్బు రాబట్టుకోవడానికి విధిగా లాయర్ ద్వారా మాత్రమే నోటీసు పంపించాల్సిన అవసరం లేదు. డబ్బిచ్చిన వ్యక్తి స్వయంగా కూడా రాతపూర్వక నోటీసు పంపవచ్చు. మౌఖికంగా అడిగిన దానికి బలమైన సాక్ష్యం ఉండదు కాబట్టి రాతపూర్వక నోటీసు పంపటం ఉత్తమం. అడిగే వడ్డీ సహేతుకంగా ఉండాలి. చెక్కు ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన అప్పును కూడా ఇదే విధంగా రాబట్టుకోవచ్చు. తిరిగి చెల్లించవలసిన అప్పు చెక్కు రూపేణ ఇస్తే, ఆ చెక్కు బౌన్స్ అయినట్లయితే ముప్పైరోజుల్లో ఆ విషయం తెలియచేస్తూ అప్పు చెల్లించాలని నోటీసు ఇవ్వాలి. నోటీసు ముట్టిన 15రోజుల్లో అప్పు చెల్లించకపోతే మరో నెల లోపుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్రకారం క్రిమినల్ కేసు వేసుకోవచ్చు. దానితోపాటు చెల్లించిన అప్పు రాబట్టుకోవడానికి వ్యాజ్యం కూడా వేసుకోవచ్చు. ఏళ్లకొద్దీ ఒకరికే ఇల్లు అద్దెకిచ్చినా, ఏళ్ల కొద్ది ఒకరికే భూమిని కౌలుకిచ్చినా, కిరాయిదారు లేదా కౌలుదారు శాశ్వతంగా యజమాని అవుతాడనే అపోహ చాలా మందిలో ఉంది. ఇటువంటి సందర్భంలో యజమానికి ఉన్నటువంటి యాజమాన్య హక్కులపై పూర్తి భరోసా ఉంటుంది. రాజు కంటే మొండి గొప్ప అనే సూక్తి పాటించి కిరాయిదారు లేదా కౌలుదారు మొండికేస్తే దావా వేసుకోవాలనేది వేరు విషయం. ప్రతి వ్యాజ్యానికి వేర్వేరు కాలపరిమితి విధిస్తూ చట్టాలు చేయబడ్డాయి. చట్టం నిర్ణయించిన కాల పరిమితిలోగా వ్యాజ్యం వేయకపోతే శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. భూమిలో హక్కు నిర్ణయ దావా, అక్రమ స్వాధీనంలో ఉన్న భూస్వాధీన దావా, మోటార్ వాహన ప్రమాదానికి బీమా కంపెనీ నుండి నష్ట పరిహారం కోరేదావా, చికిత్సలో డాక్టర్ల నిర్లక్ష్యానికి పరిహారంకోసం వ్యాజ్యం, భార్యాభర్తల వైవాహిక జీవితానికి సంబంధించిన వ్యాజ్యం ఇలా ప్రతి దానికి కాల పరిమితి విధించబడింది. ఈ విషయాల్లో ప్రజలకు కనీస అవగాహన కల్పించడం కోసమే



దేశంలోని ప్రతిజిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తి తన పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లోని వాడవాడ సందర్శించి, ముందుగా ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక న్యాయవాదులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచులు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో న్యాయసేవాధికార సంస్థలచట్టానికి అనుగుణంగా న్యాయ అవగాహన సదస్సులు విరివిగా నిర్వహించి, ప్రజలకు న్యాయపరమైన విషయాలను తెలియచేయడమే కాకుండా, ఇతర శాఖలలో వారు ఎదుర్కొనే సమస్యలను రాతపూర్వకంగా తీసుకొని, పరిష్కారానికి దోహదపడుతున్నారు. న్యాయమూర్తులు లేదా న్యాయవాదుల కోసం కాకుండా కక్షిదారులను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయబడ్డాయి. అయితే కొన్నిసార్లు పార్లమెంటు, శాసనసభల్లో సరైన చర్చ జరగకుండానే రాత్రికిరాత్రే హడావిడిగా చేసే చట్టాలు కోర్టుల న్యాయసమీక్షలో వీగిపోతున్నాయి. అవసరమైతే చేయబోయే చట్టం ముసాయిదాను నిపుణుల అభిప్రాయం కోరుతూ పబ్లిక్ డొమైన్‌కు విడుదల చేయాలి. బాధితులు చట్టాలు కల్పించిన హక్కును నిర్భయంగా వినియోగించుకున్న నాడే ప్రజల్లో చట్టాలపై అవగాహన ఉన్నట్లు భావించవచ్చు. ఊహాజనితమైన కేసులు వేసే వారి పనిని కోర్టులే దండిస్తాయి. జిల్లా, తాలూకాస్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రొసీడింగ్స్ తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం, రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహనఉండాలి. పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీ విద్యార్థులను కోర్టు ముందస్తు అనుమతితో అక్కడి కార్యకలాపాలను వీక్షించేందుకు తీసుకెళితే వారితోపాటు ఉపాధ్యాయులకు చట్టం-న్యాయం అనే విషయాలపై కొంత పరిణతి పెరుగుతుంది. ఇదే రీతిన శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తే యువతకు రాజ్యాంగ విలువలు అంటే ఏమిటోతెలుస్తుంది. ఓటేసి తామెన్నుకున్న నాయకుల పనితీరు గ్రహించి భవిష్యత్తులో మంచి ప్రజా నాయకులుగా ఎదిగే ఆస్కారం ఉంది. విద్యార్థినీ విద్యార్థులు, యువత, సామాన్య కక్షిదారులు చట్టాలను లోతుగా అర్థం చేసుకునే రీతిలో కోర్టుల్లో ప్రాంతీయ భాషలకే ప్రాధాన్యతనిచ్చే చర్యలు చేపట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితమే కోర్టు కార్యకలాపాల్లో తెలుగును అమలు చేయాలంటూ విడుదలచేసిన రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు వివిధ కారణాల చేత అమలుకు నోచుకోలేదు. ముందుగా ఆంగ్లంలో ఉన్న చట్టాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేసేచర్యలు యుద్ధప్రాతిపదికనఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. సామాన్యకక్షిదారులే కాకుండా జూనియర్ న్యాయవాదులుకూడా ఆంగ్లంలో ఉన్నటువంటి చట్టాలను గ్రహించుటలో ఇబ్బందిపడుతున్నారనే వాస్తవాన్ని కాదనలేం. పౌరులు ముందుడుగు వేయాలంటే ప్రభుత్వాల చేయూత అవసరం. ●

(రచయిత: విశ్రాంత జిల్లా న్యాయమూర్తి)

# పతనం అంచున పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ

శ్రీరామ్

నాడు అఖండ భారతావనిలో భాగమై నేడు 24కోట్ల జనాభాతో ప్రపంచంలో ఐదవ అత్యధిక జనాభాగల దేశం పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి జారుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. ఆసియా ఖండంలో శ్రీలంక అఫ్ఘానిస్థాన్‌ల తర్వాత అత్యంత తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్నిఎదుర్కొంటూ అంతర్జాతీయ సహకారం కోసం పాకిస్థాన్ ఆశగా ఎదురుచూస్తుంది. భారతదేశం కంటే ఒక రోజు ముందుగా బ్రిటిష్ వారు నుండి స్వాతంత్ర్యం పొందిన పాకిస్థాన్ ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కానీ భారత్ మాత్రం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థికవ్యవస్థగా ఎదిగి విశ్వగురువుగా ప్రపంచంలో అడుగులువేస్తూ తన ప్రస్థానాన్ని బలోపేతం చేసుకుంటుంటే పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాద స్థావరంగామారి రాజకీయ అస్థిరతతో అవినీతితో దివాలా తీసిన ఆర్థికవ్యవస్థతో దేశ ప్రజలకు కనీస అవసరాలుకూడా కల్పించలేని దేశంగా ఆర్థికసంక్షోభంలోకి కూరుకుపోతున్న ఛాయలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. భారత ఉపఖండంలో శ్రీలంక ఆర్థికసంక్షోభాన్ని మరువక ముందే మరొకదేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని విలవిల్లాడుతున్నట్లుగా కనిపిస్తుంది. రోజురోజుకీ అడుగంటిపోతున్న విదేశీ మారక ద్రవ్యనిల్వలు వేగంగా పతనమవుతున్న పాకిస్థాన్ రూపాయి విలువ హైపర్ ఇన్‌ఫ్లేషన్‌తో ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగి విదేశీ రుణభారంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం దిశగా పయనిస్తుంది. గత యేడాది 16.6 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారక ద్రవ్య నిలువలు ప్రస్తుతం 5.6 బిలియన్ డాలర్లకు చేరుకొని మూడు వారాల దిగుమతులకు మాత్రమే సరిపోయే స్థాయికి విదేశీ మారకద్రవ్య నిల్వలు పడిపోవడంతో గ్యాస్‌పెట్రోలియం ఇంధన వంటనూనెలు లాంటివస్తువులను దిగుమతి చేసుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది. దేశంలో ద్రవ్యోల్బణం 42 శాతానికి చేరుకోవడంతో వంటనూనెలు గోధుమపిండి, నెయ్యి లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగిపోతున్నాయి. వంటనూనెలను అత్యవసర వస్తువుల జాబితా నుండి తొలగించారు. ప్రస్తుతం వివిధ వస్తువులపైన ఇచ్చేటటువంటి సబ్సిడీలు తొలగించడం వలన వినియోగ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సబ్సిడీపైన ప్రభుత్వం ఇచ్చేగోధుమపిండి కోసం ప్రజలు పడిగాపులు కాయడమేకాదు మరికొన్ని చోట్ల తొక్కిసలాటలు కూడా జరుగుతున్న ఉదంతాలు పాకిస్థాన్‌లో కనపడుతున్నాయి. పాకిస్థాన్‌లో ఒకవైపు ఆర్థికసంక్షేమం మరొకవైపు ఆహారసంక్షోభం భవిష్యత్తులో తలెత్తే అవకాశం కనబడుతుంది. రష్యా నుండి నాలుగులక్షల 50వేల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవడంవలన ఆహారసంక్షోభాన్ని అధిగమిస్తామని పాకిస్థాన్ భావిస్తుంది. కానీ రాబోయే రంజాన్ మాసం నాటికి ఆహారకొరత పాకిస్థాన్‌లో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. డాలర్‌తో పాకిస్థాన్ రూపాయి మారకం విలువ 227 రూపాయలుగా రూపాయి విలువ పడిపోవవడం వలన దిగుమతులపై తీవ్రప్రభావం చూపెడుతుంది. ఇంధనం, పెట్రోలు, గ్యాస్ లాంటి కీలకమైన వినియోగ వస్తువులను దిగుమతి చేసుకోవడానికి విదేశీ మారక ద్రవ్యనిల్వలు అడుగంటిపోవడం వలన పాకిస్థాన్ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలకు ఉపక్రమించింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా రాత్రి ఎనిమినిదిన్నరగంటలకే మార్కెట్ల మూసివేత పది గంటలకే రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాల్‌ల మూసివేత లాంటి చర్యలు చేపట్టిందంటే పాకిస్థాన్‌లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2021 నాటికి పాకిస్థాన్ అప్పులు29 లక్షల 51వేల కోట్ల రూపాయలకి చేరుకోవడం వలన అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి మిత్ర దేశాలనుండి కొత్త అప్పులు పుట్టని స్థితిలోకి పాకిస్థాన్ వెళ్లిపోవడం వలన ప్రస్తుత పరిస్థితి నుండి గట్టెక్కే అన్ని మార్గాలు మూసుకుపోయినట్లుగానే కనబడుతుంది. ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి ద్రవ్యసంస్థలు అప్పు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. పాకిస్థాన్‌లో ఏర్పడిన పౌరప్రభుత్వాలున్నీ సైన్యం చెప్పుచేతల్లో వారి దయాదక్షిణ్యాలపైన ఆధారపడిపనిచేయడం వలనరాజకీయ అస్థిరత మూలంగా పాకిస్థాన్ భారీమూల్యాన్ని చెల్లించుకున్నట్లుగా కనిపిస్తుంది. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి నెట్టబడుతుంటే ప్రధానమంత్రి పదవిని కాపాడుకోవడానికి మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి రావడానికి, ప్రస్తుత ప్రధానమంత్రి షాబాష్ షరీఫ్ రాజకీయాలలో మునిగి తేలడం కూడా పాకిస్థాన్ ప్రస్తుత స్థితికి కారణంగానే భావించాలి. పాకిస్థాన్ పాలకుల అవినీతి కూడా పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థని పెద్దఎత్తున దెబ్బతీసింది అనేచెప్పాలి. పాకిస్థాన్ పాలకులు పాకిస్థాన్‌ని ఉగ్రవాదస్థావరంగా మార్చడం అఫ్ఘాన్‌పరిణామాలు ప్రతికూలంగా మారటం, కాశ్మీర్ ఉగ్రవాద ప్రేరిత కార్యకలాపాలకు ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం, భారత్ నుండి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉంది అనేక అపోహలతో రక్షణ రంగంపై అవసరానికి మించి బడ్జెట్‌లో ఖర్చు చేయడం, చైనా నుండి పెద్ద ఎత్తున అప్పులు తీసుకోవడంతో పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ తీవ్రసంక్షోభం లోకి నెట్టివేయబడింది అనేచెప్పాలి. ఇప్పటికైనా పాకిస్థాన్ పాల కులు భారత్‌పై తమ గుడ్డి వ్యతిరేకతను పక్కనపెట్టి భారత్‌తో వ్యాపార రక్షణశాంతి ఆర్థికపరమైన దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకుంటే పాకిస్థాన్‌కి అంతర్జాతీయంగా కలిసివచ్చే అంశమే. ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి చెప్పి ప్రపంచ ఆర్థికవ్యవస్థతో స్నేహ సంబంధాలు మెరుగుపరచకపోతే పాకిస్థాన్ మరింత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. పాకిస్థాన్ ప్రస్తుతం సంక్షోభంనుండి బయటపడటానికి 30బిలియన్‌డాలర్లు

# బయ్యారం ఉక్కు-విభజన చట్టం ఇచ్చిన హక్కు

గౌని ఐలయ్య

రాష్ట్రమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 12.1.2023న జిందాల్ యండి సజ్జన్ జిందాల్‌తో సమావేశమై బయ్యారంలో ఉక్కు పరిశ్రమను పెట్టమని ఆ సంస్థను ఆహ్వానించి, కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టబోమని తెగేసి చెప్పిన తర్వాత కెటిఆర్ స్వయంగా జిందాల్ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మరీ కేంద్రం ముందుకు రానందున మీరైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టండని కోరటంతో వారు తెలంగాణ ప్రభుత్వ పనితీరును తెగపొగిడి సానుకూలంగా స్పందించారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజన చట్టాలను ఉల్లంఘించిన జిందాల్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఎలా పెడుతుంది? పెడితే ఆ పరిశ్రమ వల్ల ఈ ప్రాంత ప్రజలకు, ఆదివాసీలకు, గిరిజనులకు కలిగే లాభమేమిటి? స్పష్టం చేయాల్సిన బాధ్యత కెటిఆర్‌పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. గతంలో బయ్యారం ఉక్కును రక్షణ ప్రైవేట్ స్టీల్స్‌కు కేటాయిస్తే ఈ ప్రాంతప్రజలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు. ప్రైవేట్ పరిశ్రమ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, జాతి సంపదను దోచుకెళతారని తెలంగాణలో పెద్దఎత్తున ఉద్యమాలు పెల్లుబుకటంతో నాటి రోశయ్య ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఆనాడు ఈ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ కూడా పాల్గొన్నది. ఇదే టిఆర్ఎస్ నేడు అధికారంలో ఉండి బయ్యారం ఉక్కును జిందాల్‌కు కట్టబెట్టడానికి పూనుకొంటున్నది. జిందాల్ దేశంలోనే పెద్ద కార్పొరేట్ కంపెనీ. అలాంటి జిందాల్ ప్రైవేట్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెడితే ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీఉండదు. ప్రైవేట్ కంపెనీలో గిరిజనులకు, స్థానికులకు ఉద్యోగాలు లభించవు. రిజర్వేషన్లు అమలుకావు. అసలు ప్రైవేట్ పరిశ్రమలు షెడ్యూల్డ్ ఏరియా అయిన బయ్యారంలో పెట్టడానికి రాజ్యాంగం అంగీకరించదు. జిందాల్‌కిస్తే పరిశ్రమ షెడ్యూల్ ఏరియా అయిన బయ్యారం పరిసరాల్లో ఉండదు. ఇక్కడి ఖనిజాన్ని వారు ఎక్కడోపెట్టే పరిశ్రమకు తరలిస్తారు. దీనివలన ప్రజలకు వీసమెత్తు ప్రయోజనం ఉండదు. ఈ విషయాలన్నీ కెటిఆర్‌కు, బిఆర్ఎస్‌పార్టీకి తెలియక కాదు. తెలిసి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రైవేట్ వాళ్లను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రజలు రక్షణ, ఆమోద కంపెనీలను వద్దన్నది జిందాల్‌కు కట్టబెట్టడానికి ఎంతమాత్రం కాదు. అసలు బయ్యారం ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని, అందుకే ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావటం లేదని, ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం చెబుతూవచ్చింది. ఈ కారణం వల్లనే బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పరిశ్రమకు పనికిరాని ఖనిజం జిందాల్‌కెలా పనికొస్తుంది? ఖనిజంలో నాణ్యత ఉండబట్టే లాభాలే ధ్యేయంగా



పనిచేసే కార్పొరేట్ కంపెనీ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకొస్తుందనేది వాస్తవం. బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను పెడతామని 2014 విభజన చట్టంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిదేళ్లు సాగదీసి ఖనిజంలో నాణ్యత లేనందున బయ్యారంలో ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ పెట్టలేమని తేల్చిచెప్పింది. విశాఖ ఉక్కులాంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను తెగనమ్ముతున్న బిజెపి కొత్తగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి సిద్ధంగా లేదని అందరికీ తెలిసిందే. కాని బిఆర్ఎస్ పార్టీని పెట్టి దేశవ్యాప్తంగా బిజెపికి ప్రత్యామ్నాయంగా నిలబడతామంటున్న కెసిఆర్ గారు విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంతో పోరాడటానికి పూనుకోలేదు. కనీసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదు. పైపై ప్రకటనలు, రాజకీయ దీక్షలుతప్ప బయ్యారం ఉక్కుపై కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. కేంద్రం ఉక్కు పరిశ్రమపెట్టలేమన్నదే తడవుగా ప్రైవేట్ జిందాల్ కంపెనీకి ఇవ్వచూపడం బిఆర్ఎస్ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనం. కెసిఆర్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో నాలుగులక్షల కోట్ల అప్పులు తెచ్చింది. లక్షాపదివేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, 60వేల కోట్లతో మిషన్ భగీరథలాంటి ప్రజలు అడగని పథకాలను తెచ్చిన ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ప్రభుత్వ ఉక్కుపరిశ్రమను పెట్టడం సాధ్యంకానిదేమీ కాదు. ప్రభుత్వ ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అన్నివనరులూ ఇక్కడఉన్నాయి. విశాఖ స్టీల్స్‌కంటే ఎక్కువ లాభాలుగడించే అవకాశాలు, అనుకూలతలున్నాయి. ప్రభుత్వ పరిశ్రమ అయితేనే బయ్యారంలో పెట్టడానికిగాని ఆదివాసీ, గిరిజన, స్థానికులకు, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వచ్చిన లాభాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 2015లోనే సెయిల్ ముందుకురాకపోతే జిందాల్‌కిస్తామని కెసిఆర్ చెప్పిన మాటను ఇప్పుడు కెటిఆర్ అమలు చేయనున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు ఆమోదించరు. జిందాల్‌కివ్వటం వలన పార్టీకి లాభం ఉండవచ్చు కాని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇది దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే నిర్ణయం తప్ప వేరుకాదు. బయ్యారం ఉక్కు ఎవరి భిక్షకాదు. సుదీర్ఘపోరాటాలతో విభజన చట్టంలోని 13వక్లాజు ద్వారా సాధించుకొన్న హక్కు. దానిని ప్రభుత్వాలు అమలు చేయకపోతే అందుకోసం పోరాడాలి. నిన్నటిదాకా రాష్ట్ర ప్రభుత్వమే వనరులు సమకూర్చటం లేదని కేంద్రం, కేంద్రమే ముందుకు రావడం లేదని రాష్ట్రం దొంగాట ఆడి ఇప్పుడు ఇద్దరూ ప్రజలనోట్లో మట్టికొట్టి బయ్యారం ఉక్కును కార్పొరేట్‌కు కట్టబెట్ట చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్వతహాగా బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టే పరిస్థితి లేకపోతే వదిలేయండి. భవిష్యత్తులోనైనా ప్రజల ప్రభుత్వ పరిశ్రమకోసం పోరాడి సాధించుకోవడానికి అవకాశం మిగిలి ఉంటుంది. అంతేతప్ప మీ స్వప్రయోజనాల కోసం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా నిర్ణయం తీసుకకండి. ●

(రచయిత: కన్వీనర్ బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కమిటీ)

# సిఆర్పీలకు జీతాలు పెంపుదలకు కృషిచేస్తా

**గుంటూరు జనవరి 23, ప్రభాతవార్త :** సమగ్రశిక్షలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు జీతాలు పెంపుదలకు కృషిచేస్తానని ఏపిజీఈఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి చెప్పారు. స్థానిక ఉర్ధూబాయిస్ హైస్కూల్లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల సిఆర్పి మిత్రుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సమావే



శానికి ఏపి సిఆర్‌పిడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు ఖాశీం వలి అధ్యక్షత వహించారు. సమావేశంలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సీఆర్‌పిలకు ఉద్యోగ భద్రతకోసం కృషిచేస్తామన్నారు. సిఆర్‌పి ల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, వారి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నిర్దిష్టమైన జాబ్‌చార్ట్ ఇచ్చేలా చూస్తామన్నారు. కరోనా సమయంలో చనిపోయిన సిఆర్‌పి మిత్రులు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఏపి సిఆర్‌పిడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్ ఏపిజీఈఎఫ్ రాష్ట్ర నాయకులు మురికిపూడి దేవపాల్, అలవల అరుణ్ భాస్కర్‌రెడ్డి, ఎస్ రామకృష్ణ, కోన దేవదాసు, ఏపిసిఆర్‌పిడబ్ల్యూఏ రాష్ట్ర నాయకులు, సరళకుమారి, వేణుగోపాల్, సుధాకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా సీఆర్పి మిత్రులు, పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభావితం చేయగలిగే శక్తి గురువులదే

**గుంటూరు విద్య, జనవరి 23, ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో అంతర్గత శక్తులను ప్రభావితం చేయగలిగే మహత్తర శక్తి గురువులదేనని సిఐడి ఎస్పీ కెజివి సరిత పేర్కొన్నారు. ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం "విద్యార్థులు వారి భవిత - దశ దిశ, తల్లిదండ్రుల బాధ్యత" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎస్పీ సరిత మాట్లాడుతూ సృష్టిని నడిపిస్తున్న శక్తిగల భగవంతుడు మాదిరిగా గురువుకు విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే శక్తి ఉందన్నారు. రేపటి దేశ భవిష్యత్తు మార్చగలిగే శక్తి ఉన్న పౌరులుగా



విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాత్ర ఎంతో కీలకమన్నారు. తినడానికి తిండిలేని పరిస్థితుల నుంచి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిష్టించిన డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం తన గురువు వేసిన పునాది వలనే దేశ ప్రగతికి దిశ, దశ చూపారని అన్నారు. విద్యార్థులందరు దేశానికి విత్తనం వంటి వారని, దేశంలో 40శాతం జనాభా విద్యార్థులేనని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు, డైరెక్టర్ మేకల శేషకుమారి, ప్రిన్సిపాల్ కళ్యాణి, హెచ్ఎం మీనాక్షి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి శాప్ లీగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో విజేతలు

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 23, ప్రభాతవార్త :**

ఏపి క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి శాప్ లీగ్ టేబుల్ టెన్నిస్ పోటీలు స్థానిక బి.ఆర్.స్టేడియంలో సోమవారం నిర్వహించారు. పోటీల్లో అండర్ 13,17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి జాయ్, ప్రిన్సిపాల్, శేషగిరిబాబు, డెకథ్లాన్ జోనల్ మేనేజర్, పి.వెంకట నారాయణ, నరసింహారెడ్డి స్పోర్ట్స్ ఆఫీసర్ ముఖ్యఅతిధులుగా విచ్చేసి పోటీలను ప్రారంబించారు.

**బాలురుల్లో విజేతల :** అండర్ -13 విభాగంలో మొదటి బహుమతి కె.దిలీప్ (ఎన్టీఆర్ జిల్లా), రెండోబహుమతి దీక్షిత్ (అనంతపురం), మూడవ బహుమతి ఎస్. అచ్యుత విశ్వనాథ్ (ఏలూరు), నాల్గవ బహుమతి ప్రఖ్యాత్ (అనంతపురం).



అండర్ 17 విభాగంలో మొదటి బహుమతి పి.పవన్‌సత్య (ఎన్టీఆర్ జిల్లా), రెండో బహుమతి దీక్షిత్ (అనంతపురం), మూడవ బహుమతి చైతన్య చక్రవర్తి (అనంతపురం), నాల్గవ బహుమతి జె.సుహాస్ బాబు (ఎన్టీఆర్).

**పురుషుల విభాగంలో :** మొదటి బహుమతి కె.పవన్‌కుమార్ (గుంటూరు), రెండో బహుమతి సి.కుషాల్ కుమార్ (అనంతపురం), మూడవ బహుమతి పి.పవన్ సత్య(ఎన్టీఆర్), నాల్గవ బహుమతి రాజేష్ (గుంటూరు).

బాలికల అండర్-13 విభాగంలో మొదటి బహుమతి ఎం.లీనేషా (ఏలూరు), రెండోబహుమతి ఎం.నజ్మా (ఎన్టీఆర్), మూడవ బహుమతి పి.మోక్షితారెడ్డి(గుంటూరు), నాల్గవ బహుమతి ఎం.సునీత (ఎన్టీఆర్).

అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి డి.శృతిదర్శి(ఎన్టీఆర్), రెండోబహుమతి ఎం.నజ్మా (ఎన్టీఆర్), మూడవ బహుమతి పల్లవి (ఎన్టీఆర్), నాల్గవ బహుమతి ఎం.లినేషా (ఏలూరు).


మహిళల విభాగంలో మొదటి బహుమతి డి.శృతిదర్శి (ఎన్టీఆర్), రెండవ బహుమతి ఎం.లీనేషా (ఏలూరు), మూడవ బహుమతి పి.మోక్షితా రెడ్డి(గుంటూరు)

నాల్గవ బహుమతిగా డి.సిరి సాత్వికా (గుంటూరు). గెలుపొందిన విజేతలకు గుంటూరు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురుదత్, కెన్నడి నెక్స్ట్ జెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.మహేష్‌బాబు, చీఫ్ కోచ్ పి.అచ్యుత్‌కుమార్, టెబుల్ టెన్నిస్ లీగ్ కన్వీనర్ జి.వెంకటేశ్వరరావు, పి.నరసింహారెడ్డి, స్పోర్ట్స్ ఆఫిసర్, నరసింహారావు టేబుల్ టెన్నిస్ కోచ్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన...లో హేతువాద ఉద్యమనేత రావిపూడి వెంకటాద్రికి నివాళి

**గుంటూరు కల్చరల్, జనవరి 23, ప్రభాతవార్త :**

సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, హేతువాద ఉద్యమనేత, బహుభాషాకోవిదుడు రావిపూడి వెంకటాద్రి మృతి హేతువాద ఉద్యమానికి ప్రజల్లో ప్రశ్నించేతత్వం పెంచేలా కృషిచేస్తున్న అభ్యుదయ వాదులకు తీరని లోటని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో రావిపూడి సంస్మరణ సభ జరిగింది. సభలో అవగాహన



సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి, ఎం.ఎస్.రావు రచనలతో ప్రభావితుడై ప్రముఖ సంఘ సంస్కర్తలు పెరియార్ అన్నాదురైల సాహచర్యంతో హేతువాద ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు జీవితాంతం కృషిచేసిన రావిపూడి మృతి అభ్యుదయ వాదులకు, హేతువాదులందరికీ తీరని లోటన్నారు. ఆయన సుమారు 100పుస్తకాలు రాశారని 102వ సంవత్సరంలో అడుగుపెట్టికూడా హేతువాద పత్రికకు వ్యాసాలు రాస్తూనే ఉన్నారని నివాళులర్పించారు. తొలుత రావిపూడి వెంకటాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు పండితులు రాజన్న మాస్టారు, యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్, సాయిరాం, ఎ.హరి, రమణారెడ్డి, తదితరులు రావిపూడి కి నివాళులర్పించారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో జిల్లాకు పతకాలు

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 23, ప్రభాతవార్త :** ఈనెల 20, 21తేదీల్లో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఎస్.యామిని అనూష హైజంప్‌లో బంగారు పతకాన్ని, పి.ఇందుమతి 100మీటర్ల హర్డిల్స్‌లో వెండిపతకాన్ని కైవశం చేసుకున్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ బి.ఆర్.స్టేడియంలోఅథ్లెటిక్ శిక్షకుడు



ఎస్.శివారెడ్డి దగ్గర శిక్షణ పొందారు. పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్ ఎస్.శివారెడ్డిని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎ.మహేష్‌బాబు అభినందనలు తెలిపారు.

# గుంటూరు వార్త

# స్పందన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 23, ప్రభాతవార్త :** ప్రజల నుండి స్థానిక సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈఆర్‌పి, వాట్స్‌యాప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో, సంబంధిత కార్యదర్శుల తో



సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియజేయాలన్నారు. సమస్య పరిష్కారానికి ముందు, తర్వాత ఫోటోలు జతచేయాలన్నారు. ప్రతిసోమవారం నోడల్ అధికారులతో సచివాలయ పనితీరుపై సమీక్షా చేయాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3నుండి 5గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ ఉండాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 60ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజనీరింగ్ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 8, రెవెన్యూ విభాగం 7, ఉపాసెల్ విభాగానికి 3, ఈ ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ పి.రోజా, డిప్యూటీ కమీషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ.భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ, మేనేజర్ శివన్నారాయణ, ఏసిపిలు, ఆర్ఓలు, ఈఈలు, ఎస్ఎస్‌లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# మరణం లేని మహా పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్

**గుంటూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త :** జననం మాత్రమే ఉండి మరణంలేని మహామనిషి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ళ సురేష్ పేర్కొన్నారు. సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని స్థానిక కొత్తపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ళ మాట్లాడుతూ ఈనాడు కోట్లాదిమంది భారతీయులు అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు సుభాష్ చంద్రబోస్ లాంటి ఎంతోమంది మహానుభావుల



**సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జనసేన నేతలు నేరెళ్ళ సురేష్ తదితరులు**

ప్రాణత్యాగమే నన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో చంద్రబోస్ పాత్ర అత్యంత ప్రభావితమైందన్నారు. బ్రిటిష్ వారిపై సుభాష్ చంద్రబోస్ సాగించిన వీరోచిత పోరాటాల గురించి ఎంత చెప్పినా తక్కువేనని, భావిభారత పౌరులకు చంద్రబోస్ సాగించిన సాయుధ పోరాటం గురించి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు, వీర మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర విజయవంతానికై ప్రత్యేక ప్రార్ధనలు

**గుంటూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతమవుతుందని ఆ పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గుంటూరు తూర్పునియోజకవర్గంలోని తారకరామా నగర్‌లో ముస్లీం పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు డేగల నిర్వహించారు. ఈనెల 27నుంచి లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర ఘనవిజయం



**ముస్లీం సోదరులతో కలసి ప్రార్ధనలు చేస్తున్న తెదేపా నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్**

సాధించాలని ఎలాంటి అడ్డంకులు రాకుండా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఆశాభావం వ్యక్తంచేశారు. మైనార్టీలను కేవలం ఓటుబ్యాంకు గానే జగన్ ఉపయోగించుకున్నాడని మైనార్టిలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

# వృద్ధాప్యంలో వచ్చే సమస్యలపై నిర్లక్ష్యం తగదు

**గుంటూరు కల్చరల్, జనవరి 23, ప్రభాతవార్త :**

వృద్ధాప్యంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలు అధికమవుతూ ఉంటాయని వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అనేక అరోగ్య సమస్యలు ఎదురవుతాయని అవగాహన సంస్థ ఆరోగ్య సభలో సీనియర్ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ భయ్యా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సభకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి అధ్యక్షత వహించారు. ఆరోగ్యసభలో డాక్టర్ భయ్యా మాట్లాడుతూ వినికిడి లోపాలు, చెవిలో హోరు, తలతిరగటం, ముక్కువెంట రక్తం కారటం లాంటి మార్పులను ఈఎన్‌టి సమస్యలుగా చెప్పుకోవచ్చన్నారు. వినికిడి లోపం ఉన్నప్పుడు ఈఎన్టీ స్పెషలిస్టు ని సంప్రదించాలన్నారు. సైనోసైటిస్ ఉన్నవాళ్ళల్లో ముక్కులో క్యాన్సర్ గడ్డలు వచ్చినా రక్తం కారుతుందని వెంటనే డాక్టర్ని సంప్రదించాలన్నారు. ఆరోగ్య సభానంతరం డాక్టర్ భయ్యా శ్రీనివాసరావును అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు, సంస్థ సీనియర్ సభ్యులు సాయిరాం, తదితరులు ప్రసంగించారు.

# ప్రత్తిపాటి హిమబిందుకు డాక్టరేట్ ప్రధానం

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:**

పట్టణంలో సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌నందు తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ప్రత్తిపాటి హిమబిందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేశారు, ప్రత్తిపాటి హిమబిందు ప్రముఖ సంగీత విధ్వాంసులు, కవి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అయిన దావులూరు వీరభద్రరావు సాహిత్యం-పరిశీలన అనే అంశం మీద పరిశోధన చేసినందుకు యూనివర్సిటి వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ విషయాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరీక్షా విభాగం సమన్వయకర్త డాక్టర్ పి కిరణ్మయి ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రత్తిపాటి హిమబిందు తన పరిశోధనను ఆంధ్రలయోలా కళాశాలకు చెందిన విశ్రాంత ఉప ప్రధానాచార్యులు డాక్టర్ గుమ్మా సాంబశివరావుగారి పర్యవేక్షణలో కొనసాగించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న ప్రత్తిపాటి హిమబిందు మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు ఎదురైనా తన పర్యవేక్షణను కొనసాగించేందుకు తమ పూర్తి సహకారాన్ని అందించిన తన జీవిత బాగస్వామి సాతులూరి గోపి, పిల్లలు భువనేశ్వరి, స్వర్ణలత, ప్రవీణ్, చంద్ర, తమ్ముడు ప్రకాష్, ప్రకాష్‌రాణి, దివితే చంద్రబోస్, హావీల, విజిత మరియు ఇతర కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. వీరు డాక్టరేట్ అందుకున్న సందర్భంగానాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగానికి చెందిన ఆచార్యులు ఎన్‌వి కృష్ణారావు, మాధవి, సి వరప్రసాదమూర్తి, పాఠశాల అధ్యాపక బృందం, పరిపాలన సిబ్బంది, డాక్టర కందిమళ్ల సాంబశివరావు, పివి సుబ్బారావులు అభినందించారు.

# వచ్చేఎన్నికల్లో పోటీచేయను బరిలోకి నా కుమారుడు

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లోతాను పోటీ చేయటం లేదని సీనియర్‌నేత, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు అన్నారు. సోమవారం ఇక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు.. తన కుమారుడికి టిక్కెట్ అడుగుతున్నామని,

**-రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం**
**-'జనసేన'తో పొత్తు మంచిదే -జగన్ నాకు మంచి మిత్రుడు**
**-సీనియర్ నేత, మాజీ ఎంపి 'రాయపాటి' వ్యాఖ్యలు**

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడ సీటు ఇస్తే అక్కడ తన కుమారుడు పోటీ చేస్తాడని అన్నారు. తాడికొండ నియోజకవర్గం టిక్కెట్ తోకల రాజవర్ధన్‌రావుకే నని, తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో పొత్తు ఉంటే మంచిదేనని రాయపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు.. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కాగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు మంచిమిత్రుడని అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించటం మంచిది కాదని అన్నారు. నాడు చంద్రబాబు అనుమతిఇస్తేనే కదా జగన్ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అలాగే లోకేష్ పాదయాత్రకుకూడ అనుమతి ఇవ్వాలని రాయపాటి వ్యాఖ్యానించారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**గుంటూరు, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పోరాట యోధుడు అని గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ అహ్మద్ అన్నారు.. సోమవారం లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇక్కడి పాతగుంటూరు రామయ్య ఫంక్షన్ హాలులో నశీర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు





దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తిని చిట్టిబాబు, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నశీర్ మాట్లాడుతూ, తమ యువనేత లోకేష్ మంచి పోరాట యోధుడు అని అన్నారు.. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. తెలుగుదేశం పార్టీకార్యకర్తలకు అండగా ఉంటూ, ఎక్కడ కార్యకర్తలకు కష్టం వచ్చినా వాళ్లకు ధైర్యంగా ఉంటూ వారి సంక్షేమాన్ని వృద్ధిచేస్తూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా కార్యకర్తల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు అని అన్నారు. ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'యువగళం' 400 రోజులు 4వేల కి.మీ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పు చరిత్రగా నిలవబోతోందని అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు ఉన్న పరిస్థితుల్లో రాగద్వేషాలకు పోకుండా అంకిత భావంతో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, సార్వత్రిక ఎన్నికలపుడు వచ్చినా గుంటూరు తూర్పులో తెదేపా గెలుపునకు అలాగే అధినేతచంద్రబాబు మరోసారి సిఎం కావటానికి ఒక్కతాటిపై కలిసి పనిచేయాలని నేతల సమక్షంలో కార్యకర్తలు , అభిమానులచే ప్రమాణం చేశారు.. అనంతరం లోకేష్ బర్త్‌డే కేక్‌ను నేతలు కట్ చేశారు.. ఈసందర్భంగా పలువురు తెదేపాలో చేరారు.. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, గోళ్ల ప్రభాకర్, పోతురాజు సమత, జాగర్లమూడి శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, శ్రీను నాయక్, కన్నెబోయిన సాయి, దయారత్నం, షేక్ రియాజ్, మహంకాళి , పఠాన్ జమీర్, కొండేపి శేఖర్, సతీష్ గౌడ్, కొత్తూరి వెంకట్, కందుకూరి వెంకట్, మహిళా నేతలు గుడిపల్లి వాణి, సజ్జా లక్ష్మి, మల్లిక, నేతలు, వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ప్రత్తిపాడు, జనవరి 23, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా తిక్కిరెడ్డిపాలెంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి, మాకినేని పెదరత్తయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆలయంలో పూజలు చేశారు. తిక్కిరెడ్డిపాలెం రాములవారి గుడిలో108 కొబ్బరికాయలు కొట్టి ఘనంగాపూజలునిర్వహించారు. అనంతరం ప్రత్తిపాడులో ప్రభుత్వ వైద్యశాలలోరోగులకు పండ్లు పంపిణీ చేశారు.. మాకినేనిమాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు పింఛన్ పెంచినట్టు గొప్పలు చెప్పుకుంటోందని, పింఛన్ పెంచింది తక్కువ అన్నారు. రేషన్‌కార్డులు తీసేసింది ఎక్కువ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను తెచ్చిన దాఖలాలు లేవన్నారు..





యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు గింజుపల్లి శివరామ్‌ప్రసాద , తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, కుర్రి సుబ్బారెడ్డి, డొక్కుమళ్ల భాగ్యారావు, కాసు పెంటారెడ్డి, కల్లూరు శ్రీనివాసరావు, సామిడి శ్రీనివాసరావు, వెలివెల్లి సుబ్బారావు, మీరా సాహెబ్, చిన్నం శ్రీకాంత్, తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ జగన్‌మోహన్‌రావు, పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జీవరసాయన శాస్త్రంలో సాంకేతిక అభివృద్ధి పై జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 23, ప్రభాతవార్త :** "జీవరసాయన శాస్త్రంలో సాంకేతిక అభివృద్ధి"అనే అంశంపై జాతీయస్థాయిలో ఫిబ్రవరి 13,14వ తేదీల్లో ఆచార్య నాగార్జున



విశ్వవిద్యాలయంలో జీవరసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో యూజీసీ సౌజన్యంతో జాతీయస్థాయి సదస్సులు జరుగుతాయని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి తెలియజేశారు. తదనంతరం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ఆచార్య జే.రాజేశ్వరీ అధ్యక్షులుగా, ఆచార్య ఎస్.వెంకట ప్రసూజ కోశాధికారిగా వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ సదస్సుకు పలువురు శాస్త్రవేత్తలు శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన వ్యక్తులు పాల్గొంటారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి, నూటా అధ్యక్షుడు ఆచార్య బి.నాగరాజు, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ విశ్వవిద్యాలయంలోని పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రతో వైకాపా నేతల్లో వణుకు మొదలు

**గుంటూరు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం కానుండడంతో వైకాపా నేతల్లో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి నాని పేర్కొన్నారు. సోమవారం లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ రెడ్డిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవ చేశారు. ఏ ఒక్కవర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు.



జగన్‌రెడ్డిని నమ్మి నట్టేటా మునిగామని ప్రజలంతా వాపోతున్నారని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో దగా పడిన రాష్ట్ర ప్రజలంతా నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రకోసం ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమానికి గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, దాసరి రాజా మాస్టారు, మద్దిరాల మ్యాని, చిట్టిబాబు, రావిపాటి సాయికృష్ణ, కొమినేని కోటేశ్వరరావు, మానం శ్రీనివాస్, గోళ్ళ ప్రభాకర్, మైనార్టీ నజీర్, వట్టిచెరుకూరు మండల పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, రాష్ట్ర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్‌లో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలి

**-తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన బూత్ లెవల్ అధికారులు,



మండలస్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు, ఓటు నమోదు తదితర విషయాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకే ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా మండల, పట్టణ పరిధిలోని బూత్ అధికారులు, ఇతర గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. గ్రామంలో ర్యాలీలు నిర్వహించడం, ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్నవారిని సత్కరించడం, ఓటు విలువ గురించి, ఓటు హక్కు గురించి చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పట్టణంలో నియోజకవర్గస్థాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ పాల్గొంటారన్నారు. అత్యంత ప్రతిభ కలిగిన బూత్‌లెవల్ అధికారులను సత్కరించడం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధికారులు, మండలంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది తప్పని సరిగా పాల్గొనాలని తహశీల్దార్ కోరారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్‌వి ఫణికుమార్(ఎన్నికలు), పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, ఆర్టీసి డిపో మేనేజర్ తోట శ్రీనివాస్, సర్వేయర్ ఆదినారాయణ, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** వాసవిక్లబ్ స్వర్ణపురి కపుల్స్, వాసవి వనితక్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. అనంతరం నేతాజీనగర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న



సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెంకట రోశయ్య గుప్త, కార్యదర్శి శివకృష్ణ సుబ్రహ్మణ్య హేమంత్, కోశాధికారి వెంకట సుబ్బారావు, వెంకట శివరామకృష్ణ, ఆలపాటి శ్రీనివాస్, మధుకర్, రమేష్‌కుమార్, నేరెళ్ళ హరిప్రియ, ఆలపాటి శ్రీదేవి, చీమకుర్తి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**వాసవిక్లబ్ ఆధ్వర్యంలో.....**వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ సందర్భంగా సభ్యుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు పేదలకు వస్త్రాదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి సుధీర్, ఎవిఎం రూపేష్, వెంకటేశ్వరరావు, కొత్తూరి శ్రీనివాసరావు, కాళీరామకోటేశ్వరరావు, తొటికొండ సుధీర్, భావనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పరేడ్‌కు ఇద్దరు విజ్ఞాన్స్ విద్యార్థులు

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స యూనివర్సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలను వీక్షించేందుకు ఎంపికయ్యారని వర్సిటీ వీసి కార్యాలయం సోమవారం తెలియజేసింది. దేశంలోని అన్ని యూనివర్సిటీల్లో మంచి ప్రతిభ చూపిన 50మంది విద్యార్థులకు దేశ ప్రధానమంత్రితో కలిసి రిపబ్లిక్ డే వేడుకలను కర్తవ్యపత్‌లోని ప్రధానమంత్రి బాక్స నుంచి చూసే అవాకశం ఉంటుంది. ఈ వేడుకలకు ఏపి నుంచి





కేవలం విజ్ఞాన్స యూనివర్సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని పేర్కొంది. ఎంపికైన విద్యార్థులలో కేశవ్ కుమార్ రాయ్(బీటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ 9.87సీజీపిఏతో గోల్డ్ మెడల్), మహ్మద్ షమా పర్వీన్(ఎంటెక్‌లోని అన్ని బ్రాంచిలలో కెల్లా ఉత్తమ సీజీపిఏతో గోల్డ్‌మెడల్) ఉన్నారని తెలియజేసింది. రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావురత్తయ్య, వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఎపి యానాదుల సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏపి యానాదుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి వెంకట సుబ్బయ్య నియోజకవర్గంలో చాలా మంది యానాదులు రేషన్‌కార్డులు, ఆధార్



కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వీరికి వాటిని అందజేయాలని ఎమ్మెల్యే కిలారిని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కిలారి నియోజకవర్గంలో యానాదుల సంక్షేమంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసంక్షేమం సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, తలపల సాంబయ్య, జయంపు కమల, తుపాకుల ఉమామహేశ్వరరావు, కొమరగిరి సూరిబాబు, చౌటూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**బాపట్ల,జనవరి23,ప్రభాతవార్త :** స్పందన అర్జీలను అధికారులు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పోర్టర్లలో నమోదైన అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారానికి అధికారులు



ప్రతి రోజూ కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. స్పందన అర్జీలను గడుపులోగా పరిష్కరించడానికి మండల స్థాయి అధికారలతో ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. స్పందన,జగనన్న చెబుతాము పోర్టర్‌లో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.స్పందనలో నమోదైన అర్జీలు అన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడానికి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లను నియమించటం జరిగిందన్నారు. గ్రామ పంచాయితీలో చెరువులు నిర్వహించే మత్స్యకార సొసైటీల పునరుద్ధరణ పక్కాగా నియమించాలన్నారు. అనర్హులు ఉండే వారిని తొలగించడానిక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీ చేయాలన్నారు. దీర్ఘ కాలిక సెలవులపై వెళ్లిన సచివాలయ సిబ్బ ంది వివరాలపై నివేధిక ఇవ్వాలన్నారు. సచివాలయ సిబ్బ ంది సెలవులకు జిల్లా పంచాయితి అధికారి అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. దీర్ఘకాలిక సెలవులు,మెడికల్ లీవ్‌లు,ప్రసూతి తదితర సెలవులు పొందిన ఉద్యోగల సమగ్ర నివేధిక అందించాలన్నారు. విధులు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ అధికారులపై నిరాధారమైన అరోపణలు చేస్తున్న మెప్మాలోని చీరాల సిటి మేనేజర్ రాణిని సస్పెండ్ చేయాలని అమె అదేశించారు.ఈ కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు,ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్పందన పిర్యాదుదారులకు సత్వర న్యాయం చేకూర్చాలి

**స్పందనకు 41 పిర్యాదులు**

**బాపట్లరూరల్,జనవరి23,ప్రభాతవార్త :**

స్పందనలో వచ్చే పిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించి పిర్యాదు దారులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ స్పందన పిర్యాదుల పై సకాలంలో స్పందించి చట్టప్రకారం



పరిష్కారం చూపాలన్నారు.స్పందన అర్జీలకు అధిక ప్రాధాన్యత నిచ్చి నిర్ణిత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.స్పందన కార్యక్రమంలో 41 మంది పిర్యాదు దారులు తమ సమస్యలను రాత పూర్వకంగా విన్నవించుకున్నారన్నారు.స్పందన పిర్యాదు దారులతో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయనభరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో అడిషన్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ వి.మాలకొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**బాపట్ల,జనవరి23,ప్రభాతవార్త :** గణతంత్ర ధినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. 74వ గణతంత్ర ధినోత్సవం పై సోమవారం జిల్లా అధికారులతో స్పందన సమావేశపు మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో తొలిసారిగా గణతంత్ర ధినోత్సవ వేడుకలను నిర్వహించటం అధికారులు అదృష్టంగా బావించాలన్నారు.ఈ వేడుకలను అంగరంగ వైభవరంగా నిర్వహించాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా అంబరానంటేలా గణతంత్ర వేడుకలను జరపాలన్నారు. పోలీసు కవాతు మైదానాన్ని సుందరంగా



తీర్చిదిద్దాలన్నారు. ఎటువంటి అవాంతరాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పెలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. అయా శాఖలు ఏర్పాటు చేసే శకటాలు బాపట్ల పట్టణమంతా పర్యటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శన ఉండాలన్నారు.సాంస్కృతి కార్య క్రమాలు కన్నుల పండుగగా నిర్వహించాలన్నారు. జాతీయ జెండా అవిష్కరణ కార్యక్రమంలో అధికారులు,ఉద్యోగులు విధిగా హాజరు కావాలన్నారు.సాంప్రధాయంగా సాగే గణతంత్ర వేడుకలు నూతన బాపట్ల జిల్లాలో ఘణంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికా బద్ధంగా సాగాలన్నారు. అత్యవసరమైన పరిస్థితులను పరిగణలోకి తీసుకుని వైద్యశిభిరాన్ని ఏరా ్పటు చేయాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ప్రసంశా పత్రాలు ఇచ్చేలా జాబాతా సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు,డిఆర్వో కె.లక్ష్మిశివజ్యోతి,తదిరులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాల వలనే పర్యావరణం దెబ్బతింటుంది

**బాపట్ల,జనవరి23,ప్రభాతవార్త :**

ప్రపంచ వ్యాప్తంగా జరిగే మానవ తప్పిదాల వలనే పర్యావరణం దెబ్బతింటుందని రెడ్‌క్రాస్ కార్యదర్శి నారాయణభట్టు తెలిపారు.స్థానక విస్తరణా కేంద్రంలో రెడ్‌క్రాస్ అద్వర్యంలో గత నాల్గు రోజులుగా నిర్వహిస్తున్న అపద మిత్రులకు విపత్తుల



నిర్వహణ పై అవగాహన కార్యక్రమంలో సోమవారం నారాయణభట్టు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం వలన సంబవించే అనర్ధాల వల్ల సంభవించే అనారోగ్యాలను,మరణాలను దృశ్యమానంగా వివరించారు.రెడ్‌క్రాస్ పితామహుడు జాన్‌హెన్రీడ్యూనాంట్ జీవితం,రెడ్‌క్రాస్‌పుట్టుక సప్త సూత్రాల వైశిష్ట్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కోశాధికారి దాసరి ఇమ్మానియేలు,కళాశాలల ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి,విద్యార్థులు,అశాలు,సచివాలయ సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**బాపట్ల,జనవరి23,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కార్యకర్తల సంక్షేమ నిధి సారధి నారా లోకేష్ జన్మధిన వేడుకలను బాపట్ల నియోజవకర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.తొలుత మండల పరిదిలోని భధిరుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి వేగేశన భారీ కేక్‌నుకట్,పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కెక్‌ను కట్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా అనేక పరిశ్రమలు తీసుకువచ్చి



రాష్ట్రాభివృద్ధికి కార్యకర్తల సంక్షేమ నిధికి అంగా నిలిచిన నాయకులు లోకేష్ అని అన్నారు.వైసిపి ప్రభుత్వంలో ఇబ్బ ందులు పడుతున్న ప్రజలకు అండగా నారాలోకేష్ చెపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం చావాలని ఆయనకోరారు. 400రోజులు 4వేల కిలోమీటర్లు లోకేష్‌చేపట్టిన పాదయాత్ర నిరాటంకంగా జరగాలని ఆయన ప్రత్యేక ప్రార్ధలను చేశారు.ఈ అరాచక ప్రభుత్వం యువగళం అడ్డుకోవడానికి పోలీసు వ్యవస్దను అడ్డు పెట్టుకుని అనేక అటంకాలు సృష్టిస్తుందని ఎన్ని అడ్డంకులు వచ్చినా పాదయాత్ర అగదన్నారు.ఆయన అయురారోగ్యాలతో సుఖంగా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ,జిల్లా నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## జాతిని నడిపిన నేతాజి

**బాపట్ల,జనవరి23,ప్రభాతవార్త :**

స్వాతంత్ర్యం రాకముందే స్వతంత్ర భారత సైన్యాన్ని,ప్రభుత్వాని ఏర్పర్చిన ధీశాలి సుబాష్ చంద్రభోస్ అని ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు.సుబాష్ 126 జయంతి సందర్భంగా సోమవారం ఫోరంఫర్ బెటర్ అద్వర్యంలో మండల కార్యాలయం వద్దగల ఆయన



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం అనేక దేశాలు తిరిగి వారి మద్దతు కూడగట్టారన్నారు. ఎన్నో మారు వేషాలు వేసుకుని పలుమార్లు జైలుకు వెళ్ళి దేశం కోసం ఎన్నోత్యాగాలు చేశారన్నారు.సోషలిస్టు విధానాల సాధన కొసం ఆయన ఎన్నో కళలు కన్నారన్నారు. జైహింద్ నినాధాన్ని జాతిని అందించారన్నారు. సాయిధ పోరాటానికి ,వామపక్ష వర్గానికి ఆయన ప్రాతినిధ ్యం వహించారన్నారు. భారత్ కూడా ఆయుధాలతో పోరాడగలదని ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. బ్రీటీషువారి గుండెల్లో నిదురించి భారతీయుల సత్తా చాటారన్నారు. ఆయన ఆశయాల కోసం పాటు పడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జమ్రుద్‌బాషా,సర్దార్‌బాషా,తమలపాకులు భాస్కరరావు.మల్లికార్జునరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లాలో ఇప్పటి వరకు 16 మంది పై పిడి యాక్ట్ నమోదు**

**బాపట్లరూరల్,జనవరి23,ప్రభాతవార్త :**

జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఎర్పడిన తరువాత జిల్లాలో ప్రజాశాంతికి భంగం కల్గకుండా శాంతిభద్రత పరిరక్షణ కోరకు చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిరోధించటం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన పరిదిలోని రౌడీలు,సస్పెక్ట్‌లు,మాజి నేరస్తులు,జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన వారిపై ప్రతే ్యక దృష్టి సారించి వారి కదలికలను తెలుసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించెందుకు చట్ట పరమైన చర ్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా పనిచేస్తున్నామన్నారు.ఈ క్రమంలోనే బాపట్ల పట్టణానికి



చెందిన షేక్ రహామాన్ రెండు హత్యయత్న,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో ముద్దాయిగా ఉండి బాపట్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో పలు కేసులలో నేరస్తుడిగా ఉండటంతో అతినిపై రౌడీషీటుపే ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి అతిని ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేకపోవడం వలన జిల్లా కలెక్టర్ అనుమతితో పిడిచట్టం అమలు చేసి రాజమండ్రి సెంట్రల్‌జైలుకు తరలించటం జరిగిందన్నారు. ఇదే విధంగా నాటు సారా తయారి విక్రయాలకు పాల్పడుతున్న 13 మందిపై పిడి యాక్ట్ ప్రయోగించినట్లు అయన తెలిపారు.ప్రజల శాంతి భద్రతలకు భంగం కల్గిస్తున్న ముగ్గురు రౌడీషిటర్లపై పిడి చట్టం ప్రయోగించటం జరిగిందన్నారు. మొత్తం 16 మందిపై పిడి చట్టం ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్‌జైలుకు తరలించటం జరిగిందన్నారు.నేరం చేసినవ్యక్తులలో మార్పు తీసుకురావడం కోసమే రిమాండ్‌కు పపంటం జరుగుతుందన్నారు.రిమాండ్ కాల పరిదిలో వారి ప్రవర్తనను మార్చుకుని ప్రజలకు ,ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా సమాజంలో ఇతర పౌరుల వలే నడుచుకోవడం కోసం ఇటువంటి శిక్షలు అమలు చేస్తున్నామన్నారు.నేర ప్రవృత్తినే అలవాటుగా చేసుకుని జీవించే వారిపై పిడి చట్టం ప్రయోగించటంలో వెనకాడేది లేదన్నారు.

## చేతి వ్రాత పోటీలో నిడుబ్రోలు విద్యార్థులకు ప్రథమస్థానం

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** జాతీయ చేతివ్రాత దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో చేతివ్రాత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.అఖిల్‌బాబు సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి, షేక్ ఆఫషాన్ జూనియర్స్ విభాగంలో 5వ బహుమతిని సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రతిష్టను జిల్లా నలుమూలల ఇనుమడింపచేసిన విద్యార్థులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో ఫైనల్ విజేతగా నిలిచిన సీకే వారియర్స్

**--విజేతగా నిలిచిన సీకే వారియర్స్‌కు రూ.లక్ష నగదు బహుమతి**

**మంగళగిరి, జనవరి 23, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొన మంగళగిరి తెలుగు యువత ఆధ్వర్యంలో గత 11రోజులుగా మంగళగిరి సికే మైదానంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు.సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో మంగళగిరి ప్రీమియర్ లీగ్ ముగిసింది.విజేతగా నిలిచిన మూడు జట్టులకు మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.లీగ్‌లో మొదటి స్థానంలో నిలిచిన సీకే వారియర్స్ జట్టుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య సహకారంతో లక్ష రూపాయల నగదు బహుమానాన్ని జట్టుకు స ్వయంగా అందజేశారు.లీగ్‌లో రెండో విజేతగా నిలిచిన తాడేపల్లి పట్టణానికి చెందిన ఫ్యాక్టరీ సీసీ టీమ్‌కు మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్ సహకారంతో రూ.50వేలు నగదు బహుమానాన్ని టీం సభ్యులకు అందజేశారు.లీగ్‌లో మూడో విజేతగా నిలిచిన దుగ్గిరాలకు చెందిన దుగ్గిరాల ఫ్రెండ్స్ లెవన్ జట్టుకు గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి కందుల నాగార్జున సహకారంతో రూ.25వేలు నగదు బహుమానాన్ని జట్టుకు అందజేశారు.లీగ్‌లో మొత్తం 48జట్లు పాల్గొన్నాయి.లీగ్‌లో మ్యాన్ ఆఫ్‌ది సిరిస్‌గా రూ.10వేలు,బెస్ట్ బ్యాట్స్‌మెన్ గా రూ.5వేలు,బెస్ట్ ఫీల్డర్‌కు రూ.5వేలు నగదు బహుమానాన్ని గెలుపొందిన సీకే వారియర్స్ టీమ్ సభ్యులు కడియం సాయిరాం కు రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో మొత్తం రూ.20వేలు నగదు బహుమానాన్ని అందజేశారు.లీగ్‌లో బెస్ట్ బౌలర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఫ్యాక్టరీ సీసీ టీమ్ కు చెందిన ఎండి మోబిన్‌కు రాష్ట్ర తెలుగు యువత



కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో రూ.5వేలు నగదు బహుమానాన్ని అందజేశారు.ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన కడియం సాయిరాంకు జవ్వాది కిరణ్‌చంద రూ.2వేల నగదు బహుమానాన్ని అందజేశారు.

గత 11రోజులుగా నిర్వహించిన ప్రతి మ్యాచ్‌లోను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారులకు జవ్వాది కిరణ్‌చంద్ రూ.2వేలు నగదు బహుమానాన్ని అందిస్తూ వచ్చారు.మంగళగిరి నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ నిర్వహించన విధంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహింపజేసి,క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపి,లీగ్‌ను ఘనంగా నిర్వహింపచేయించిన నారా లోకేష్ కి ఈ సందర్భంగా క్రీడాకారులు,క్రీడాభిమానులు ధన్యవాదాలు తెలియజేశారు.వచ్చే ఏడాది కూడా మంగళగిరి ప్రీమియర్ లీగ్ కొనసాగిస్తామని,మరింతగా క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపిన తెలుగుయువత నాయకులు,మంగళగిరి సీకే మైదానంలో జరిగిన ఈ ప్రీమియర్ లీగ్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,క్రీడాకారులు,క్రీడాభిమానులు,స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు జనసేన ఘన నివాళి

**మంగళగిరి, జనవరి 23, ప్రభాతవార్త :**

జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత "నేతాజీ సుభాష్ చంద్రబోస్"అని కొనియాడారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జనసేన పార్టీ తరపున మా ఘననివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు.అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అటువంటి మహనీయుల స్ఫూర్తితో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.పవన్‌కల్యాణ్ ఆశయాలను,సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్ళి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.కార ్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి,మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జొన్నాదుల పవన్‌కుమార్,జనసైనికులు శ్రీకాంత్,వాసు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగు మందు డబ్బాతో దంపతుల ఆందోళన

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా కారంపూడికి చెందిన దంపతులు మృత్యాలంపాటి పద్మ, మల్లికార్జునరావు దంపతులు పురుగుమందు డబ్బాతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉన్న ఐదు ఎకరాలకు పైగా ఉన్న పొలానికి వెళ్ళేందుకు దారి లేకుండా పంచాయితీ సెక్రటరీ సర్పంచ్ సహకారంతో తమకు డొంకపోరంబోకును పూర్తిగా ఆక్రమించారని తెలిపారు. స్వయంగా కలెక్టర్ బోర్డులు పెట్టి డొంక పోరంబోకు



రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఆదేశాలిచ్చినప్పటికీ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదని, తాము పొలానికి వెళ్ళేందుకు దారి లేకుండా చేస్తున్నారని ఈ సందర్భంగా దంపతులు మృత్యాలంపాటి పద్మ, మల్లికార్జునరావులు తెలియజేశారు.

## పలు పార్టీల ఆధ్వర్యంలో నేతాజి 126వ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** బ్రిటీష్ సామ్రాజ్యంపై యుద్ధం ప్రకటించి ఆంగ్లేయులను గడగడలాడించిన యుద్ధవీరుడు నేతాజీ అని చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు, సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ అన్నారు. సోమవారం నేతాజీ సుబాస్ చంద్రబోస్ 126వ జయంతి వేడకలను పట్టణంలోని పలు సంస్థలు, పలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రోటరిక్లబ్ సభ్యులు నేతాజి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో క్లబ్ అధ్యక్ష,కార్యదరు ్శలు తాళ్ల అంజిరెడ్డి, హరిదాసుల శ్రీనివాసరావు, రోటరి డైరక్లర్లు టి వెంకటేశ్వరరావు, కరణం శివ, గల్లా సాంబశివరావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, తేళ్ల సుబ్బారావు, పోట్రు పూర్ణచంద్రరావు



తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పట్టణంలోని నేతాజి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాటిపర్తి జయరామిరెడ్డి, దడబడ పుల్లయ్య, ఆదిమూలం గురుస్వామి, దండా వెంకట శ్రీనివాసకుమార్, గోపదేశి అశోక్, కాయల రాఘవబాబు, అంజని తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు నేతాజి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగిశెట్టి సుబ్బారావు, కే స్వప్నకుమార్, ఎన్ సుందరబాబు, పి రాజు, కే రాజ,భాషా, ఉమర్‌ఆలి,కొండలు, బాజీ, వెంకటరత్నం, లెవి, సోమయ్య, నాగేశ్వరరావు, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, పార్టీ నాయకులు నేతాజి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుబాని, పఠాన్ ఖాదర్‌భాషా, రవిబాబు, కె శివశంకర్, సాంబశివరావు, బాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అన్నపరెడ్డి లక్ష్మణ్, పొత్తూరి బ్రహ్మనందం, పోతవరం సుబాని, సాంబశివరావు, బాలకృష్ణ,రాయుడు తదితరులు నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

## వ్యవసాయమార్కెట్ యార్డ్ కమిటీ నూతన చైర్మన్‌గా తోట రాజేంద్ర ప్రసాద్ ప్రమాణస్వీకారం

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన ఛైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది తోట రాజేంద్ర ప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ సభ పట్టణంలోని వైఎస్ఆర్ వ్యవసాయమార్కెట్ యార్డునందు ఆదివారం రాత్రి జరిగింది. ఈ సభలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్, మరియు డైరక్టర్లు, పాలకవర్గ సభ్యులు



ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ముందుగా మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరంమార్కెట్ యార్డు నూతన ఛైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది తోట రాజేంద్రప్రసాద్, వైస్ ఛైర్మన్‌గా మానుకొండ వీరారెడ్డి, డైరక్టర్లుగా పమిడి శైలజ, షేక్‌ఘని, బండారు దాసు, దావల రత్నకుమారి, గుడికందుల వెంకటరత్నం, జాష్టి పార్వతి, దేవరకొండ నాగేశ్వరరావు, మెట్టు రమాదేవి, గోరంట్ల అరుణ, పెరుమాళ్ల సత్యనారాయణ,సింగరీసు పోలయ్య,తోట గీతారాణి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం వీరందరిని మంత్రి విడదల రజని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకులు లాల్‌పురం రాము, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్,చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, ఎంపిపి దేవినేని శంకర్రావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, నాదెండ్ల ఎంపిపి తలతోటి రాణి, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో లోకేష్ యువగళం భారీ ముందస్తు ప్రదర్శన

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27వతేదీన టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్రకుసంఘీభావంగా సోమవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పట్టణంలో బారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో షుమారు 1000 ద్విచక్ర వాహనాలతో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. తొలుతగా పార్టీ కార్యాలయంలో లోకేష్ జన్మదినవేడుకలను నిర్వహించారు. పార్టీ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ప్రత్తిపాటి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌కుజన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ సర్వమతాల పెద్దలతో ప్రార ్ధనలు చేయించారు. అనంతరం పుట్టినరోజు సందర్బంగా ఎర్పాటుచేసిన బారీకేక్‌ను ప్రత్తిపాటి పార్టీనాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ లోకేష్‌బాబు






యువగళం పేరుతో పాదయాత్రకు సిద్దం అవుతుండగా జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. జివో 1 తీసుకువచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీలను రోడ్లమీద తిరుగకుండా ఆపాలని చూస్తున్నారని అన్నారు. లోకేష్‌బాబు పాదయాత్ర ఆపటం ఈ ప్రభుత్వం వల్ల కాదన్నారు. ఆ పాదయాత్ర ఆపాలంటే ఆగదని, ఎందుకంటే రాష్ట్రంలో ప్రజలు సైకోపాలన వలన విసుగుచెంది ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోని యువకులు, రైతులు, మహిళలు, తెలుగుతమ్ముళ్లు అందరూ లోకేష్‌బాబు పాదయాత్రకోసం ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి ఈ సందర్బంగా తెలిపారు. సైకోపోవాలి సైకిల్‌రావాలి అనే నినాదాలు చేస్తూ పార్టీ కార్యాలయం నుంచి భారీ ప్రదర్శనతో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పట్టణంలోని రిజిస్టార్ కార్యాలయం వద్దనున్న ఆంజనేయ స్వామి గుడివద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో పార్టీనాయకులు ఆంజనేయస్వామికి 509కొబ్బరికాయలు కొట్టి యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్ధించారు. అనంతరం ఈ ప్రదర్శన అక్కడనుంచి కళామందిర్ సెంటర్ అడ్డరోడ్డు సెంటర్‌మీదుగా ప్రత్తిపాటి నివాసం వరకు కొనసాగింది.

## ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

**గుంటూరు కల్చరల్, జనవరి 23, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న నాటక సప్తాహాల ముగింపు కార్యక్రమం వేడుకగా సాగింది.సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సభలో ఆలయ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య,ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,సినీనటుడు చిట్టినేని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఏలూరు మనస్సున మనసై నాటికను ప్రదర్శించారు.మల్లీశ్వరరావు,హితేష్ రచనకు ఖాజావలి దర్శకత్వం వహించారు.పండు క్రియేషన్స్ కొప్పోలు సంస్థ గోవిందరాజుల రాజేశ్వరరావు రచించిన పక్కింటిమొగుడు నాటికను బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించారు.కళాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పట్టణంలోని 9వ వార్డులో రూ.12 కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డులో రూ.12 కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో అందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఆయన సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడారు. రూ.6 కోట్ల 34 లక్షలను రైతు భరోసా, కాపు నేస్తం, ఆసరా, అమ్మఒడి తదితర పథకాల ద్వారా



వార్డులోని నివాసితులకు నేరుగా వారి ఖాతాలలో జమ చేశామన్నారు. రోడ్లు, మంచినీటికి సంబంధించి రూ.5 కోట్లకు పైగా వ్యయం చేశామన్నారు. మూడు కిలో మీటర్ల మేర వాటర్ పైపులైన్ వేసి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఓటమి తప్పదన్నారు.



బులెట్ ట్రైన్‌లా లోకేష్ దూసుకెళ్తారని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా పాదయాత్ర ఆగదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరని తెలిపారు. నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నిలువున ముంచివేశారన్నారు. ప్రజలు పాదయాత్ర కోసం ఎదురు చూస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, వల్లెపు నాగేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు అన్నదానం

**నరసరావుపేట టౌన్, జనవరి 23 : ప్రభాతవార్త** స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి బత్తుల మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో సహకారం అందించిన జిల్లా



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు ఊరా భాస్కరరావుకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## రహదారి భద్రతా వారోత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే

**నకరికల్లు, జనవరి 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాలలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం అభినందనీయమన్నారు. వారోత్సవాల ఆవశ్యకతను తెలియజేసి డ్రైవర్లకు అవగాహన



కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదాల భారిన పడకుండా డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య శిబిరంలో సేవలందించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, జిల్లా రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పరందామిరెడ్డి, పౌడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లు, గ్రామ వాలంటీర్లకు శిక్షణ

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** ఆశ వర్కర్లు, గ్రామ వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వంశీనాధ్‌రెడ్డి ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. రహదారి ప్రమాదాలలో, భవనాలపై నుండి పడిపోయిన సందర్భంలో ఏ



విధమైన ప్రాథమిక చికిత్స అందించాలో తెలియజేశారు. అదే విధంగా ఎముకలు, వెన్నుపూస విరిగినవారికి సంబంధించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. వైద్యశాలకు తరలించే విధానం, తీసుకోవాల్సిన చర్యల గురించి డాక్టర్ వంశీనాధ్‌రెడ్డి వివరించారు.

## మహిళా బాల్ బ్యాడ్మింటన్ యూనివర్శిటీ జట్టుకు ఎంఎఎం విద్యార్ధినుల ఎంపిక

**రొంపిచర్ల, జనవరి 23 ప్రభాతవార్త :**

ఎంఏఎం ఫార్మసీ కళాశాలకు చెందిన ధనిరెడ్డి రాణి, బీరం చిన్నమ్మాయి, ఉన్నగిరి అఖిల యూనివర్శిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీలలో పాల్గొంటుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎంఆర్ శేషగిరిరావు తెలిపారు. సోమవారం ఎంపికైన విద్యార్థినులను ఆయన అభినందించారు. యూనివర్శిటీ జట్టుకు వారు ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఎంపిక



కాబడిన జట్టు చెన్నైలో జనవరి 27 నుండి 30 వరకు జరిగే ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొంటుందని ఎంఆర్ శేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, ఫిజికల్ డైరెక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు

**వినుకొండ, జనవరి23, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు టీడీపీ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా కార్యాలయం లో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు కేక్ కట్ చేసి జన్మదిన



శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్‌బాబు ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. పలు సేవా కార్యక్రమాలు, అన్నదానం, అల్పాహారం పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తలపెట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షించారు. లోకేష్‌బాబుకు ప్రజల అండదండలు పుష్కలంగా ఉన్నాయని వైకాపా అడ్డంకులను అధిగమించి పాదయాత్ర విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వి. అప్పాపురం గ్రామంలో వరి పంట కోత ప్రయోగం

**నూజెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** మండలంలోని వి. అప్పాపురం గ్రామంలో వ్యవసాయాధికారులు వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. దీని ద్వారా పంట దిగుబడి అంచనా వేయవచ్చని గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్ తెలిపారు. వీటి ఫలితాల ప్రమాణికంగా రైతులకు పంటల భీమా వర్తిస్తుందని చెప్పారు. రైతు చింతలపూడి నాసర్‌రెడ్డి పొలంలో ఎంటీయు-1156 రకం ఎకరాకు 33



బస్తాలు దిగుబడి వస్తుందని ప్రయోగం ద్వారా అంచనా వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇన్స్యూరెన్స్ రెప్రజెంటేటివ్ సిహెచ్ శ్రీను, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతిరావు, రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు డిజిటల్ ప్రొజక్టర్, స్క్రీన్ అందజేత

**బొల్లావల్లి, జనవరి23, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బొల్లాపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్‌కు ఎస్వీ చారిటి ద్వారా డిజిటల్ ప్రొజక్టర్, డిజిటల్ స్క్రీన్, లైబ్రరీ బుక్స్, వాటర్ ప్యూరిఫైయర్, డైలీ ఇంగ్లీష్ న్యూస్ పేపర్స్, విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.




ఎస్వీ చారిటి వ్యవస్థాపకులు పోక వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి చేరుకోవాలన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా సొంత మండల అభివృద్ధికి చారిటి ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గాంధీనగర్‌లో అగ్రహారం భూముల సర్వే

**నూజెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** ఈనాం భూములు, అగ్రహారం భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి వారికి భూ హక్కు కల్పించేందుకు ఎంతోగానో కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని



గాంధీనగర్ గ్రామం నందు అగ్రహారం భూముల సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా పాల్గొన్నారు. సర్వే జరిగే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి జయరామిరెడ్డి, వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో సుభాష్‌చంద్రబోస్ జయంతి

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. సోమవారం ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కొరకు సుభాష్‌చంద్రబోస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. తన ప్రాణాలను ఏ మాత్రం లెక్క చేయలేదన్నారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదలను విద్యార్థులు అలవర్చుకొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని, సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో అభినందించారు. ఈ నెల 20,21 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో ఎయంజి పాఠశాలలో 10వతరగతి చదువుతున్న టివి నారాయణ పోల్ జంప్‌లో రజతపతకం సాధించాడు. మరోక విద్యార్ధి బి కళ్యాణ్‌బాబునాయక్ పోల్‌వాల్ట్‌లో కాంస్య పతకం సాధించాడు. కాగా వీరిద్దరిని డైరక్టర్‌తోపాటు స్కూల్ గేమ్స్ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కోటేశ్వరరావు, ఎయంజి సిఎఓ మాసిలామణి, పాఠశాల హెచ్‌యంలు మేరి, కృపాదానం, పిఈటిలు రాజు,రాజేష్‌లు అభినందించారు.

## ఘంటసాల గానసుధ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సినిమా పాటల పోటీలు

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** స్థానిక కళాసంస్థ ఘంటసాల గానసుధ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవిగ్రాండ్ కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి రెండు తెలుగురాష్ట్రాల స్థాయిలో సినిమాపాటల పోటీలు, పద్యాలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 100మందకి పైగా గాయని, గాయకులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వ్యాఖ్యాతగా ప్రముఖ దర్శకలు ఎవి శివయ్య వ్యవహరించారు. ఈ సందర్బంగా మద్దుకూరి ఫౌండేషన్ అధినేత మద్దుకూరి అశోక్‌ను సంస్ధ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి రామారావు, బూదాటి కోటేశ్వరరావు సభ్యులు దివి రామబ్రహ్మం, కంచర్ల కోటేశ్వరరావు, మేకపోతుల వెంకటేశ్వర్లు తదితరులు సత్కరించారు. న్యాయ నిర్ణేతలుగా రామకృష్ణ, హిమబిందు, తోకల కోటేశ్వరరావు, బూదాటి కోటయ్యలు వ్యవహరించారు. విజేతలకు బహుమతులను సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు అందచేశారు.

## మధ్యాహ్నభోజన పథకం పరిశీలన

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** పట్టణంలోని శారదా హైస్కూల్‌లో మధ్యాహ్నభోజన పథకాన్ని జనసేన పార్టీ నాయకుడు పెంటేల బాలాజి సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా విద్యార్ధులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా విద్యార్ధులు సన్నబియ్యంతో అన్నం వండిన రోజున పాఠశాలలో భోజనం చేస్తున్నామని, స్టోర్‌బియ్యం వండినప్పుడు అన్నం



తినలేకపోతున్నామని వివరించారు. ఈ సందర్బంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్ధులకు ఇచ్చేపుస్తకాలపై, మధ్యాహ్న భోజనంపై సినిమా థియేటర్లలో వేసే ప్రకటనలలో అభివృద్ధి చూపిస్తున్నారు కానీ కార్యరూపంలో అవి ఉండటంలేదని విమర్శించారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం పాఠశాలలకు అందించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటి సభ్యులు అచ్చుకోల బ్రహ్మస్వాములు, పగడాల వెంకటేశ్వర్లు, టైలర్ శ్రీను, అరుణ్‌కుమార్, యం యోబు, ఎన్ సన్ని, సాయిబుజ్జి, బి భాను, మణి, అరుణ్, టి బాను తదితరులు పాల్గొన్నారు.

## గోదా జాన్‌పాల్‌కు డాక్టరేట్ ప్రధానం

**నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** సామాజిక ఉద్యమ నాయకులు గోదా జాన్‌పాల్‌కు డాక్టరేట్‌ను నాటాచే గుర్తింపు పొందిన పోలీస్ స్పిరిట్ క్రిష్టియన్ యూనివర్శిటీ ప్రధానం చేసింది. 15 సంవత్సరాలుగా బలహీన వర్గాలు, పేదల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆయనకు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని యూనివర్శిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్బంగా జాన్‌పాల్ మాట్లాడుతూ అంబేద్కర్ కోరుకున్న సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సమాజంలో కులతత్వం పోవాలన్నారు. ఎస్.సి, ఎస్.టి. అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకునేందుకు నిరంతరం ముందుకు పోతున్నామని గోదా జాన్‌పాల్ తెలియజేశారు.



# ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలనే తలంపుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. నిడుబ్రోలు జయభారత్‌రెడ్డి నగర్, సాంబశివనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలేదన్నారు. వైకాపా



ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణంలో నూతనంగా నిర్మించిన రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.2కోట్లు ఖర్చు చేసిందన్నారు. దీని వల్ల ప్రజలు వైద్య సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ కేంద్రాలలో వివిధ రకాల టెస్టులు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. శాసన మండలి చీఫ్‌విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాటల మనిషి కాదని చేతల మనిషి అని ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం అన్ని వాగ్దానాలను నెరవేర్చి ప్రజల మనస్సులో స్థానాన్ని సాధించాడన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జగన్మోహనరెడ్డే ఇంకా దశాబ్దాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు ప్రకటనలు, హంగు ఆర్భాటాలతో ప్రజలను మోసం చేశాయన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, అల్లం సాంబయ్య, దేగల శ్రీరామమూర్తి, వట్టిప్రోలు రంగారావు,అంబటి వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, నాగసూరి ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం భూమిలో రోడ్డు ఎలా వేస్తారు

**- అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ**

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిలో అక్రమంగా రోడ్డు ఎలా వేస్తారంటూ దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ ప్రశ్నించారు. దేవస్థానానికి సంబంధించిన సర్వే నెంబరు 239/1ఎలో మేకల సుష్మకు సంబంధించిన వ్యక్తులు పొలాన్ని చదును చేసి మట్టిరోడ్డునే ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకొన్న అసిస్టెంట్ కమిషనర్ రోడ్డును తొలగించేందుకు సంఘటనా స్థలానికి వెళ్ళారు. అయితే మేక సుష్మకు సంబంధించిన వ్యక్తులు తమకు కోర్టు ఆర్డరు ఉంది. అందువల్లే రోడ్డు వేశామని చెప్తున్నారు. ఈ భూమి గుండా వ్యవసాయ ఉత్పత్తులను తీసుకెళ్ళేందుకు మాత్రమే వినియోగించాలని కోర్టు స్పష్టం చేసిందని, రోడ్డు నిర్మాణం



చేపట్టమని ఎక్కడా చెప్పలేదని అసిస్టెంట్ కమిషనర్ చెప్పారు. అయితే సంబంధిత వ్యక్తులు అసిస్టెంట్ కమిషనర్ వాదనలను ఏకీభవించలేదు. ఈ విషయంలో ఇరువురు మధ్య వాగ్వివాదం జరిగింది. రోడ్డును తొలగించేందుకు సంబంధిత వ్యక్తులు అడ్డుపడ్డారు.

**కోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తున్న అధికారులు: నన్నపనేని ప్రసాదరావు**

కండెపు డొంక నుంచి రాకపోకలు సాగించేందుకు హక్కు ఉన్నప్పటికీ దేవాలయ అధికారులు అడ్డు చెప్తున్నారని, హైకోర్టు ఆర్డర్‌ను కూడా ధిక్కరిస్తున్నారని నన్నపనేని ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నుండి వెళ్ళేందుకు నిరాకరించడంతో నేను హైకోర్టు వెళ్ళానన్నారు. దీంతో గౌరవ హైకోర్టు దీనిపై విచారణ చేయమని జిల్లా, మండల సర్వేయర్లను ఆదేశించిందన్నారు. సర్వేయర్లు, తహశీల్దార్ సంబందితులకు నోటీసులు జారీ చేసి విచారణ రిపోర్టును కోర్టుకు అందజేయడం కూడా జరిగిందన్నారు. నోటీసులు ఇచ్చినప్పుడు దేవాలయం అధికారి కూడా రాకపోకలు చేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారన్నారు. అయితే సోమవారం రాకపోకలు చేపట్టకుండా అడ్డుకొన్నారని చెప్పారు. తనను అడ్డగించడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందన్నారు.

# మానవత్వం లేని మనిషి చంద్రబాబునాయుడు

**- డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు**

**పొన్నూరు, జనవరి 23,ప్రభాతవార్త:** టిడిపి నేతలు నిర్వహిస్తున్న యాత్రల్లో, సభల్లో ఒత్తిడికి గురై ప్రజలు మరణిస్తున్నా వారి, కుటుంబాలను ఓదార్చని మానవత్వం లేని మనిషి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని శాసన మండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విమర్శించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఉమ్మారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. మనుషులు మరణిస్తున్నా లెక్కచేకుండా, పట్టించుకోకుండా అధికార దాహంతో టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఎవరో దాతలు సహాయంతో వారి కుటుంబాలకు డబ్బులు ఇస్తే పోయిన ప్రాణాలు వస్తాయా? అని ప్రశ్నించారు. తన యాత్రల వల్ల చనిపోయారే




అనే కనీస మానవత్వం కూడా చంద్రబాబుకు లేదన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్, టిడిపిలకు మానవత్వం పూర్తిగా నశించిందని దుయ్యబట్టారు. ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకొని జీవో నెంబరు 1జారీ చేస్తే దానిపూ కూడా పెద్ద ఎత్తున రాద్ధాంతం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఉద్దేశంతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. లోకేష్‌బాబు పాదయాత్రకు ప్రజాదరణ ఉంటుందని తాను అనుకోవడం లేదన్నారు. రాజకీయ అవసరాల కోసమే లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, అమిరినేని సాంబశివరావు, ఆకుల వెంకటేశ్వరరావు, యందేటి వెంకటసుబ్బయ్య తదితరులున్నారు.

# దళితునికి పట్టాభిషేకం

**గురజాల, దాచేపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ ఆంధ్రయ్య ప్రమాణ స్వీకారం**

**గురజాల, జనవరి 23 ప్రభాతవార్తః**

గురజాల, దాచేపల్లి మార్కెట్ చైర్మన్, పాలక వర్గ ప్రమాణ స్వీకారం సోమవారం గురజాల మార్కెట్‌యార్డులో దళితుని పట్టాభిషేకం పేరిట భారీ ఎత్తున జరిగింది. పట్టణంలో నుంచి మార్కెట్‌యార్డు వరకు భారీ ర్యాలీ జరిపారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ



నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్య శాఖా మంత్రి రజని మాట్లాడుతూ సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమన్నారు. బీసీ మహిళనైనా తనకు చిన్న వయసులోనే మంత్రి పదవి ఇచ్చారని, జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంకు ఇదే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గుంటూరు మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర మ్న్ షేక్ బడేజాని, కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, మార్కెట్‌యార్డు చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మండల కార్యదర్శి గాంధీ, పట్టణ కార్యదర్శి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని బుజ్జి, వైస్ ఎంపీపీ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు లాకు సెంటర్ నుండి వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్దకు సంఘీబావ పాదయాత్ర

**కొల్లూరు,జనవరి 23 ప్రభాతవార్త:** నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీమంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆద్వర్యంలో ఈ నెల 27 వ తేదీ నుండి యువగళం పేరుతో నారా లోకేష్‌బాబు చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి కొల్లూరు లాకు సెంటర్ నుండి వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్దకు సంఘీబావ పాదయాత్ర చేసారు. ఈ యాత్రకు సంఘీభావంగా వేమూరు నియోజకవర్గం నుండి,ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు,నాయకులు పాల్గొన్నారు.ముందుగా కొల్లూరు పార్కులో ఎన్టీఆర్,కాటన్ దొరల విగ్రహాలకు పూలమాలలు వేశారు.లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కొల్లూరు,వేమూరు మండలాల్లో పుట్టినరోజు కేక్‌ను నక్కా ఆనందబాబు కట్ చేసారు.కార్యక్రమంలో కొల్లూరు మండల టీడీపీ అద్యక్షులు



మైనేని మురళికృష్ణ,నాయకులు కనగాల మధుసూధన్‌ప్రసాద్,జొన్నలగడ్డ విజయబాబు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వాన్ని అలవర్చుకుంటే గెలుపు తధ్యం

**వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ**

**కొల్లివర,జనవరి 23 ప్రభాతవార్త:** విద్యార్ధినీ,విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుంటే గెలుపు దిశలో పయనించవచ్చని వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లివరలో అవుతు రామిరెడ్డి మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఖోఖో,క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని






ప్రసంగించారు.సభకు క్లబ్ కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరనారాయణ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు..ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని,ఇందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.అనంతరం వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ,క్లబ్ అద్యక్షుడు అవుతు కృష్ణారెడ్డి,విశ్రాంత ప్రిన్సిపాల్ వెంకటరత్నం జ్యోతి ప్రజ్వలన చేసి క్రికెట్,ఖోఖో పోటీలను ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.వాలీబాల్ మాజీ క్రీడాకారులు కూరపాటి కూరపాటి రవిశేఖర్‌రెడ్డి,కైలాష్‌నాథ్‌ను అవుతు రామిరెడ్డి మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించారు.కార్యక్రమంలో ఏఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వింతా మోహనరెడ్డి,విశ్రాంత ఎంఈవో బసవకుటుంబరెడ్డి,గుంటక వెంకట్రామిరెడ్డి,అక్షయ,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో శ్రీవాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కొల్లివర,జనవరి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ ఆద్వర్యంలో శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వండితులు కొల్లిపర పిచ్చయ్యశర్మ మహిళల



చేత వాసవి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చుండూరు వెంకటరత్నం,కోశాధికారి మునగాల శివకోటేశ్వరరావు,చుండూరు లక్ష్మీ పద్మావతి,కోటా శాంతకుమారి,మునగాల వరలక్ష్మీ,సుగ్గుల జ్యోతి,మునగాల నిర్మల పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి ఉచిత విద్య, వైద్యం అందేలా కృషి

**పిడుగురాళ్ల, జనవరి 23 ప్రభాతవార్తః** ప్రతి పేదవాడికి ఉచితంగా విద్య, వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని అన్నారు. మండలంలోని పాత గణేష్‌పాడుకు చెందిన ఎస్సీ కాలనీకి చెందిన యూత్ తెలుగు బాప్తిస్టు చర్చి సంఘ కాపరి జయరావు ఆధ్వర్యాన టీడీపీ కార్యకర్తలు భారీగా ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వీరికి మంత్రి రజని,



గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం విద్యాకానుక అందిస్తుందని గుర్తు చేశారు. అలాగే వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్యాన్ని ప్రస్తావించారు. ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పల్నాడు ప్రాంతమంటే ఎనలేని అభిమానమని, గురజాలకు మెడికల్ కళాశాల మంజూరవడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. పిడుగురాళ్ల పట్టణ ప్రజలు ఎన్నో యేళ్లుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య త్వరలోనే తీరబోతుందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని, బైపాస్ పనులు త్వరలోనే పూర్తవుతాయని అన్నారు. మంచినీటి సమస్యను తీర్చేందుకు ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ అందిస్తున్నట్లు చెప్పారు. పిడుగురాళ్ల పట్టణాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతగణేష్‌పాడు సర్పంచ్ మేకల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ శివ, సచివాలయ కన్వీనర్ షేక్ బాషా, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఎండి గఫర్, పట్టణ అధ య్క్షుడు చల్లా పిచ్చిరెడ్డి, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, మాదాల కిరణ్, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ అందుబాటులో ఉచిత వైద్యం

**ఆరోగ్య శాఖా మంత్రి రజని**

**గురజాల, జనవరి 23 ప్రభాతవార్తః** పేదలందరికీ ఉచిత వైద్యం అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని అన్నారు. మండలంలోని జంగమహేశ్వరపురంలో రూ. 80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంత్రి రజని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. పట్టణాల నుంచి గ్రామాల వరకు ప్రతి పేదవానికి వైద్యం అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. అనంతరం గురజాల పట్టణంలో నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని మంత్రి, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గుంటూరు మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర మ్న్ షేక్ బడేజాని, కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, మార్కెట్‌యార్డు చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మండల కార్యదర్శి గాంధీ, పట్టణ కార్యదర్శి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని బుజ్జి, వైస్ ఎంపీపీ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రజలు ముందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రవైఏటీకరణను అడ్డుకోవాలని గుటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తెనాలి సిపిఐ కార్యాలయంలో జరిగిన విసృత్త సమావేశంలో మాట్లాడారు. శాఖలో 600రోజులకు చేరుకున్న దీక్షకు సంఘీభావంగా ఈనెల



23,24,25,26తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, బహిరంగ సభలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆనాడు ఆ పార్టీ శాసన సభ్యులు రాజీనామాలు చేశారని, విద్యార్థులు, ధర్నాలు నిర్వహిస్తున్న వారు విశాఖ ఉక్కు హక్కు కోసం ప్రాణదానం చేసిన పరిస్థితులను వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాలుగు రోజులు సిపిఐ, ఎఐటియుసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ఉద్యమాలు భారీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మికులు, కర్షకులు, ప్రజలు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశాఖలో లక్షలాది మందితో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో 600రోజులు నిరసన ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. తెనాలి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా జరిగిందని, మండల స్థాయిలో కూడా 26వ తేదిన వరకు జరుగుతాయని చెప్పారు. సిపిఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ, జిల్లా విద్యార్థి సంఘం నాయకులు పాశం వెంకటేష్, తెనాలి నియోజకవర్గ సిపిఐ నాయకులు చెరుకుమల్లి సింగారావు, కిరణ్‌బాబు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** 28వ వార్డులో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ఆ వార్డు కౌన్సిలర్ యాతాటి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ పేద వార్గలను అభివృద్ధి పథం వైపు నడిపిచేందుకు వైసిపి ప్రభుత్వం



చిత్తశుద్ధితో పని చేస్తుందని, ప్రజలంతా దీనిని గమనించాలన్నారు. అమ్మఒడి, జగనన్న చేయూత, గోరుముద్ద, ఫీజు రీయంబర్స్‌మెంట్, పక్కా గృహ కల్పన వంటి అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయం అందరికీ తెలుసని, ఇవన్నీ ప్రజలందరూ గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు వస్త్రదానం, అన్నదానం

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాత్రిపూట వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటున్న వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ పేద వర్గాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో ఉంటుందని, రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని అన్నారు.

# నేతాజీకి ఘన నివాళి

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** స్దానిక వహబ్ చౌక్‌లో భరతమాత ముద్దబిడ్డ నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెనాలి మోటార్ సైకిల్ మెకానిక్స్ మరియు అనుబంధ ఫాండ్రి, పంచర్, వాటర్ వాష్, పెయింటింగ్, వెల్డింగ్, వైరింగ్ వర్క్స్ పనివారల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. బిజెపి నాయకులు అడపా



సంపత్‌రాయుడు పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం ప్రజల కోసం మన భావితరాల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యామమూర్తి కొనియాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు సంస్థ సభ్యులు మెకానిక్స్ ఎస్.కరిముల్లా, పి.డేవిడ్, దీపాల వీరభద్రరావు, గోపి, బ్రహ్మం, ఖాదర్, బాజి, కైరాతి, వలి, గౌస్, సారధి, అబీబ, ఖాశిం, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంజునాధ ఈశ్వర్‌కు సత్కారం

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాంఘీక, నాటక కళాకారుడు రేడియో టీవి ఆర్టిస్టు దేవిశెట్టి మంజునాధ ఈశ్వర్‌ను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి



జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిహితులు యు.రాజ్యలక్ష్మీ, సిహెచ్ తేజశ్రీ, నలుకుర్తి విజయ, డి.శ్రీలక్ష్మీ, కె.శ్రీనివాస్, రాంబాబు, భవాని, జగన్, రాఘవరావు, భాస్కర్, ప్రసాద్, నరసింహారావు, మధు, రామరాజు, సంగమేశ్వర్, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ




క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలకు ఎంపికైన 121మందిని ఆయన అభినందించారు. వారు 2.5లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. తమ కళాశాలలో చదువుతున్నన యువత పెడదోవ పట్టకుండా చిత్తశుద్ధితో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకుంటున్నారని, ఈ సందర్భంగా తాను గర్వపడుతున్నాను అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# తహశీల్దార్ కార్యాలయానికి 6 అర్జీలు

**తెనాలి, జనవరి 23, ప్రభాత వార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో సోమవారం తెనాలి తహశీల్దార్ కార్యాలయానికి ఆరు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ కె.రవిబాబు తెలిపారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందజేయడం జరిగిందని అన్నారు.



# నేతాజీకి నివాళులు అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి 23:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని ఇద్దరు నేతలు ట్విట్టర్ వేదికగా నివాళులర్పించారు. 'పరాక్రమ్ దివస్ సందర్భంగా భరతమాత ముద్దుబిడ్డ నేతాజీకి నివాళులు. ఆయన ధైర్యసాహసాలు, వీర పరాక్రమం, దేశభక్తి ఆదర్శనీయం. నేతాజీ నాయకత్వంలో లక్షలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు భారతీయులంతా ఎప్పటికీ రుణపడి ఉంటారు అని ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు. పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీకినివాళులు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన భాగస్వామ్యాన్ని స్మరించుకుందాం. బ్రిటీష్ పాలకులపై నేతాజీ వీరోచిత పోటారం మరువలేనిది. ఆయన కలలుకన్న భారత్‌ను సాకారం చేసేందుకు కృషి చేస్తున్నాం అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. జనవరి 23, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కేంద్రం పరాక్రమ్ దివస్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే.



## నౌకాదళంలోకి ఐఎన్ఎస్ వగీర్!


**న్యూఢిల్లీ, జనవరి 23:** భారత నౌకాదళంలోకి మరో జలాంతర్గామి చేరింది. ఐఎన్ఎస్ వగీర్‌ను నౌకాదళానికి అప్పగించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ పాల్గొన్నారు. ఈ సబ్‌మెరైన్‌తో భారతనౌకాదళ సామర్థ్యాలు మెరుగుపడతాయి. దేశ ప్రయోజనాలను ఇది శత్రువులనుంచి కాపాడుతుంది. అంతేకాకుండా సంక్షోభ సమయంలో కీలకమైన నిర్ణయాత్మకమైన ఇంటెలిజెన్స్, నిఘా, పర్యవేక్షణలను అందిస్తుంది' అని నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రాజెక్టు 75 కింద నిర్మించిన ఐదో డీజిల్ ఎలక్ట్రిక్ సబ్‌మెరైన్ ఇది.' వగీర్' అంటే షార్క్ చేప. నిశ్శబ్దంగా, భయం లేకుండా పనిచేయడం దీని ప్రధాన సామర్థ్యం. ఈ పేరును 1973-2001 వరకు వినియోగించిన ఓపాత సబ్‌మెరైన్ నుంచి తీసుకొన్నారు. ఈ కొత్త సబ్‌మెరైన్‌ను మాజిగావ్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించింది. దీని కోసం ఫ్రాన్స్ నుంచి సాంకేతికత భారత్‌కు బదలీఅయింది. ఈ సబ్‌మెరైన్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమ సోనార్లను అమర్చారు. అంతేకాకుండా దీనిపై వైర్ గైడెడ్ టార్పిడోలు కూడాఉన్నాయి. ఈ జలాంతర్గామి నుంచి సబ్ సర్ఫేస్ టూ సర్ఫేస్ క్షిపణులను ప్రయోగించవచ్చు. దీంతో ప్రత్యర్థి నౌకాదళంపై వేగంగా దాడి చేసే సామర్థ్యం లభిస్తుంది. స్పెషల్ ఆపరేషన్ల కోసం శత్రు స్థావరాల్లోకి మెరైన్ కమాండోలను పంపించే సామర్థ్యం ఈ జలాంతర్గామికి ఉంది. సముద్రం మధ్యలో, తీరాలకు అత్యంత సమీపంలో కదూఅ ఐఎన్ఎస్ వగీర్‌ను మోహరించవచ్చు. దేశీయంగా నిర్మించిన అత్యాధునిక సబ్‌మెరైన్లలో ఇదొకటి. దీనిని 2020 నవంబర్‌లోనే ఆవిష్కరించగా, నాటి నుంచి ఫిబ్రవరి 2022 వరకు సముద్రంలో ఆయుధాలు, సోనార్లు సహా వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు.



## ఓ వృద్ధ టీచర్‌ను రోడ్డుపై లాఠీలతో కొట్టిన మహిళా కానిస్టేబుళ్లు

**పాట్నా, జనవరి 23:** బీహార్‌లోని కైమూర్‌లో అమానవీయ ఘటన జరిగింది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు 65 ఏళ్ల వృద్ధుడైన ఓ టీచర్‌ని విచక్షణారహితంగా కొట్టారు. నావల్ కిషోర్ పాండే అనే వృద్ధ టీచర్ డిపిఎస్ పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్నారు. పాఠశాలనుంచి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈఘటన జరిగింది. ఆయన వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. అది పట్టించు కోకుండా పాండే రోడ్డుదాటేందుకు యత్నించారు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఆయన్ని ఆపేందుకు యత్నించారు. వారిని అతడు పట్టించుకోకుండా ముందుకు వెళ్లేందుకు యత్నించారు. దాంతో, ఆగ్రహానికి గురైన కానిస్టేబుళ్లు ఆయన్ని రోడ్డుమీదే ఆపి లాఠీలతో కొట్టారు. అది గమనించిన ఓవ్యక్తి ఆ ఘటనను వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్టుచేశారు. దాంతో, అది వైరల్ అయింది. ఆ వీడియో చూసిన పోలీస్ అధికారులు ఆ ఇద్దరు కానిస్టేబుళ్లను 3 నెలలపాటు విధుల నుంచి తప్పించారు.

## కేరళలో ఘోర ప్రమాదం ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి



**తిరువనంతపురం, జనవరి 23:** కేరళలోని అలప్పుజ జిల్లాలో సోమవారం తెల్ల వారుజామున ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు చని పోయారు. మృతులంతా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉద్యోగులని పోలీ సులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వివరించారు. సోమవారం తెల్లవారు జామున బియ్యం బస్తాల లోడ్‌తో ఆంధ్రప్రదేశ్ నుంచి అలప్పుజ వెళుతున్న లారీ ఈ ప్రమాదానికి కారణమైందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన అయిదుగురూ తిరువనంతపురంలోని ఇస్రో క్యాంటిన్ ఉద్యోగులని వివరించారు. అలప్పుజ నుంచి తిరువనంతపురం వెళుతుండగా వాళ్ల ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టిందని వివరించారు. కాగా మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం అలప్పుజ మెడికల్ హాస్పిటల్‌కు తరలించామని, ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతామని పోలీసులు వివరించారు.

# రాహుల్‌తో కాశ్మీరీ పండిట్ల భేటీ

## వారి టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ హామీ

**జమ్ము, జనవరి 23:** జమ్ములో భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కాశ్మీరీ పండిట్ల బృందం కలిసింది. సాంబా జిల్లాలో యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా పండిట్ల ప్రతినిధుల బృందం రాహుల్‌తో భేటీ అయింది. రాహుల్‌తో సమావేశమైన వారిలో కాశ్మీర్ నుంచి వలస వెళ్లిన పండిట్లున్నారు. తమ సమస్యల గురించి వారు రాహుల్‌కు వివరించారు. తమను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులు జరుపుతున్న అంశం, బాధితులకు పరిహారంతోపాటు పలు సమస్యల్ని వారు రాహుల్ దృష్టికి తెచ్చారు. రాహుల్‌ను కలిసిన బృందంలో ఒకరైన సామాజిక కార్యకర్త అమిత్‌కౌల్ మాట్లాడుతూ తాము రాహుల్‌ను జగ్తీ టౌన్‌షిప్‌కు రావాలని కోరామన్నారు. కాశ్మీర్‌నుంచి వలస వెళ్లిన పండిట్ కుటుంబాల కోసం ఆ టౌన్‌షిప్‌ను జమ్మూ, శ్రీనగర్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేశారు. కాశ్మీర్ వెళ్లే క్రమంలో టౌన్‌షిప్‌ను సందర్శిస్తానని రాహుల్ తెలిపారని ఆయన వెల్లడించారు.

యుపిఎ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ప్యాకేజీ కింద ఉద్యోగాలు పొందిన తాము గత ఆరు నెలలుగా నిరసన తెలుపుతున్నామని రాహుల్‌కు వివరించామని కౌల్ తెలిపారు. సమ్మె కారణంతో తమ వేతనాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు. యుపిఎ హయాంలో 2008లో 4000మంది పండిట్లకు వివిధ శాఖల్లో ఉద్యోగాలు కల్పించారు. గతేడాది హింసాత్మక ఘటనల అనంతరం కాశ్మీర్‌లోయలో పని చేస్తున్న వారిలో చాలా మంది ఉద్యోగాలు వదిలేసి వేరేచోట్ల తలదాచు కుంటున్నారు. బుద్గాంజిల్లాలోని ఓ కార్యాలయంలో పని చేస్తున్న రాహుల్‌భట్ అనే పండిట్‌ను ఉగ్రవాదులు గతేడాది మే 12న కాల్చిచంపారు. ఆ తర్వాత మరికొన్ని హింసాత్మక ఘటనలు జరిగాయి. దాంతో,లోయలో పనిచేస్తున్న పండిట్లు తమను వేరేచోటికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యల గురించి పార్లమెంట్‌లోనూ, బయటా ప్రస్తావిస్తానని రాహుల్ హామీ ఇచ్చారని కౌల్ తెలిపారు. తమ సమస్యల గురించి రాహుల్ ఎంతో ఓపికతో విన్నారని రాహుల్‌ను కలిసిన ప్రతినిధుల్లో మరొకరైన జితేంద్ర కచ్రూ తెలిపారు. తమ సామాజికవర్గం సమ స్యల్ని రాహుల్ దృష్టికి తెచ్చినపుడు హృదయ పూర్వకంగా స్పందించారని జితేంద్ర తెలిపారు. బిజెపిపై జితేంద్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ తమ సమ స్యల గురించి ఆలోచించకుండా మత విద్వేషాన్ని వ్యాప్తి చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన విమర్శించారు. కాశ్మీర్‌లో మిలిటెంట్ చర్యలు ప్రారంభం కావడానికి ముందు హిందూ, ముస్లింలం ఎంతో సఖ్య తగా జీవించామని ఆయన గుర్తు చేశారు. తమ సం స్కృతి, వస్త్రధారణ, ఇంటి పేర్లు ఒకే విధంగా ఉం టాయని ఆయన తెలిపారు.




## హిజాబ్ నిషేధం కేసు అత్యవసర విచారణకు సుప్రీం ఓకే



**బెంగళూరు, జనవరి 23:** కర్ణాటకలో హిజాబ్ నిషేధం వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం సోమవారం దీన్ని అత్యవసరం విచారణ జాబితాలో చేర్చింది. అలాగే ఈ కేసు త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కర్ణాటక హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా, పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని కోరారు. కర్ణాటకలోని ప్రభుత్వ కళాశాలల్లో హిజాబ్ కారణంగా చాలా మంది బాలికలు తరగతులకు హాజరు కావడం లేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రైవేట్ కాలేజీలకు షిఫ్ట్ అయ్యారని తెలిపారు. తలకు స్కార్ఫ్ ధరించడంపై ఆంక్షలు విధించిన కారణంగా ఒక సంవత్సరం నష్టపోయిన బాలికల ఉదంతాన్ని మీనాక్షి ప్రస్తావించారు. ఫిబ్రవరి 6న ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఆమె తెలిపారు.' చాలా మంది అమ్మాయిలు చదువు మానేయాల్సి వచ్చింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 16న ప్రారంభమవుతున్నాయి. ఇంకో విద్యా సంవత్సరం నష్టపోకుండా ఈ విషయంపై అత్యవసరంగా ఆదేశాలు కావాలి అని మీనాక్షి వాదించారు. వాద నలు విన్న సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ కోర్టు దీనిని పరిశీలించి, అత్య వసర విచారణ జాబితాలో చేరుస్తుందన్నారు. ఈ కేసుకు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని సిజెఐ అన్నారు.

## చూస్తుండగానే బోల్తాపడిన క్రేన్: ముగ్గురు మృతి

**తిరువనంతపురం, జనవరి 23:** తమిళనాడులో ఘోరం జరిగింది. అరక్కోణం సమీపంలో నిర్వహించిన ఓ ఆలయ ఉత్సవాల్లో భక్తులపై క్రేన్ బోల్తా పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. మరో 9 మందికి గాయాలయ్యాయి. చెన్నై సమీపంలోని నెమిలిలోని కిల్వీధి గ్రామంలో ద్రౌపతి అమ్మన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు వచ్చారు. మైలేరు ఉత్సవాల్లో భాగంగా స్థానిక గ్రామానికి చెందిన వారు క్రేన్‌పై దేవతా విగ్రహాలను ఊరేగించారు. భక్తులు అందిస్తున్న పూలమాలలను అమ్మవారికి అలంకరించేందుకు 25 అడుగుల ఎత్తైన క్రేన్‌పై ముగ్గురు వ్యక్తులు నిలబడి ఊరేగింపు కొనసాగించారు. అయితే క్రేన్‌పై బరువు ఎక్కువవడంతో క్రేన్ ఒక్కసారిగా బోల్తాపడింది. దీంతో క్రేన్‌పైనున్న ముగ్గురు వ్యక్తులు కిందపడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అయితే ఉత్సవాలను చాలా మంది తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ఇలా క్రేన్ బోల్తా పడుతున్నప్పుడు కూడా విడియో తీశారు. ఈ విడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,015

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,015కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,346 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,735కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,29,451కి చేరింది. అందులో 67,56,656 మంది కోలుకున్నారు.71,572మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,691 చేరింది.అందులో 40,32,231 మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,602కి చేరింది.అందులో 35,56,517 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## దక్షిణాదికి త్వరలో మరో 3 వందే భారత్ రైళ్లు



**న్యూఢిల్లీ, జనవరి 23:** దక్షిణాదికి త్వరలో మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాబోతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పటికే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపుతోన్న భారతీయ రైల్వే మరో మూడు సెమీ హైస్పీడ్ రైళ్లను పట్టాలెక్కిం చేందుకు ప్రణాళికలు రచిస్తు న్నట్లు అధికారిక వర్గాల పేర్కొం టున్నాయి. ఈ కొత్త రైళ్లు కాచి గూడ నుంచి బెంగళూరు. సికిం ద్రాబాద్ నుంచి తిరుపతి. సికింద్రాబాద్ నుంచి పుణె నగరాల మధ్య సర్వీసులందించనున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో తొలి వందే భారత్ రైలును చెన్నై, బెంగళూరు, మైసూరు మధ్య గతేడాది నవంబర్‌లో ప్రారంభించగా ఇటీవల సంక్రాంతి కానుకగా తెలుగు రాష్ట్రాల మధ్య మరో రైలు సర్వీస్‌ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్, విశాఖప ట్నం మధ్యసర్వీసులు ప్రారం భమైనప్పట్నుంచి ఈ రైలు 100శాతం ఆక్యుపెన్సీతో నడుస్తోం దని అధికారులు చెబుతున్నారు. మరోవైపు కర్ణాటక, తెలంగాణలో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండటం, వచ్చే ఏడాదిలో ఏపి అసెం బ్లీ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరగ నుండటంతో కేంద్రప్రభుత్వం ఆయారాష్ట్రాలపై ప్రత్యేకంగాదృష్టి సారిస్తోంది. దక్షిణాదిపై పట్టుసాధించేందుకు బిజెపిశ్రేణులు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## రాజీనామా చేయాలనుకుంటున్నా..


# మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ



**ముంబయి, జనవరి 23:** మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ గవర్నర్ పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు ఇటీవల ప్రధాని మోడీకి చెప్పానని వెల్లడించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని ఆయన పేర్కొన్నారు. దీంతో, 80 యేళ్ల కోశ్యారీ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.' ఇటీవల మోడీ ముంబయి పర్యటనకు వచ్చిన సమయంలో ఆయనతో ఓ విషయాన్ని పంచుకున్నా. అన్ని రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని అనుకుంటున్నట్లు చెప్పాను. నా శేష జీవితాన్ని పుస్తకాలు చదవడం, రాయడం, ఇతర వ్యాపకాలతో గడపాలనుకుంటున్నా. ప్రధాని మోడీ నాపై ఎప్పుడూ అభిమానం చూపిస్తారు. ఈ విషయంలోనూ అలాగే స్పందిస్తారని ఆశిస్తున్నా అని కోశ్యారీ వెల్లడించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోశ్యారీ అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో ముఖ్యమంత్రిగా తెల్లవారుజామునే ప్రమాణస్వీకారం చేయించడం,మహా వికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన 12మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తిరస్కరించడంలాంటి ఘటనలతో ఆయన వార్తల్లో నిలిచారు. ఇటీవల మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఆ రాష్ట్ర నేతల నుంచి తీవ్ర విమర్శలనెదుర్కొన్నారు. శివాజీని పాతతరం నాయకుడంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆయణ్ని వెంటనే రీకాల్ చేయాలని మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి, కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

## బ్యాంకు దోచి, ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని పరార్

### 25 యేళ్లకు పోలీసులకు చిక్కిన మహిళ




**బీజింగ్, జనవరి 23:** ప్లాస్టిక్ సర్జరీ చేసుకుని, బ్యాంకులో తాను చేసిన దొంగతనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసింది చైనాకు చెందిన మహిళ. తన నేరాన్ని దాచి, కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఆమె చివరకు 25 ఏళ్లకు పోలీసులకు చిక్కింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చైనాకు చెందిన ఆ మహిళ పేరు చెన్ వైల్. 1997లో ఆమె యెకింగ్‌లోని చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంకులో క్లర్క్‌గా విధులు నిర్వర్తించేది. ఆ సమయంలో ఒకరోజు బ్యాంకింగ్‌వ్యవస్థలోని ఒక లోపాన్ని గుర్తించింది. నగదును ఉపసంహరించుకునే ముందు డబ్బు మొత్తాన్ని ఎడిట్ చేసుకునే అవకాశం ఉందని గ్రహించింది. దానిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని యోచన చేసింది. అందుకు తగ్గట్లే తన ఖాతాలో మొత్తం డబ్బును ఎడిట్ చేసి తనకు కావాల్సినంత జతచేసి, దానిని ఉపసంహరించుకోవాలనుకుంది. అందుకు తగ్గట్లే తన ప్రణాళికను అమలుచేసింది. ఆ డబ్బును డ్రా చేసిన వెంటనే ఆసుపత్రికివెళ్లి ప్లాస్టిక్ సర్జరీతో తన రూపురేఖలను మార్చుకుంది. ఆ తర్వాత తన పుట్టింటికి వెళ్లి, వారి కోసం కొంత డబ్బును అక్కడ దాచింది. వారు దానిని దాచేసుకునే విధంగా ఖాతా పుస్తకాలను అక్కడ పెట్టింది. తర్వాత ఆమె ద్వారా ఈ విషయం తెలు సుకున్న కుటుంబ సభ్యులు ఇది సరికాదని వారించారు. వారు ఆ సొమ్ము ను బ్యాంకుకు తిరిగి ఇచ్చేశారు కూడా. ఆమె మాత్రం వారి మాట వినకుండా వేరే ప్రావిన్సుకు వెళ్లిపోయింది. అక్కడ పేరు మార్చుకుని, వేరే పెళ్లి చేసుకుంది. ఒక కుమార్తెకు జన్మనిచ్చింది. వ్యాపార వేత్తగానూ ఎదిగింది. అయితే ఆ దొంగతనానికి పాల్ప డక ముందు ఆమెకు వివాహం కావడం గమనార్హం. ఆమెను గుర్తించేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. 1997 నుంచి వారు దర్యాప్తు కొనసాగిస్తూనే ఉన్నారు. చివరకు ఇటీవల ఆమె పోలీసులకు చిక్కింది. అప్పటివరకు రెండో భర్త, కుమార్తెకు ఆమె గతం తెలియదని తెలుస్తోంది. ప్రస్తుతం అవినీతి, విడాకులు ఇవ్వకుండానే రెండో వివాహం, గుర్తింపు మార్చుకోవడం వంటి నేరాల కింద ఆమెపై కేసులు నమోదు చేశారు.

## అమెరికాలో కాల్పులు జరిపిన వృద్ధుడు ఆత్మహత్య

### భార్యతో విడాకుల వల్ల మానసిక ఆందోళనతో ఘాతుకం



**లాస్ ఏంజెల్స్, జనవరి 23:** అమెరికాలోని మాంటెరీ పార్క్‌లోని బాల్‌రూమ్ డ్యాన్స్ స్టూడియోలో మారణహోమానికి కారణమని భావిస్తున్న వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. షాట్‌గన్‌తో తనకు తానే కాల్చుకున్నట్లుగా అతడి శరీరంపై గాయం ఉందని పోలీసులు తెలిపారు. అనుమానితుడు చైనా నుంచి వలస వచ్చిన హూ కాన్ ట్రాన్(72)గా గుర్తించారు. ట్రాన్ కాల్పులకు పాల్పడిన తర్వాత కొందరు వ్యక్తులు అతడి ఆయుధాన్ని లాక్కున్నట్లు సమాచారం. అతడు గతంలో ట్రక్కు డ్రైవర్‌గా పని చేశాడు. కాల్పులు జరిపిన డ్యాన్స్ స్టూడియోకు తరచూ వచ్చేవాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడ అతడి మాజీ భార్యతో కలిసి కాలక్షేపం చేసేవాడని వారు తెలిపారు. అతడు 2006లోనే భార్య నుంచి విడాకులు పొందాడు. ఘటనా స్థలానికి సమీపంలోని సాన్ గాబ్రియేల్‌లో అతడు నివాసం ఉండేవాడు. స్టూడియోలోని వ్యక్తులతో అతడికి పడేది కాదని స్థానికులు తెలిపారు. అతడికి కోపం ఎక్కువని కూడా వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు మాజీ భార్యను వెతుక్కుంటూ అతడు డ్యాన్స్ స్టూడియోకు వచ్చాడని స్థానిక మీడియా పేర్కొంది. అక్కడ ఆమెను చూడగానే విచ్చలవిడిగా కాల్పులు జరిపినట్లు చెబుతున్నారు. లాస్‌ఏంజెల్స్‌లోని బాల్‌రూం డ్యాన్స్ క్లబ్ వద్ద శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటనలో 10మంది చనిపోయిన విషయం తెలిసిందే. మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డది ట్రాన్ అనే వృద్ధుడిగా స్థానిక పోలీసులు గుర్తించారు. భార్యతో విడాకుల అనంతరం మానసికంగా ఆందోళనలో ఉన్న ఆ వృద్ధుడు విచక్షణ కోల్పోవడం వల్లే కాల్పులకు పాల్పడ్డట్టు భావిస్తున్నారు.

## చీకటిలో పాకిస్థాన్

### నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం



**ఇస్లామాబాద్, జనవరి 23:** తీవ్ర ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్‌కు సోమవారం ఉదయం మరో ఇబ్బంది ఎదురైంది. నేషనల్ గ్రిడ్‌లో భారీ వైఫల్యం చోటు చేసుకోవడంతో పాకిస్థాన్ ప్రజలు కరెంటు కోతలు చవిచూశారు. ఈ మేరకు అక్కడి ఎనర్జీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.' ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం, ఉదయం 7.34 గంటల సమయంలో నేషనల్ గ్రిడ్‌లో వైఫల్యం ఎదురైంది. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు ఈ పరిస్థితికి దారితీసింది. ఇదేమీ పెద్ద సంక్షోభం కాదు. వెంటనే పునరుద్ధరణ చర్యలు ప్రారంభమయ్యాయి. కొన్ని గ్రిడ్స్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి' అని తన ప్రకటనలో పేర్కొంది. ప్రధాన నగరాలైన కరాచీ, ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్‌లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించింది. 2021లో కూడా పాకిస్థాన్ ఈ తరహా గ్రిడ్ వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఒకరోజు తర్వాత సాధారణ పరిస్థితికి చేరుకుంది. తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటోన్న పాక్, దేశవ్యాప్తంగా చాలా గంటల పాటు కరెంటు కోతలు విధిస్తోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం తగ్గించేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల పనివేళలను కుదించడంతో పాటు మాల్స్, ఫ్యాక్టరీలు కూడా తొందరగా మూసివేయాలని ఆదేశించింది. రాత్రివేళల్లో వేడుకలపైనా నిషేధం విధించింది. ప్రస్తుతం పాక్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయింది. అక్కడ మూడు వారాల దిగుమతులకు సరిపడా విదేశ మారక ద్రవ్యం మాత్రం మిగిలి ఉంది. కరోనా, ప్రకృతి విపత్తులు ఆ దేశాన్ని కుంగదీశాయి. దాంతో అక్కడ గోధుమ పిండి కోసం తొక్కిసలాట లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

## నేటి నుంచి ఉత్తరభారతంలో భారీ వర్ష సూచన..



**న్యూఢిల్లీ, జనవరి 23:** జనవరి 24 నుంచి ఢిల్లీతోపాటు ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. పర్వతాల్లో మంచు కురిసే అవకాశం ఉందని, పశ్చిమ హిమాలయాల్లో చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాతావరణం మేఘావృతమై తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రాయ్ తెలిపారు. గత రెండు వారాలుగా కొనసాగుతున్న చలి కొంతమేర తగ్గుముఖం పట్టింది. కానీ ఉత్తరాది నుంచి వీస్తున్న గాలుల కారణంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో చలితీవ్రత కొనసాగుతోంది. నాసిక్, జల్గావ్, విదర్భలోని కొన్ని జిల్లాల్లో రానున్న రెండు రోజుల పాటు చలి వాతావరణం ఉండే అవకాశం ఉంది. కానీ వాతావరణ శాఖ ఇచ్చిన సూచన ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 2 మధ్య మరఠ్వాడా, విదర్భ, పరిసర ప్రాంతాల్లో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 25వ తేదీ నుంచి మేఘావృతమైన వాతా వరణం కొనసాగే అవకాశం ఉంది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. ఢిల్లీ సహా ఉత్తర భారతదేశం మొత్తం రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అందువల్ల జనవరి 23 నుంచి మళ్లీ చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశంఉంది. వచ్చేవారంనుంచి ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాం తాల్లో వర్షాలు, కొండప్రాంతాల్లో మంచు కురు స్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

# రోడ్ల దుస్థితిని గమనించి మరమ్మతులు చేసేందుకు ప్రత్యేక యాప్

### అధిక సామర్థ్యపు వాహనాల రాకపోకల వల్ల పాడవుతున్న రోడ్లను ఎఫ్‌డిఆర్ విధానంలో నిర్మాణం

### రహదారులు భవనాల శాఖపై సీఎం జగన్ సమీక్ష

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** విషప్రచారాలు.తప్పుడు కథనాలు అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తున్న ప్రభుత్వానికి ఎంతమాత్రం అడ్డంకి కాదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యచరణ చేపట్టిందన్నారు.అసెంబ్లీ నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు.కొన్ని జిల్లాలో రోడ్లు వేసినప్పటికి అత్యధిక సామర్థ్యంతో కూడిన వాహనాలతో పాడవుతున్నాయన్నారు.ఇకపై అలా జరుగకుండా ఆ రోడ్లుతో సహా అన్ని రహదారులు కనీసం రెండేళ్ళ వరకు మరమ్మత్తులు,నిర్వహణ పనులకు రాకుండా పటిష్టం నిర్మించాలని అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో తాను చాలా సీరియస్‌గా ఉంటానని స్పష్టం చేసారు.సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సీఎం జగన్ రహదారులు,భవనాల శాఖపై సమీక్షను నిర్వహించారు.పట్టణాలు, నగరాల్లో ఎప్పటికప్పుడు రోడ్ల మరమ్మత్తులను చేసేందుకు ఉద్దేశించిన ఏపీసీఎం ఎంఎస్ యాప్‌ను సమీక్షా సమావేశంలో సీఎం జగన్ ప్రారంభించారు.స్థానిక ప్రజాప్రతినిధులు,పౌరులు ఎవరైనా ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారేఉ.యాప్ ద్వారా దీనికి సంబంధించిన ఫోటోలను అప్‌లోడ్ చేసే అవకాశం ఉంది. జియో కోర్డినేట్స్‌తో పాటు ఫిర్యాదు నమోదు చేయవచ్చునన్నారు.దీనిపై కమాండ్ కంట్రోల్ రూం కుడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని



యాప్‌ను ప్రారంభిస్తున్న సీఎం జగన్

వెంటనే చర్యలు చేట్టాలన్నారు.రాష్ట్రంలో మరమ్మత్తులున్న రోడ్లలన్నింటికి నిర్దిష్ట వ్యవధి వాటిని పూర్తి చేయాలన్నారు.రహదారుల నడుమ వంతెనల నిర్మాణం వేగవంతంగా జరగాలన్నారు. పాతదారులను అత్యంత శ్రద్ద తీసుకుని బాగుచేయడం,కొత్త వాటిని నాణ్యత్తో నిర్మించాలన్నారు.ఈ విషయంలో పర్యవేక్షణ లోపిస్తే గుత్తేదారులదే రాజ్యమగుతుందన్నారు.అధికారులు ప్రతి అంగుళం విషయంలో పర్యవేక్షణ కలిగి వుండాలన్నారు.రోడ్డు వేశాక కనీసం ఏడేళ్ళపాటు పాడవ్వకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల క్రమం తప్పకుండా రోడ్లు మెయిటెన్స్ అవుతాయన్నారు. నిర్వహణకుడా సజావుగా,నాణ్యతతో సాగుతుందన్నారు.అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు.ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా,గుంటూరు వంటి జిల్లాలో నేల స్వభావం రీత్యా రోడ్లు త్వరగా పాడైపోతున్నాయన్నారు,భారీ వాహనాలు తిరిగే సరికి కుంగిపో తున్నాయన్నాయని తెలిపారు. ఇలాంటి చోట్ల ఫుల్ డెప్త్ రిక్లమే షన్(ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని వాడాలని అధికారులు ప్రతిపాదించారు. అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చన సీఎం ఖర్చు ఎక్కువైనా నాణ్యత బాగుంటుందన్నారు. మొదటి దశలో 1000 కిలో మీటర్లు మేర ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో చేపట్టాలన్నారు. వచ్చే జూన్,జూలై కల్లా ఈ పద్దతిలో నిర్దేశం చుకున్న మేరకు రోడ్లు వేయాలన్నారు. అసంపూర్తిఆ ఉన్న వంతెనల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. విశాఖ నుంచి బోగాపురానికి వెళ్ళే రోడ్డుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్డు బాగుచేసిన తరువాత నాడు,నేడుద్వారా ప్రజల ముందు పెట్టాల న్నారు.ఇవన్ని ఆయా ప్రభుత్వశాఖ వెబ్‌సైట్లుల్లో పెట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్య మంత్రులుబూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర,మంత్రి దాడిశెట్టి రాజా, పురపాలక పట్టణాభివృద్ది శాఖ సీఎస్ వై.శ్రీలక్ష్మి, పంచాయ తీరాజ్,గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది, ఆర్ధిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ,గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, రవాణాశాఖ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాఘ పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 23, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్ధం భకజన శ్రేయస్సు కోసం హిందూ ధర్మప్రచార నిమిత్తం ప్రతి నెలా పౌర్ణమి రోజున ఉదయం 6 గంటలకు నిర్వహించే ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఆదివారం పిబ్రవరి 5న మాఘమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహించుటకు నిర్ణయించడమైనది. భక్తులతో బయల్దేరిన గిరి ప్రదక్షిణ షుమారు 7 కి॥మీ కాలినడకన కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, కబేళా సెంటర్, మిల్క్‌ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, శ్రీనివాసమహాల్, బ్రాహ్మణవీధిల మీదుగా ఉదయం 8 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షిణ పూర్తగుతుందని, ఈ నెల 25న హుండీ లెక్కింపులు జరుగుతాయని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

## నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు

### ఫిబ్రవరి 1 వరకు కొనసాగింపు

### తెలంగాణ నుంచి 50 వేలమంది దరఖాస్తు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ఐఐటీల్లోని ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్ మొదటి విడత పరీక్షలు నేటి(మంగళవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1 వరకు పరీక్షలు కొనసాగుతాయి. మొదటి విడత మెయిన్ పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. దేశ వ్యాప్తంగా జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలకు 9 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ నుంచి సుమారు 50వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. జెఇఇ మెయిన్ రెండో విడత పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. మొదటి విడత సెషన్‌లో ఈ నెల 28న బీఆర్క్, బీప్లానింగ్ పరీక్షను నిర్వహిస్తారు. రెండు విడతల్లో వచ్చిన మార్కుల యావరేజ్ ఆధారంగా విద్యార్థులకు ర్యాంక్‌లను ప్రకటిస్తారు. జేఈఈ మెయ్దిన్ ర్యాంక్ ఆధారంగా జూన్‌లో జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి 2 గంటల ముందు నుంచే అనుమతించనున్నారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.

## ఇద్దరు పిల్లలుసహా తల్లి గోదావరిలో దూకి ఆత్మహత్య

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర గోదావరి నది వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన గోల్ హనుమాన్ పెద్ద బజారుకు చెందిన మానస, బాలాదిత్య, భవ్యశ్రీలుగా పోలీసులు గుర్తించారు. భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందడంతో మృతురాలు నిజామాబాద్‌ని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తు ఇద్దరు పిల్లని చదివాస్తూ జీవనం సాగిస్తుంది. భర్త మృతి చెందినప్పటి నుండి తన అన్న ఇంటి వద్ద పిల్లతో కలిసి ఉంటుంది. స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నారు. మృతికి సంబందించి కారణాలు తెలియాల్సి ఉంది.

## ఒక శాతం చందాతో నగదురహిత వైద్యం అందించాలి

### తెలంగాణ మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి



**హైదరాబాద్, జన్‌వరి 23, ప్రభాత వార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత వైద్య సహా యాన్ని ఏర్పాటు చేయాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం, పీఆర్‌టీయూ–టీఎస్, రాష్ట్ర నాలుగోతరగతి ఉద్యోగులు సంఘం వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేం దర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, పీఆర్‌టీయూ– టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సమా వేశంలో రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నగదురహిత వైద్య సదుపాయాన్ని అమలు చేయడం కోసం ఒక శాతం మూలవేతనంలో చందా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సంఘాల నేతలు మంత్రికి తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా తన వాటాగా నగదును ట్రస్ట్‌కు చెల్లించాలని కోరారు. 317 జీవో అమలులో భార్యాభర్తల బదలీల కేసుల పరిష్కారం చేయాలన్నారు. ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని..పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ పీఆర్‌సీ జీవోలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘాల నేతలు మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీశ్‌రావు ఈహెచ్‌ఎస్ అమలు చేయడం కోసం హెల్త్ సెక్రటరీ రిజ్వీకి ఆదేశాలు జారీ చేసి .. వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారని సంఘాల నేతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదలీలు, పదోన్నతుల కోసం షెడ్యూల్‌ను జారీ చేయడం పట్ల పీఆర్‌టీయూ టీఎస్ హర్షం ప్రకటించింది.

## నేడు కొండగట్టుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్

### అంజన్నను దర్శించుకుని ప్రచారరథం 'వారాహి'కి పూజలు

**మల్యాల, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ నేడు ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి రానున్నారు. ఈమేరకు జనసేనని పర్యటన షెడ్యూల్ ఖరారు కావడంతో పాటు వారాహికి వాహన పూజల ఏర్పాట్లు చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హైదారాబాద్ నుండి నేరుగా కొండగట్టు కు ఉదయం 11 గంటలకు చేరుకుని శ్రీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం జనసేన అధినేత



వారాహితో పవన్ కల్యాణ్

ప్రత్యేకించి ఏర్పాటు చేసుకున్న వారాహి వాహనంకు పూజలు జరపించనున్నారు. కొండగట్టు కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం కోడిమ్యాల మండలం పరిధిలోని నాచుపల్లి లో గల బృందావన్ రిసార్ట్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో కలిసి రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించే వ్యూహాలు చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చిస్తారు. అక్కడి నుండి ఆయన 32 రోజుల నరసింహా ఆలయాల సందర్శన యాత్రను ప్రారంభిచేందుకు మొదట ధర్మపురికి చేరుకుని శ్రీ నరసింహ స్వామిని దర్శించుకుని మిగిలిన 31 నరసింహ ఆలయాల సందర్శన ప్రారంభిస్తారు.

**పవన్ పర్యటనపై పోలీసుల భద్రత ఏర్పాట్లు**

కాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆలయానికి రాక సందర్భంగా పెద్ద ఎత్తున ఆయన అభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్, మల్యాల సిఐ రమణామూర్తి ఆధ్వర్యంలో కొండగట్టు ఆలయ పరిసరాలలో పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. కొండగట్టుకు మంగళవారం భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు సోమవారం కొండగట్టులో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పర్యటనకు సంబంధించిన భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

### ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులోని వత్సవాయి శివార్లలో

# అక్రమ ఇసుక రవాణా

### అడ్డుకొని ఆందోళన చేపట్టిన శ్రీరాం రాజగోపాల్





వత్సవాయి శివార్లలో అక్రమ ఇసుక రవాణాచేస్తున్న లారీలకు అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, టిడిపి కార్యకర్తలు, నాయకులు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జనవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా తెలంగాణకు ఇసుక రవాణా చేస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులెవ్వరూ స్పందించని పరిస్థితుల్లో రాత్రివేళ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. ఈదోపిడీని అరికట్టాలని, ఇప్పటికైనా పోలీసులు కళ్ళు తెరిచి అక్రమ ఇసుక రవాణాలపై కేసులు నమోదుచెయ్యాలని రాజగోపాల్ డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం నుండి తెలంగాణాకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు ప్రతిపక్షాలు, పత్రికలు ఎలుగెత్తిచాటుతున్నా పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోగా అవినీతిని ప్రోత్సహిస్తున్నారని రాజగోపాల్ ఆరోపించారు. పేదలు ఇళ్ళు నిర్మించుకునేందుకు ఇసుక ఇవ్వని జగన్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుక రవాణా చేయిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఇదే ఖర్మ అంటూ నినాదాలు చేశారు. సమాచారం తెలుసుకున్న అనంతరం సంఘటనా స్థలానికి వచ్చిన వత్సవాయి పోలీసులు కేసు నమోదు చేస్తామని హామీ ఇస్తూ ఇసుక లారీలను తీసుకువెళ్ళిన అనంతరం రాజగోపాల్ ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల టిడిపి నాయకులు వడ్లమూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా ఇసుక అక్రమ రవాణాపై రెండు లారీలను సీజ్‌చేయటంపాటు కేసు కూడా నమోదుచేశామని స్థానిక సిఐ అడపా నాగమురళి ప్రభాతవార్తకు తెలిపారు.

**నారా లోకేష్ యువగళంతో వైఎస్ఆర్‌సిపి వెన్నులో వణుకు**

**మొదలైంది : శ్రీరాం రాజగోపాల్:** తెలుగుదేశంపార్టీ యువనేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్ యువగళ యాత్ర చేపడుతుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారికి వెన్నులో వణుకు మొదలైందని, పాదయాత్రకు ఆటంకాలు కల్పించేందుకు శత విధానాలుగా ప్రయత్నిస్తున్నారని మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. సోమవారం జగ్గయ్యపేటలోని తన నివాసంలో టిడిపి నాయకులతో సమావేశమైన రాజగోపాల్ అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ఎక్కడ పర్యటించినా ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని, అలాగే యువనేత లోకేష్ పాదయాత్ర ద్వారా రోడ్డెక్కితే తమ పరిస్థితి ఏమిటని వైసిపి నేతలు, మంత్రులు, ఎంఎల్‌ఏలు కంగారుపడుతున్నారన్నారు. అనేకసార్లు కోర్టు ద్వారా చివాట్లు తినటం, ప్రజావ్యతిరేక విధా నాలతో వ్యవస్థలను కూల్చివేస్తుండటం, ప్రభుత్వ తప్పిదాలతో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కోర్టులో చేతులు కట్టుకుని నిల్చునే దుస్థితిని జగన్ తీసుకువచ్చారని ఆరోపించారు.

జగ్గయ్యపేట ప్రాం తంలో స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రజాపాలన గాలికి వదిలి సంపాదనే ముఖ్యధ్యేయంగా పెట్టుకుని తన అనుచరుల ద్వారా జేబులు నింపుకుంటూ పేదల కడుపుకొడుతున్నారని నిందించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున తెలుగుదేశంపార్టీ ఉద్యమం చేపట్టి నియోజకవర్గంలోని అక్రమార్కుల ఆటలు కట్టిస్తామని హెచ్చరించారు. కాగా విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి



నర్సాపూర్‌లో బిజెపి అధ్వర్యంలో జరిగిన వివిధ కుల సంఘాల సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుశోత్తం రూపాల తదితరులు

### ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు

### కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల

**నర్సాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వ హాయాంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని కేంద్ర మత్యశాఖ మంత్రి పురుశోత్తం రూపాల అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ సమీపంలోని ఓ పంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి వివిద కుల సంఘాల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అధ్యక్షతనలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కేంద్ర మత్య శాఖ మంత్రి పురుశోత్తం రూపాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిద కుల సంఘాల నాయకులతో ఆయన మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూప్రదాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో భారత దేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని ఆయన గుర్తు చేశారు. అయోధ్య మందిర నిర్మాణం, 370 అర్టికల్, కాశీలో నెలకొన్న సమస్యల పరిష్కారం వంటి సమస్యలను పరిష్కరించారని అన్నారు. నరేంద్ర మోడి రెండవ సారి అధికారంలోకి వచ్చాక కరోనా విపత్తు సంభవించగా దానిని అరికట్టడంలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. భారతదేశ ప్రజలకు ఎటువంటి ప్రాణహాని కలుగకుండా ఉచితంగా కరోనా వాక్సిన్ ఇచ్చిన ఘనతప్రధాన మంత్రి నరేంద్ర మోడి కే దక్కిందన్నారు.మన దేశంలో తయారు చేసిన కరోనా వాక్సిన్ ఇతర దేశాలకు పంపించడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం దేశంలో కరోనా ప్రభావం ఎంత మాత్రం లేదన్నారు కాగా ఇప్పటికైనా దేశంలో కరోనా విజృంబిస్తుందని ప్రజలు ఆసుపత్రులలో పట్టడం లేదన్నారు. ఈమేరకు దేశంలో బిజెపి పార్టీ పటిష్టవంతం కోసం బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా అధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో రానున్న రోజుల్లో బిజెపి అన్ని రాష్ట్రాల్లో భలోపేతమయ్యి అధికారం చేజిక్కించుకుంటుదన్నా ఆశాబావం ఆయన వ్యక్తం చేశారు.అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పె మాటలన్ని అబద్దాలేనన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా సిఎం కెసిఆర్ మోసం చేశాడని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజకిచ్చిన హామీలు నేరవేర్చని ఈ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పేరుతో ఢిల్లీకి వెళ్లడం ఎంత వరకు సమసంజసమని అన్నారు.ప్రస్తుతం బిజెపి పార్టీ పటిష్టవంతంగా తయారవుతుందని అన్నారు దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలోకాషాయం జెండా ఎగురవేయడం తో పాటు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నా దీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోబిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నర్సాపూర్ నియోజ.కవర్గ పాలక్ కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ గంగిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, బిజెపి సీనియర్ నాయకులు సింగాయిపల్లి రాంచందర్‌రావు,సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్,నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి సురేశ్, కన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, రాజేందర్, యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు నరసింహారావు నాయక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు వివిద కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫాంహౌస్ కుట్ర కేసు

# బిఎల్ సంతోష్, తుషార్‌కు సిట్ నోటీసులపై హైకోర్టు స్టే మరో ఆరువారాల పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో నిందితులుగా పేర్కొనబడిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన తుషార్‌లకు సిట్ జారీ చేసిన తాఖీదులపై హైకోర్టు ఇచ్చిన స్టే మరో ఆరు వారాలు పొడిగించబడింది. ఈ మేరకు హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది అక్టోబర్ నెల 26వ తేదీన వెలుగు చూసిన ఈ కేసుకు సంబంధించి రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు అరెస్టవడం తెలిసిందే. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి బిఎల్ సంతోష్, తుషార్ సహా అనేక మందికి తాఖీదులు జారీ చేసింది. ఇందులో నందకుమార్ సతీమణి, న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్ తదితరులు విచారణకు హాజరై తమ వాంగ్మూలం ఇచ్చారు.

అయితే బిఎల్ సంతోష్, తుషార్ సహా మరికొందరు హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. ఈ స్టే ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి బదిలీ చేస్తూ హైకోర్టు ఆ దేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను సర్కారు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా అక్కడ దీనిపై విచారణ జరుగుతోంది. మరో వైపు బిఎల్ సంతోష్, తుషార్‌లకు సిట్ నుంచి అందిన తాఖీదులపై హైకోర్టు గతంలో ఇచ్చిన స్టే గడువు సోమవారంతో ముగియడంతో వారి తరపు న్యాయవాది కోర్టుకు హాజరై స్టేను మరికొంత కాలం పొడిగించాలని వేడుకున్నారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి మొదట రెండు వారాల గడువు ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే ఈ కేసుకు స ంబంధించి హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై సర్కారు డివిజన్ బెంచ్‌లో పోరాడుతున్న విషయాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన విచారణ పూర్తయ్యేసరికి మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. దీంతో బిఎల్ సంతోష్, తుషార్‌లకు అందిన తాఖీదులపై వున్న స్టేను మరో ఆరువారాల పాటు పొడిగించి కేసు విచారణను అప్పటికి వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవార అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరరావు, తిరువీధి వెంకట నాగేశ్వరరావు, మేడం వెంకటలక్ష్మి, శివ, వెంకటేశ్వర్లు, చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** స్నేహ పూర్వక సంబంధాలు పెంచే క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ ఆధ్వర్యాన పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిశాయి. బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే



మాట్లాడారు. క్రీడా పోటీల వలన యువతలో దాగి ఉన్న నైపుణ్యత వెలువడుతుందన్నారు. గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల క్రీడాకారులకు స్నేహ పూర్వక సంబంధాలు పెరుగుతాయన్నారు. యువత ఇటువంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మెరుగ్గా రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ఎస్ఐలు బాలకృష్ణ, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి**

మాచర్ల పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డులో రూ. 8 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. వార్డుల్లో సీసీ రోడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ లైట్ల ఏర్పాటు తదితర వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కేను వైసీపీ నేతలు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

**మాచర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీన ప్రారంభించనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. మాచర్ల పట్టణంలో సోమవారం టీడీపీ నేతలు లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. వారు



మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, వాటిని తిప్పి కొట్టాలని కోరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాధిగా లోకేష్ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లోకేష్‌కు అండగా ఉండి పార్టీ భలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్నా రాంబాబు, సాతులూరి కుమార్, బాలశౌరి, పుల్లారావు, బ్రహ్మం, శ్రీను, అలేఖ్య, హనుమంతు, అంజి, వెంకటేశ్వర్లు, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

**కారంపూడి, జనవరి 23 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యకర్తలు నారా లోకేష్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నేత పంగులూరి అంజయ్య మాట్లాడుతూ నారా లోకేష్ కుప్పం నుంచి ఈనెల 27న యువగళం పేరుతో పాదయాత్ర చేయనున్నారని, 400 రోజులు 4 వేల కి.మీ.లు వరకు పాదయాత్ర చేసేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. 175 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ భలోపేతానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన ఎకు 'క్కవైందని, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన కోరారు. 40వ వసంతాలు పూర్తి చేసుకుంటున్న నారా లోకేష్‌కు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, గోళ్ల సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, బొల్నేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## రెండు గేదెలు మృతి

**కారంపూడి, జనవరి 23 ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమవ్వగా, అందులోని రెండు గేదెలు మృతిచెందిన సంఘటన మండలంలోని చింతపల్లిలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన చిరుమామిళ్ల రామలక్ష్మయ్య, వెంకటేశ్వర్లు తమ గొడ్ల చావిడిలో తమ రెండు గేదెలను కట్టేశారు. విద్యుత్ షార్ట్ సరూ క్యూట్‌తో ఇల్లు దగ్ధమవ్వగా అందులోని రెండు గేదెలు మృతిచెందాయి. వీటి విలువ రూ. 80 వేలు దాకా ఉంటుందని బాధితులు వాపోయారు. పిడుగురాళ్ల నుంచి ఫైర్ ఇంజన్ వచ్చే సరికే పూర్తి నష్టం జరిగిపోయింది.

# ఘనంగా నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతి

**దుర్గి, జనవరి 23, ప్రభాతవార్త :** నేజాతి సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతి సోమవారం దుర్గి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు



సుభాస్‌చంద్రబోస్ అందించిన సేవలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.యం అన్వర్‌భాషా, ఉపాధ్యాయులు నబీసాహెబ్, జి.సి.హెచ్ అనంతరామయ్య, సుబ్బారావు, ఆంజనేయులు, మరియబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**దుర్గి, జనవరి 23, ప్రభాతవార్త :** రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. సోమవారం ఆయన దుర్గి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రైతులతో సమావేశమయ్యారు.



ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నమోదును తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. పియం కిసాన్ లబ్ధిపొందేందుకు ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు కౌలు రైతు కార్డులను పొంది ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడి వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రంలో లభించే ఎరువులను ఉపయోగించుకోవాలన్నారు. రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంతకముందు రైతు భరోసా సిబ్బంది సాయిమార్కొండారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పాలువాయి బ్రహ్మానందారెడ్డి, మండల వ్యవసాయాధికారి అమీర్‌రెడ్డి, పశువైద్యాధికారి ప్రదీప్, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోటినాయక్, రాఘవ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**విజయపురిసౌత్, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల మండల అధ్యక్షుడు



నెరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అభిమానులకు, కార్యకర్తలకు కేక్‌ను పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వతేదీన కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు చెల్లూరి అప్పలరాజు, ఆదేపు కోటయ్య, గుండాల శ్రీను, రామాంజనేయులు, రామవత్ స్వామి, భగవత్, పెంటిబోయిన నూకరాజు, పవన్, మైలపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు, జనవరి 23 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడులో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు బెల్లంకొండ రాంగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, మిలటరీ మౌలాలి, గుంటుపల్లి వెల్లలచెరువు సురేష్,



నాగర్లమూడి రఘు, సూదిరెడ్డి నరసింహారావు, నెల్లూరి మల్లికార్జునరావు, షేక్.అజిముల్లా, షేక్.మలాట్ రఫీ, పర్వేజు, మునీరు, షేక్.హనీఫ్, కంచర్ల రమేష్, కంచర్ల రత్నబాబు, కంచర్ల పెద్దోడు, గుడిపూడి బాబురావు, పొడపాడు సర్పంచ్ కాసర బాధ హనుమంతరావు, కాశిపాడు గ్రామ సర్పంచ్ గొర్రె సాంబయ్య, కనగండ్ల మాజీ గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట్రావు, మోదుగుల చంద్రం, నల్లపనేని రమేష్, గోగులపాటి కోటేశ్వరరావు, మంచినీళ్ళ నాగేశ్వరరావు, షేక్.ముంతాజ్, సరిపూడి కృష్ణకుమారి, నూతక్కి ఈశ్వరి, కావూరి సుజాత, కోండ్రు పద్మలత, ఎలమంచిలి అరుణ, పాటిబండ్ల శివమ్మ, భూలక్ష్మి, వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

**క్రోసూరు, జనవరి 23 ప్రభాతవార్త :** జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ నాయకులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. రూ.5 లక్షలతో పాటు ఇనుము, ఇటుక, ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇవ్వాలన్నారు. క్రోసూరులో ఆదివారం సిపిఐ పోరుబాట గోడ పత్రికలను ఆవిష్కరించారు. జగనన్న కాలనీ



లబ్ధిదారులకు రూ.7 లక్షలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. రూ.లక్షా 80 వేలు సరిపోవన్నారు. కొన్ని గృహాలు అసంపూర్తిగా పునాదికే పరిమితం అయ్యాయన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వస్తే ఇంటి స్థలం, ఇళ్ళు నిర్మిస్తారని తెలిపారన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోతుగంటి నాగేశ్వరరావు, పి.యాదగిరి, పెంద్ర చిన్నబాబు, కోటయ్య, అంజమ్మ, వెంకటమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

**అచ్చంపేట, జనవరి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అచ్చంపేటలో సోమవారం సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా అచ్చంపేటలో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ పోరుబాట పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ బృందం ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి అభ్యున్నత సంతకాలు స్వీకరించారు. అర్జీలపై సంతకాలు సేకరించారు. ఈ



కార్యక్రమంలో అచ్చంపేట మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనాటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలు ఓట్లు దండుకొని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి గృహాలు కట్టిస్తామని చెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.1.80 లక్షలు ఇచ్చి మీరే ఇళ్ళు నిర్మించుకోమని చెప్పటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఒక ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండల సిపిఐ కార్యదర్శి ఏదుల మధుబాబు మాట్లాడుతూ జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇచ్చేంతవరకు సిపిఐ పోరుబాట నిర్వహిస్తుందని మధుబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిపిఐ కార్యదర్శి సంపంగిల ఏడుకొండలు, బాజీ, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనపర్రు జోసఫ్‌మేరి మాట్రిమోనియల్ చర్చి వేడుకలు

**నాదెండ్ల, జనవరి23, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో ఉన్న జోసఫ్‌మేరి మాట్రియోనియల్ చర్చి 125 సంవత్సరాల వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు



సోమవారం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్తిపాటితోపాటు నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, మండల పార్టీనాయకులు, కనపర్రు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 21వ వార్డులో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**చిలకలూరిపేట, జనవరి23, ప్రభాతవార్త:** పట్టణంలోని 21వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటివద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గత మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలగురించి



వివరించారు. అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు అండగా ఉండాలని అమె కోరారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ఒక టీస్టాల్ వద్ద ఆగి కార్యకర్తలతో కలసి ఆ టీస్టాల్‌లో అందరూ టీ త్రాగారు. అనంతరం వార్డులో పర్యటించారు. మంత్రితోపాటు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**సత్తెనపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** వాసవి అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారి జీవిత చరిత్రను తెలియజేశారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు.

# తెలుగుయువత ఆధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సత్తెనపల్లి తెలుగుయువత ఆధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం అందజేశారు. 3వ వార్డులో నివాసం ఉంటున్న కేసబోయిన కాంతమ్మ అనే మహిళకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ నాయకులు కాకుమాను సైదయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తం నాయక్, బాలాజీనాయక్, బలరాం, రసూల్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు పాల్గొన్నారు.



# ఓటమి భయంతోనే అరెస్ట్‌లకు పాల్పడుతున్నారు : జనసేన

**సత్తెనపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** ఓటమి భయంతోనే అరెస్ట్‌లకు పాల్పడుతున్నారని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జనసేన పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు తనపై వ్యక్తిగతంగా కక్ష్య పెంచుకున్నారని తెలిపారు. వారికి



భయపడేది లేదన్నారు. అక్రమాలపై పోరాడుతుంటే వారి గుండెల్లో వణుకు పుడుతుందన్నారు. నిషేధంలో ఉన్న లక్కీ డ్రా పేరిట కోట్ల రూపాయలు వసూలు చేశారన్నారు. అరెస్ట్‌లతో పోరాటాలను ఆపలేరని ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా యువగళం



పోస్టర్లను విడుదల చేశారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. డాక్టర్ కోడెల ఆధ్వర్యంలో అవయవదానంలో గిన్నీస్ రికార్డును సాధించడం జరిగిందని యువనేత శివరామ్ గుర్తు చేశారు. వైద్య పరీక్షలు పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నామని డాక్టర్ కోడెల శివరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజుపాలెం మండలంలో జనసేన నాయకుల పర్యటన

**రాజుపాలెం, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలో జనసేన నాయకులు సోమవారం పర్యటించారు. పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయన ఆలోచనలను ప్రతి ఒక్కరూ అమలు



చేయాలన్నారు. పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. గ్రామంలో ప్రజల నుండి మంచి స్పందన పార్టీకి ఉందని ఈ సందర్భంగా తోట నరసయ్య తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పోకాల నరసయ్య, గ్రంధి సదాశివరావు, కేదారి రమేష్, పి.శ్రీనివాసరావుపాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు లోకేష్ బాటలు

**సత్తెనపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** భావితరాల భవిష్యత్తుకు నారా లోకేష్ బాటలు వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నారా లోకేష్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.



యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు చేశామన్నారు. భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టడం జరిగిందన్నారు. లోకేష్ రాష్ట్రంలోని అవినీతి పాలనను పారద్రోలుతారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే లోకేష్ పాదయాత్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా పాదయాత్ర జరుగుతుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌటా శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, చంద్రశేఖర్, వెంకటకృష్ణ, బత్తుల నాగేశ్వరరావు, అమరేశ్వరరావు, పెద్దిరాజు, అజయ్, శ్రీను, పచ్చల నాగేశ్వరరావు, ఆంజనేయులు, నరసింహారావు, సుధీర్, సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**రాజుపాలెం, జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ పుట్టిన రోజు వేడుకలను రాజుపాలెం మండల హెడ్ క్వార్టర్‌లో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగం రాజా అధ్యక్షతన కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో యువత భవిష్యత్తు నిర్వీర్యం చేసిన ప్రస్తుత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, యువకుల కోసం యువగళం పేరుతో 400 రోజులు 4000 కిలో



మీటర్ల పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని నాయకులు కోరుకున్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా వాటన్నింటినీ అధిగమించి పాదయాత్ర పూర్తి చేస్తారని తెదేపా శ్రేణులు వారికి పూర్తి మద్దతుగా ఉంటారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ వాసా వెంకటేశ్వర్లు, పగడాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు శనగపూల నరసింహారావు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్.అల్లాభక్షు, నల్లబోతుల వాసు, చొక్కా శ్రీనివాసరావు, సకినాల ధర్మారావు, గణేష్, వెంకట్రావు, మొర్రిబోయిన వెంకటప్పయ్య, లేబాకుల బ్రహ్మయ్య, గంగవరపు రామలక్ష్మణులు, గుడారి గంగరావు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ టైంలో ఆ తప్పు రిపీట్ చేయొద్దు

## మాజీ లెజెండ్ గవాస్కర్ వార్నింగ్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో బిసిసిఐకి మాజీ లెజెండ్ వార్నింగ్ ఇచ్చాడు. గత వన్డే వరల్డ్‌కప్‌లో చేసిన పొరపాటు ఈ సారి చేయొద్దని గట్టిగానే చెప్పాడు. గత వరల్డ్ కప్ టైంలో అనవసర గణాంకాలు చూసి సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వారికి చోటిస్తే జరిగిన నష్టం గుర్తు చేసుకోవాలన్నాడు. ఈ వ్యాఖ్యలు చేసింది మరెవరో కాదు. టీమిండియా మాజీ లెజెండ్ సునీల్ గవాస్కర్. ఏ జట్టు అయినా వరల్డ్ కప్ వంటి టోర్నీలో రాణించాలంటే సెలక్షన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరైన జట్టును ఎంపిక చేయకపోతే అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది.



ఇదే విషయంపై మాట్లాడిన గవాస్కర్. మన మీడియా వాళ్లు వెళ్లి విదేశీ నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోతే చాలు. వాళ్లు తమ తమ దేశాలకు అనుకూలంగానే అభిప్రాయాలు చెప్తారు. చివరి వన్డే వరల్డ్ కప్‌లో అదే జరిగింది కదా. ఆ యేడాది ఐపిఎల్‌లో ఆడాడని కొత్త కుర్రాడి పేరును విదేశీ నిపుణులు గట్టిగా పుష్ చేశారు. చివరకు సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వాడిని ఎంపిక చేశారు. అతను కూడా ఆడింది తక్కువే అని గవాస్కర్ చెప్పాడు. భారత జట్టుకు ఆడగలిగే సత్తా లేని ఆటగాళ్ల గురించి మరీ ఎక్కువగా పదే పదే చూపించడం వల్ల కలిగే లాభం ఉండదని, సదరు ఆటగాడి వల్ల నిజంగా విలువైన ఆటగాడి అవకాశాలు దెబ్బతింటాయని అన్నాడు. గవాస్కర్ ఎవరి పేరూ చెప్పకపోయినా అతను ఎవరి గురించి అన్నాడో అందరికీ అర్థమైపోయింది.

గత వన్డే వరల్డ్‌కప్‌లో నాలుగు స్థానంలో అంబటిరాయుడును ఆడించాలని టీం మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. దాదాపు ఏడాది పాటు అతన్ని ఆ స్థానంలో ఆడించింది కూడా. కానీ చివర్లో జట్టును ప్రకటించినప్పుడు అతనికి అవకాశం దక్కలేదు. ఐపిఎల్‌లో ఫర్వాలేదనింపించిన విజయ్ శంకర్‌ను ఎంపి చేశారు. అతనో 3డి ప్లేయర్ అంటూ సెలెక్టర్లు కామెండ్ చేయడం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది. ఆల్‌రౌండర్ అయిన అతను భారత్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో కేవలం 58 పరుగులు చేసి రెండంటే రెండు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత కాలికి గాయం అవడంతో ఇక ఏ మ్యాచ్ ఆడలేదు. ఇప్పుడు కూడా సెటెక్టర్లు అలాంటి పొరపాటే చేస్తే జట్టుకు తీవ్రమైన నష్టం తప్పదని సునీల్ గవాస్కర్ గుర్తుచేశాడు.



## అత్యుత్తమ టీ20 జట్టుని ప్రకటించిన ఐసిసి

# భారత్ నుంచి ముగ్గురి ఎంపిక

**దుబాయ్:** గతేడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేసింది. 2022లో బ్యాట్, బంతితోపాటు ఆల్‌రౌండర్ ప్రదర్శన కనబరిచిన బెస్ట్ ప్లేయర్‌లకు ఈ టీమ్‌లో అవకాశం ఇచ్చింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు ఆటగాళ్లు ఈ అత్యుత్తమ జట్టులో చోటు దక్కించుకున్నారు. విశ్వవిజేతగా నిలిచిన ఇంగ్లండ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికవగా రన్నరప్ పాకిస్థాన్ నుంచి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపికయ్యారు. శ్రీలంక, న్యూజిలాండ్, జింబాబ్వే, ఐర్లాండ్‌ల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది దారుణంగా విఫలమైన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. భారత్ నుంచి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈజట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆసియాకప్ 2022తో పాటు టీ20 ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి పరుగుల మోత మోగించిన విషయం తెలి సిందే. ఆసియాకప్‌లో అయిదు ఇన్నింగ్స్‌ల్లో 276 పరుగులు చేసిన విరాట్ కోహ్లి సెంచరీలనిరీక్షణకు కూడా తెరదించాడు. ఇక టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై 82 నాటౌట్‌తో అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ మొత్తం 296 పరుగులతో హయ్యెస్ట్ రన్నర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగుహాఫ్ సెంచరీలున్నాయి. గతేడాది టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. నెంబర్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడు. అసాధారణ బ్యాటింగ్‌తో ఒకే క్యాలండర్ ఇయర్‌లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 1164 రన్స్‌తో గతేడాది అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇందులో 2 సెంచరీలతో పాటు 9 హాఫ్ సెంచరీలున్నాయి. స్ట్రైక్‌రేట్ 187.43గా ఉండటం విశేషం. టీ20 ప్రపంచ కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. 189.68 స్ట్రైక్‌రేట్‌తో 239 రన్స్ చేశాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి పునరాగమనం చేసిన హార్దిక్ పాండ్యా దుమ్మురేపాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటాడు. గతేడాది 607 పరుగులు చేయడంతో పాటు 20 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి ఆడిన అసాధారణ ఇన్నింగ్స్‌కు మరో ఎండ్‌లో పాండ్యానే సహకారం అందించాడు. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో 33 బంతుల్లో 63 పరుగులు చేసాడు. కానీ భారత్‌కు అనుకూల ఫలితం దక్కలేదు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో ఎంపిక చేసిన జట్టులో ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ కెప్టెన్ కమ్ ఓపెనర్, వికెట్‌కీపర్‌గా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మరో ఓపెనర్‌గా పాక్ ప్లేయర్ మహమ్మద్ రిజ్వాన్ ఎంపికవ్వగా 3,4 స్థానాలను కోహ్లి, సూర్య కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్ అయిదో స్థానంలో ఎంపికవ్వగా జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా ఆరో స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఏడో స్థానంలో హార్దిక్ పాండ్యా, 8వ స్థానంలో సామ్‌కరణ్ పేస్ ఆల్‌రౌండర్లుగా ఎంపికయ్యారు. 9వ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా, హారీస్‌రౌఫ్, జోష్ లిటిల్‌లు ప్రధాన పేసర్లుగా చోటు దక్కించుకున్నారు. జోస్ బట్లర్, మహమ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, గ్లేన్ ఫిలిప్స్, సికిందర్‌రాజా, హార్దిక్ పాండ్యా, సామ్‌కరన్, వానిందు హసరంగా, హారీస్ రౌఫ్, జోష్ లిటిల్‌లు ఉన్నారు.

## మేరీకోమ్ కమిటీకే రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలు



**న్యూఢిల్లీ:** మహిళా రెజ్లర్లపై వేధింపుల ఆరోపణల విషయంలో కీలక నిర్ణయం వెలువడింది. లైంగిక వేధింపుల ఆరోపణలను నిగ్గు తేల్చేందుకు కేంద్రం పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రముఖ బాక్సర్, రాజ్యసభ మాజీ సభ్యురాలు మేరికోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇకనుంచి నెల రోజుల భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారి వ్యవహారాలను ఈ కమిటీ చూసుకుంటుంది. అధ్యక్షుడితో పాటు సమాఖ్యపై వివిధ ఆరోపణలు చేస్తూ దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 3రోజుల పాటు ధర్నా చేయడం సంచలనంగా మారింది. క్రీడల మంత్రితో జరిపిన చర్చల అనంతరం రెజ్లర్లు ఆందోళన విరమించారు. ఇదిలా ఉంటే భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్వహించతలపెట్టిన అత్యవసర సర్వసభ్య మండలి సమావేశం రద్దయింది. విచారణ ముగిసేంతవరకు సమాఖ్య కార్యకలాపాలను కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ నిషేధించిన సంగతి తెలిసిందే. విచారణ ముగిసేంతవరకు ఈ వ్యవహారాలకు దూరంగా ఉండాలని భూషణ్‌ను ఆదేశించింది. కానీ యూపిలోని నందిని నగర్‌లో రెజ్లింగ్ పోటీలకు అతను హాజరు కావడం గమనార్హం. ఇదిలా ఉంటే ఈ ఆరోపణలపై దర్యాప్తుజరిపేందుకు భారతఒలింపిక్ అసోసియేషన్ ఏడుగురు సభ్యులతో ఇదివరకే కమిటీని ఏర్పాటు చేసింది.ఇందులో మేరీకోమ్‌తో పాటు డోలిబెనర్జీ, అలక్ నంద, అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## రిషబ్ పంత్ కోలుకోవాలని క్రికెటర్ల పూజలు



**ఉజ్జయిని:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీమిండియా క్రికెటర్ రిషబ్‌పంత్ కోసం తోటి ఆటగాళ్లు సూర్యకుమార్‌యాదవ్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పూజలు చేశారు. పంత్ త్వరగా కోలుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ప్రఖ్యాత ఉజ్జయిని ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యూజిలాండ్‌తో మూడో వన్డే నిమిత్తం టీమిండియా జట్టు మధ్యప్రదేశ్ చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుఝామున సూర్యకుమార్, కుల్‌దీప్, సుందర్‌తో పాటు భారత క్రికెట్ జట్టు స్టాఫ్ ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. పరమశివుడికి భస్మా హారతి సమర్పించారు.

ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ రిషబ్‌పంత్ త్వరగా కోలుకోవాలని మేం ఆ భగవంతుడిని ప్రార్థించాం. అతడు జట్టులోకి తిరిగిరావడం టీమిండియాకు చాలా ముఖ్యం అని తెలిపారు. ఇక న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను ఇప్పటికే తాము గెలుచుకున్నామని, మూడో వన్డేలో గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని ఆశిస్తున్నట్లు స్కై చెప్పాడు. ఇండౌర్ వేదికగా భారత్, కివీస్ మధ్య మంగళవారం చివరి వన్డే జరగనుంది. గతేడాది డిసెంబరు 30న రిషబ్‌పంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడు.




# సచిన్, కోహ్లి ఎవరు గొప్ప?

## 'యార్కర్'లా కపిల్‌దేవ్ స్పందన

**న్యూఢిల్లీ:** బ్రాడ్‌మన్, సచిన్‌లలో ఎవరు గొప్ప బ్యాట్స్‌మన్? దశాబ్దం కిందటి వరకు ఎక్కువగా వినిపించిన ప్రశ్న ఇది. సచిన్, కోహ్లిలలో ఎవరు బెస్ట్ బ్యాటర్? ఇది ఇప్పుడు తరచూ ఎదురవుతున్న ప్రశ్న. గల్ఫ్ న్యూస్‌తో ఇంటర్వ్యూ సందర్భంగా టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్‌కు ఇదే ప్రశ్న ఎదురైంది. అసలే యార్కర్లు సంధించిన వెటరన్ కదా టిపికల్ కపిల్ నుంచి సమాధానం కూడా యార్కర్‌లానే వచ్చింది. మీరు ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేయలేరు. 11 మంది కలిస్తేనే జట్టు. అందుకే ఒక్క ఆటగాడి గురించే ప్రత్యేకంగా చెప్పలేం. నాకు సొంతంగా ఇష్టాలు, అయిష్టాలు ఉండవచ్చు. ప్రతి తరం మెరుగవుతూనే ఉంటుంది. మా కాలంలో సునీల్ గవాస్కర్, తర్వాత రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీరేందర్ సెహ్వాగ్. ప్రస్తుత తరంలో రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. తర్వాతి తరంలో మనం మరింత మంది అత్యుత్తమ ఆటగాళ్లను చూస్తాం. వారి నుంచి మంచి ప్రదర్శనను వీక్షిస్తాం అని ఈ క్రికెట్ లెజెండ్ చెప్పుకొచ్చారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 23:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,876.01 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 319.90 పాయింట్లు పుంజుకొని 60,941.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా చివరికి 90.90 పాయింట్లు పెరిగి 18,118.55 పాయింట్ల వద్ద ముగిసింది. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐసిఐసిఐబ్యాంకు త్రైమాసిక ఫలితాలు కూడా అంచనాలకు అనుగుణంగా ఉండడంతో కంపెనీ షేరు సోమవారం ఉదయం ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి 0.15శాతం పుంజుకొని రూ.872.05 వద్ద నిలిచింది. ఎస్ బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో 12శాతానికిపైగా నష్టపోయింది. చివరికి 8.10 శాతం క్షీణించి రూ.18.15 వద్ద నిలిచింది. ఇటీవల ప్రకటించిన పర్సిస్టెంట్ సిస్టమ్స్ ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంతో ఈ షేరు సోమవారం ర్యాలీ చేసింది. గత మూడు రోజుల్లో 15శాతానికి పైగా పెరిగి 9 నెలల గరిష్టానికి చేరింది.



# సహారా చీఫ్ సహా 22 మందిపై మరో కేసు!

**ముంబై, జనవరి 23:** సహారా కంపెనీలో జరిగిన కుంభకోణం చాలా మంది జీవితాల్లో చీకటిని నింపింది. అది జరిగి యేళ్లు గడుస్తున్నా, ప్రజలు వాటి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. మరి కొందరైతే ప్రాణహానితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సహారా ఇండియా కంపెనీ చీఫ్ సుబ్రతా రాయ్ ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు మరిన్ని ఇబ్బందులు పెరుగుతున్నాయి. గతంలో సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు సెబి నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా రూ.6.48 కోట్లను డిపాజిట్ చేయాలని అందులో ఆదేశించింది. దీనిని మరువక ముందే కంపెనీ యాజమాన్యంతో పాటు 22 మందిపై తాజాగా మరో కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సుబ్రతా రాయ్‌తో సహా 22 మందిపై ఒక మహిళ కేసు నమోదు చేసింది. ఆర్తీ అగర్వాల్ రాయ్ అనే మహిళ విజయ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈమె గతంలో కంపెనీ సీనియర్ మోటివేటర్‌గా సహారా గ్రూప్‌లో పనిచేసింది. ఆ సమయంలో మొత్తం 2.5 కోట్ల రూపాయను డిపాజిట్ చేయించింది. సహారా స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసిన ఈ డబ్బు తిరిగి రాకపోవడంతో ఆర్తి యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసింది. తెలిసిన వారు, కుటుంబ సభ్యులను సహారాలో పెట్టుబడులు పెట్టేలా ఆర్తీ అప్పట్లో ఒప్పించింది. పిల్లల చదువులు, కూతురి పెళ్లి, సొంతింటి కల అంటూ అనేక చిన్నచిన్న లక్ష్యాల కోసం ఇందులో పొదుపు చేసిన డబ్బు తిరిగి రాకపోవడంతో ఇన్వెస్ట్ చేసిన వారు ఆర్తీ కుటుంబంపై బెదిరింపులకు దిగారు. తమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించాలంటూ వారు ఆమెపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో కుటుంబానికి బెదిరింపులు పెరిగాయి. తనకు ప్రాణహాని ఉందంటూ సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కంపెనీ యజమాని సహా 22 మందిపై 13 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.




# రికార్డు సృష్టించిన విస్తారా ఎయిర్‌వేస్

**ముంబై, జనవరి 23:** విస్తారా తన వ్యాపార ప్రస్తానాన్ని భారత దేశంలో ప్రారంభించిన తర్వాత సోమవారం అతిపెద్ద ప్రకటన చేసింది. డిజిసిఎ గణాంకాల ప్రకారం అక్టోబరు–డిసెంబర్ త్రైమాసికంలో విస్తారా 33.06 లక్షల మంది ప్రయాణికులతో 9.2శాతం మార్కెట్ వాటాను సంపాదించింది. అలా కంపెనీ తన బిలియన్ డాలర్ల ఆదాయ మార్కును అధిగమించింది. దీంతో కంపెనీ తన ప్రస్థానం మొదలుపెట్టిన తర్వాత డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో లాభాలను ఆర్జించింది. గణనీయమైన నెట్‌వర్క్, ఫ్లీట్ విస్తరణతో పాటు గత కొన్ని నెలలుగా స్థిరమైన వృద్ధితో సంస్థ ముందుకు సాగుతోందని సిఇఒ వినోద్ కన్నన్ తెలిపారు. ఆర్థిక పనితీరు పరంగా 2022 విస్తారాకు అద్భుతమైన సంవత్సరమని ఆయన తెలిపారు. విస్తారా తన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను 2022లో 180శాతానికి పైగా పెంచుకుంది. కొత్త అంతర్జాతీయ, దేశీయ రూట్లలో సేవలను విస్తరించి నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుకుంది. తొలిసారి లాభాలను నమోదు చేసిన కంపెనీ రానున్న కాలానికి మరిన్ని పెద్ద గోల్స్ పెట్టుకుంది. ప్రస్తుం ఈ విజయంతో కంపెనీ తన తర్వాత ఫేజ్ గ్రోత్ జర్నీని ప్రారంభిస్తుందని కంపెనీ భావిస్తోంది. అయితే మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలను సాధించామని వెల్లడించిన విస్తారా, ఎంత లాభాన్ని ఆర్జించిందనే సంఖ్యలను మాత్రం విడుదల చేయలేదు. ఈ ఫలితాలు మార్కెట్‌వర్గాల్లో సంతోషాన్ని నింపుతున్నాయి.



# 15వేల కోట్ల ఎఫ్‌పిఐ నిధులు వెనక్కి

**ముంబై, జనవరి 23:** ప్రస్తుత నెలలో విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటి వరకూ రూ.15,236 కోట్ల విలువైన నిధులను భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. చైనా మార్కెట్లలో సానుకూల పరిణామాలు చోటు చేసుకోవడం, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లనుందనే సంకేతాల మధ్య విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు నిధులను వెనక్కి తీసుకున్నారు. అయితే గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో తిరిగి నిధులను పెట్టుబడిగా పెట్టడం కొంత ఊరట నిచ్చే అంశం. గత నెలలో ఎఫ్‌పిఐలు రూ.11,119 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెలలో అమ్మకాలు ఉన్నప్పటికీ అంతకు ముందు నవంబర్ నెలలో వెనక్కి వెళ్లిన రూ.36 వేల కోట్లతో పోలిస్తే



నిధుల ఉపసంహరణ తగ్గిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, అంతర్జాతీయంగా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచడం, ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, సరఫరా సమస్యల కారణంగా 2022లో భారత ఈక్విటీల నుంచి ఎఫ్‌పిఐలు రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు.

# హ్యుండాయ్ నుంచి కొత్త వెర్షన్ 'ఆరా'

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశీయ రెండవ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన కాంపాక్ట్ సెడాన్ మోడల్ 'ఆరా' సరికొత్త వెర్షన్‌ను సోమవారం మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభం ధర రూ.6.29 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అప్‌డెట్ వెర్షన్ కారులో కంపెనీ 30కిపైగా భద్రతా ఫీచర్లను అమర్చామని చెబుతోంది. అందులో స్టాండర్డ్‌గా నాలుగు ఎయిర్‌బ్యాగులు ఉంటాయని, వినియోగదారులు అవసరమనుకుంటే 6 ఎయిర్ బ్యాగులను అమర్చుకోవచ్చని కంపెనీ తెలిపింది. ఈ బడ్జెట్ ధరలో ఇతర కార్ల కంటే అత్యంత మెరుగైన సామర్థ్యాన్ని ఆరా మోడల్ కలిగి ఉంది. ఇది పెట్రోల్‌తో పాటు సిఎన్‌జి ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఇదివరకు ఉన్న డీజిల్ వేరియంట్లను నిలిపివేస్తున్నట్లు కూడా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో సెడాన్ విభాగంలో ఆరా మోడల్‌కు మారుతీ సుజుకి డిజైర్, హోండా అమేజ్, టాటా టిగోర్‌లు పోటీనిస్తున్నాయి. హ్యుండాయ్ ఆరా 2023 వెర్షన్ కావాలనుకుంటే వినియోగదారులు రూ.11వేలు చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని, ఇందులో ఐదు వేరియంట్లు అందుబాటులో ఉన్నట్లు కంపెనీ వివరించింది. కొత్త వెర్షన్‌లో కారు ముందు భాగాన్ని రీడిజైన్, ఫ్రంట్ బంపర్ డిజైన్ అప్‌డేట్ చేశారు. భద్రతాపరంగా టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్, హిల్‌స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్‌లను అందించినట్లు కంపెనీ పేర్కొంది.



# వాణిజ్యం

## చైనాకు ఆపిల్ ఝలక్!

**చైనా, జనవరి 23:** దిగ్గజ మొబైల్స్, తయారీ సంస్థ ఆపిల్, చైనాకు గుడ్‌బై చెప్పనుందా? ఐఫోన్స్ తయారీ హబ్‌గా భారత్‌వైపు చూస్తోందా అంటే అవుననే అంటున్నారు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్. ప్రస్తుతం దేశంలో ఆపిల్ ఉత్పత్తుల తయారీ 5–7శాతంగా ఉంది. దీన్ని 25 శాతానికి పెంచాలని అనుకుంటోంది ఆపిల్ కంపెనీ. సోమవారం జరిగిన వాణిజ్య సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించారు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్. పోటీ ప్రపంచంలో తయారీ రంగానికి భారత్ గమ్యస్థానమన్నారు పీయూష్. కాలిఫోర్నియాకు చెందిన ఆపిల్ 2017లో విస్ట్రాన్ ద్వారా, ఆ తర్వాత ఫాక్స్‌కాన్‌తో కలిసి దేశంలో ఐఫోన్స్‌ను తయారు చేస్తోంది. ఇటీవలే దేశీయంగా తయారైన 14 సిరీస్ ఐఫోన్స్‌కు విడుదల చేసింది. ఇన్నాళ్లు ఆపిల్ సంస్థకు అతిపెద్దతయారీ కేంద్రంగా ఉంది చైనా. అయితే కరోనా విజృంభణ, ఆంక్షలు, లాక్‌డౌన్స్ బీజింగ్– వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు వంటి కారణాలతో చైనాకు గుడ్‌బై చెప్పాలకుంటోంది ఆపిల్ సంస్థ. 2025 నాటికి చైనా వెలుపల 25శాతం ఉత్పత్తులను తయారుచేయాలని ఆపిల్ సంస్థ నిర్ణయించుకున్నట్లు ఆర్థిక విశేషకులు జెపి మోర్గాన్ వెల్లడించారు. ప్రస్తుతం ఇది 5శాతంగా ఉంది.

## 47% తగ్గిన ఫిన్‌టెక్ స్టార్టప్‌ల పెట్టుబడులు

**ముంబై, జనవరి 23:** భారత్‌లోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు 2022లో మొత్తం రూ.45.75 వేల కోట్లు అంటే 5.65 బిలియన్ డాలర్లు సేకరించాయి. ఇది 2021తో పోలిస్తే నిధులు 47శాతం పడిపోయాయి. సంఖ్యాపరంగా గతేడాది మొత్తం 390 ఒప్పందాలు జరగ్గా, అంతకుముందు యేడాది కంటే 29శాతం క్షీణించాయి. ప్రముఖ మార్కెట్ పరిశోధన సంస్థ ట్రాక్షన్ తాజా నివేదిక ప్రకారం, ఇప్పటి వరకు దేశంలో 9,154 ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా, ఇది గత రెండేళ్ల కాలంలో రూ.1.34 లక్షల కోట్ల విలువైన నిధులను సేకరించాయి. అలాగే ఫిన్‌టెక్ రంగంలో మొత్తం 36 కంపెనీలు ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చాయి. గతేడాది క్షీణతకు ప్రధానంగా చివరి దశలో నిధుల సేకరణ తగ్గిపోవడమే కారణమని నివేదిక తెలిపింది. 2021లో చివరి దశలో 67.21 వేల కోట్ల రూపాయలు రాగా, గతేడాది ఏకంగా 56 శాతం పడిపోయి రూ.29,96 వేల కోట్లు మాత్రమే వచ్చాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14